RNI TELTEL/2024/89620

# నేటి శుభోదయ

ప్రతి క్షణం - ప్రజల కోసం

తెలుగు దినపత్రిక




ప్రచురణ : తెలంగాణ,ఆంధ్రప్రదేశ్, సంపుటి 02, సంచిక 227, సంపాదకులు : గోంగూర శ్రీనివాసరావు, పేజీలు -12, మంగళవారం - 25 - నవంబర్ - 2025 , వెల రూ.5/-

## గ్రేటర్ హైదరాబాద్ నేతలతో కేటీఆర్ భేటీ.. జీహెచ్ఎంసీ ఎన్నికలపై దిశానిర్దేశం

- ఉప ఎన్నిక సమయంలో కార్పొరేటర్లు అద్భుతంగా పోరాడారని కితాబు
- పార్టీ వెంట ఉన్న ప్రతి కార్పొరేటర్‌కు భవిష్యత్తులో పదవులు వస్తాయని భరోసా
- కౌన్సిల్ సమావేశంలో భూముల అమ్మకంపై నిలదీయాలని సూచన




## కొడంగల్ ప్రజల 70 ఏళ్ల కల నెరవేరబోతుంది

- ఆడబిడ్డల ఆత్మగౌరవంతో బతికేలా ఉండాలి
- ప్రతి పేద తల్లి కళ్లల్లో ఆనందం చూడాలని సన్న బియ్యం పంపిణీ కార్యక్రమాన్ని చేపట్టాం
- త్వరలోనే కొడంగల్ ప్రజలు రైలు కూతను కూడా వినబోతున్నారన్నారు
- అభివృద్ధిలో కొడంగల్ నియోజకవర్గాన్ని రాష్ట్రానికి ఒక మోడల్‌గా మారుస్తాం
- సర్పంచ్ ఎన్నికల్లో మంచి వ్యక్తులను ఎన్నుకోండంటూ ప్రజలకు సూచించారు
- మీ పిల్లలు గొప్పగా చదువుకుంటేనే మీ జీవితాల్లో మార్పు సాధ్యమవుతుందని స్పష్టం చేశారు
- మహిళలకు ఆర్టీసీలో ఉచిత బస్సు ప్రయాణ సౌకర్యం కల్పించాము
- ఆడబిడ్డలు సంతోషంగా ఉంటే.. రాష్ట్రంలో ఆర్థికాభివృద్ధి ఉంటుందని తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి స్పష్టం




కొడంగల్,: ఆడబిడ్డలు సంతోషంగా ఉంటే.. రాష్ట్రంలో ఆర్థికాభివృద్ధి ఉంటుందని తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి స్పష్టం చేశారు. సోమవారం కొడంగల్ బహిరంగ సభలో సీఎం రేవంత్ రెడ్డి మాట్లాడుతూ.. ఆడబిడ్డల ఆత్మగౌరవంతో బతికేలా ఉండాలని తమ ప్రభుత్వం మహిళల కోసం ఎన్నో సంక్షేమ పథకాలు, అభివృద్ధి కార్యక్రమాలు చేపట్టిందని వివరించారు. ప్రతి పేద తల్లి కళ్లల్లో ఆనందం చూడాలని సన్న బియ్యం పంపిణీ కార్యక్రమాన్ని చేపట్టామన్నారు. రూ. 500లకే గ్యాస్ సిలిండర్ అందిస్తున్నామన్నారు. మహిళలకు ఆర్టీసీలో ఉచిత బస్సు ప్రయాణ సౌకర్యం కల్పించామని గుర్తు చేశారు. అదానీ, అంబానీలతో పోటి పడేలా సోలార్ ప్లాంట్స్ నిర్వహణను మహిళలకు అప్పగించామని వివరించారు. మహిళలకు ఆర్థిక స్వాతంత్ర్యం కల్పించామని వివరించారు. హైటెక్ సిటీ శిల్పారామంలో మహిళలు తయారు చేసిన ఉత్పత్తులను మార్కెటింగ్ చేసుకునేందుకు స్టాల్స్ సైతం ఏర్పాటు చేశామని వివరించారు. ఆడబిడ్డలు తయారు చేసిన ఉత్పత్తులు అంతర్జాతీయ మార్కెట్‌లో విక్రయించేందుకు అమెజాన్‌తో సంప్రదింపులు జరుపుతున్నామని పేర్కొన్నారు. మీ జీవితాల్లో వెలుగులు నింపేందుకు మంచి చదువు అందించడం ఒక్కటే మార్గమని సూచించారు. మీ పిల్లలు గొప్పగా చదువుకుంటేనే మీ జీవితాల్లో మార్పు సాధ్యమవుతుందని స్పష్టం చేశారు. అందుకే అక్షయ పాత్ర ఆధ్వర్యంలో నియోజకవర్గంలోని 312 ప్రభుత్వ పాఠశాలల్లో 28 వేల మంది విద్యార్థులకు ఉదయం




## నటించిన ప్రతి పాత్రలో ధర్మేంద్ర జీవించారు: ప్రధాని మోదీ

దిగ్గజ నటుడు ధర్మేంద్ర మృతిపై ప్రధాని మోదీ స్పందన

ఆయన మరణంతో భారత సినీ రంగంలో ఒక శకం ముగిసిందని వ్యాఖ్య

విభిన్న పాత్రలతో కోట్లాది మంది ప్రజల హృదయాలను గెలుచుకున్నారని కొనియాడారు

ధర్మేంద్ర నిరాడంబరత, వినయం ఎందరికో ఆదర్శమని వెల్లడి

## నేటి నుంచి మూడు రోజులు సొంత నియోజకవర్గంలో వైఎస్ జగన్ పర్యటన




- ఈ నెల 25, 26, 27 తేదీల్లో పులివెందులలో బస
- తొలిరోజు ప్రజాదర్బార్‌లో పాల్గొననున్న మాజీ సీఎం
- వివాహ వేడుక, ఇతర ప్రైవేట్ కార్యక్రమాలకు హాజరు




మావోయిస్టుల బహిరంగ లేఖ.. ప్రభుత్వానికి కీలక విజ్ఞప్తి ఆయుధాలు వదిలేయడానికి ఫిబ్రవరి వరకు సమయం కోరిన మావోయిస్టులు




ప్రశాంత్ కిశోర్‌ను ఉదహరిస్తూ

## ఫడ్నవీస్ ఆసక్తికర వ్యాఖ్యలు

రాజకీయాల్లో సిద్ధాంతాల కన్నా సంఖ్యాబలమే ప్రధానం అన్న ఫడ్నవీస్

ప్రశాంత్ కిశోర్‌కు సిద్ధాంతం ఉంది కానీ సీట్లు రాలేదని వ్యాఖ్య

## కుటుంబ సమగ్ర సమాచారంతో స్మార్ట్ ఫ్యామిలీ కార్డ్...

- రాష్ట్రంలోని ప్రతి కుటుంబానికి స్మార్ట్ ఫ్యామిలీ కార్డ్ జారీకి నిర్ణయం
- ఒకే కార్డుతో ప్రభుత్వ పథకాలు, పౌర సేవల పర్యవేక్షణ
- రియల్ టైమ్ గవర్నెన్స్ డేటా లేక్ ద్వారా వివరాల సేకరణ
- ఫ్యామిలీ బెనిఫిట్ మేనేజ్‌మెంట్ సిస్టంపై సీఎం చంద్రబాబు సమీక్ష
- వచ్చే ఏడాది జూన్ నాటికి 1.4 కోట్ల కార్డుల జారీ లక్ష్యం




అమరావతి: రాష్ట్రంలో సుపరిపాలన అందించే దిశగా, ప్రభుత్వ సంక్షేమ పథకాలు, పౌర సేవలను మరింత పారదర్శకంగా ప్రజలకు చేరవేసేందుకు ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం ఒక విప్లవాత్మకమైన అడుగు ముందుకు వేసింది. రాష్ట్రంలోని ప్రతి కుటుంబాన్ని ఒక యూనిట్‌గా పరిగణించి, వారి సమగ్ర సమాచారంతో కూడిన 'స్మార్ట్ ఫ్యామిలీ కార్డ్'ను జారీ చేయాలని ముఖ్యమంత్రి చంద్రబాబు అధికారులను ఆదేశించారు. 'ఫ్యామిలీ బెనిఫిట్ మేనేజ్‌మెంట్ సిస్టం' (ఎఫ్‌బీఎంఎస్) అమలు ద్వారా కుటుంబ సాధికారిత సాధించాలని ఆయన స్పష్టం చేశారు. సోమవారంనాడు సచివాలయంలో ఎఫ్‌బీఎంఎస్‌పై ఉన్నతాధికారులతో ముఖ్యమంత్రి సమీక్ష నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, ప్రభుత్వం అందిస్తున్న వివిధ సంక్షేమ పథకాలు, పౌర సేవలను ఒకే గొడుగు కిందకు తీసుకురావాలని సూచించారు. ప్రభుత్వ శాఖల వద్ద ఉన్న సమాచారాన్ని క్రోడీకరించి, ఎప్పటికప్పుడు పర్యవేక్షించడం ద్వారా అర్హులైన ప్రతి ఒక్కరికీ లబ్ధి చేకూర్చవచ్చని అన్నారు. ఈ బృహత్తర కార్యక్రమానికి

## పార్టీ ఉంటేనే మనకు గుర్తింపు




- టీడీపీ ఉంటేనే నాయకులకు గుర్తింపు ఉంటుందన్న అనిత
- అధికారం వచ్చిందని ఎవరూ నిర్లక్ష్యంగా ఉండొద్దని సూచన
- స్థానిక ఎన్నికల్లో కూటమి గెలుపునకు కృషి చేయాలని పిలుపు

## కోట్లాది భక్తుల పవిత్ర నమ్మకాన్ని విచ్ఛిన్నం చేశారు




తిరుమల కల్తీ నెయ్యి వ్యవహారంపై పవన్ ట్వీట్

గత ప్రభుత్వం భక్తుల విశ్వాసాన్ని దెబ్బతీసిందని విమర్శ

వైసీపీ హయాంలో టీటీడీ బోర్డు భక్తుల మనోభావాలను గాయపరిచిందని మండిపాటు

అమరావతి: తిరుమలలో కల్తీ నెయ్యి వాడకంపై జరుగుతున్న ప్రచారం నేపథ్యంలో డిప్యూటీ సీఎం పవన్ కల్యాణ్ స్పందించారు. గత వైసీపీ ప్రభుత్వంపై,

## పుచ్చ లేచిపోద్ది

### మాజీ మంత్రి నిరంజన్ రెడ్డికి కవిత స్ట్రాంగ్ వార్నింగ్

నిరంజన్ రెడ్డికి మూడు ఫామ్‌హౌస్‌లు ఉన్నాయని కవిత ఆరోపణ

ఆయన అవినీతి కేసీఆర్‌కు తెలియదా అని సూటి ప్రశ్న

హరీశ్ వల్లే నిరంజన్‌పై కాంగ్రెస్ చర్యలు తీసుకోవట్లేదన్న కవిత




## ఏలూరు జిల్లాలో లక్ష్మీనరసింహస్వామి ఆలయాన్ని సందర్శించిన పవన్ కల్యాణ్




- ఏలూరు జిల్లాలో పర్యటించిన డిప్యూటీ సీఎం పవన్ కల్యాణ్
- పలు అభివృద్ధి కార్యక్రమాలకు శంకుస్థాపనలు ప్రారంభం
- గ్రామస్థులతో సమావేశమై సమస్యలు అడిగి తెలుసుకున్న పవన్
- సుందరగిరి లక్ష్మీనరసింహస్వామి ఆలయంలో ప్రత్యేక పూజలు

# ప్రభుత్వ చేతకానితనంతో రూ.3000 కోట్లు ఆగిపోయాయి

హైదరాబాద్: రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వం ఏర్పడి రెండేళ్లు గడిచినా ప్రజలకు చేసిందేమీ లేదని, అన్ని వర్గాలను మోసం చేసిందని పాలమూరు ఎంపీ డీకే అరుణ తీవ్రంగా విమర్శించారు. సోమవారం నారాయణపేట జిల్లా కేంద్రంలో నిర్వహించిన విలేకరుల సమావేశంలో ఆమె మాట్లాడారు. రాష్ట్ర ప్రభుత్వం కేవలం కేంద్ర ప్రభుత్వ నిధుల కోసమే పంచాయతీ ఎన్నికలు నిర్వహిస్తోందని ఆమె ఆరోపించారు. రాష్ట్ర ప్రభుత్వ చేతకానితనం వల్లే కేంద్రం నుంచి రావాల్సిన రూ.3000 కోట్ల పంచాయతీ నిధులు ఆగిపోయాయని డీకే అరుణ అన్నారు. గ్రామాల్లో అభివృద్ధి పూర్తిగా కుంటుపడిందని, ఎన్నికలు జరిగినప్పుడే కేంద్రం నేరుగా గ్రామాలకు నిధులు పంపిస్తుందని తెలిపారు. ఇందిరమ్మ ఇళ్ల మంజూరులోనూ పక్షపాతం చూపిస్తున్నారని, కేవలం కాంగ్రెస్ కార్యకర్తలకే ఇళ్లు ఇస్తున్నారని ఆరోపించారు. ఈ పథకంలో ప్రధాన మంత్రి ఆవాస్ యోజన నిధులు కూడా ఉన్నాయనే విషయాన్ని గుర్తుంచుకోవాలని హితవు పలికారు. గత ప్రభుత్వం ఇష్టానుసారంగా మండలాలను ఏర్పాటు చేసిందని, జనాభా ప్రాతిపదికన మండలాలను పునర్వ్యవస్థీకరించాలని డిమాండ్ చేశారు. నారాయణపేట జిల్లా కేంద్రంలో సరైన ప్రభుత్వ వైద్య సేవలు లేకపోవడం దారుణమన్నారు. చేనేత కార్మికులకు సబ్సిడీ రుణాలు అందించాలని, మహిళల కోసం జూనియర్, డిగ్రీ కళాశాలలు ఏర్పాటు చేయాలని కోరారు. ఎన్నికలను దృష్టిలో పెట్టుకొని ప్రభుత్వం చీరల పంపిణీ కార్యక్రమం చేపట్టిందని, ఈ మోసాలకు మహిళలు తగిన బుద్ధి చెబుతారని అన్నారు. ఈ సమావేశంలో బీజేపీ నాయకులు నాగురావు నామాజీ, సత్య యాదవ్, రతంగ్, లక్ష్మీకాంత్, కొండయ్య, తిరుపతి రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## నటించిన ప్రతి పాత్రలో ధర్మేంద్ర జీవించారు: ప్రధాని మోదీ

ఢిల్లీ: భారత సినీ దిగ్గజం, ప్రముఖ నటుడు ధర్మేంద్ర మృతి పట్ల ప్రధానమంత్రి నరేంద్ర మోదీ తీవ్ర సంతాపం వ్యక్తం చేశారు. ఆయన మరణంతో భారత చలనచిత్ర పరిశ్రమలో ఒక శకం ముగిసిందని అభివర్ణించారు. ధర్మేంద్ర కేవలం ఒక గొప్ప నటుడు మాత్రమే కాదని, ఆయన నిరాడంబరత, వినయానికి ప్రతీక అని కొనియాడారు. ఈ విచారకరమైన సమయంలో ఆయన కుటుంబసభ్యులకు, స్నేహితులకు, అసంఖ్యాక అభిమానులకు తన ప్రగాఢ సానుభూతిని తెలిపారు. ఈ సందర్భంగా ప్రధాని మోదీ తన సంతాప సందేశాన్ని విడుదల చేశారు. "ధర్మేంద్ర జీ మరణం భారత సినిమాలో ఒక శకం ముగింపు. ఆయన ఒక ఐకానిక్ ఫిల్మ్ పర్సనాలిటీ. ప్రతి పాత్రకు తన అద్భుతమైన నటనతో జీవం పోసి, ఆకట్టుకున్నారు. ఆయన పోషించిన విభిన్న పాత్రలు అసంఖ్యాక ప్రజల హృదయాలను హత్తుకున్నాయి. ధర్మేంద్ర జీ తన నిరాడంబరత, వినయం, ఆప్యాయతతో కూడా ఎంతగానో గౌరవాభిమానాలు పొందారు. ఈ విషాద సమయంలో, నా ఆలోచనలు ఆయన కుటుంబం, స్నేహితులు, అసంఖ్యాక అభిమానులతో ఉన్నాయి. ఓం శాంతి" అని ప్రధాని పేర్కొన్నారు. ధర్మేంద్ర తన సుదీర్ఘ సినీ ప్రస్థానంలో ఎన్నో మరపురాని పాత్రలతో ప్రేక్షకులను అలరించారని, ఆయన లేని లోటు తీర్చలేనిదని మోదీ అన్నారు. ఆయన ఆత్మకు శాంతి కలగాలని ప్రార్థించారు.

## ప్రశాంత్ కిశోర్‌ను ఉదహరిస్తూ ఫడ్నవీస్ ఆసక్తికర వ్యాఖ్యలు

ఢిల్లీ: రాజకీయాల్లో సిద్ధాంతాల కంటే సంఖ్యా బలమే అంతిమంగా కీలకమని మహారాష్ట్ర ముఖ్యమంత్రి దేవేంద్ర ఫడ్నవీస్ ఆసక్తికర వ్యాఖ్యలు చేశారు. ప్రజాస్వామ్యంలో సిద్ధాంతాలు, సంఖ్యా బలం అనే రెండు మార్గాలు ఉంటాయని, కానీ నంబర్లు లేకుండా సిద్ధాంతాన్ని ముందుకు తీసుకెళ్లడం సాధ్యం కాదని ఆయన స్పష్టం చేశారు. సోమవారం ముంబైలో ఐఐఎంయూఎన్ నిర్వహించిన 'పరిపాలనలో యువత భాగస్వామ్యం' అనే అంశంపై జరిగిన సదస్సులో ఆయన పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఫడ్నవీస్ మాట్లాడుతూ.. రాజకీయాల్లో ఎప్పుడూ ఆచరణాత్మకంగా (ప్రాక్టికల్‌గా) ఆలోచించాలన్నారు. ఉదాహరణకు, ఇటీవల జరిగిన బీహార్ ఎన్నికల్లో ప్రశాంత్ కిశోర్ మార్పు కోసం సిద్ధాంతాల గురించి చాలా మాట్లాడారని, కానీ ఆయన పార్టీకి సీట్లు రాలేదని గుర్తుచేశారు. సంఖ్యా బలం లేకపోవడం వల్లే ఇది జరిగిందని పరోక్షంగా సూచించారు. ప్రభుత్వాలను నడిపించేటప్పుడు పార్టీల మధ్య సిద్ధాంతాలు సరిపోలకపోవచ్చని, కానీ 'కనీస ఉమ్మడి కార్యక్రమం' (కామన్ మినిమమ్ ప్రోగ్రాం) ద్వారా కలిసి పనిచేయగలమని తెలిపారు. భిన్న ధ్రువాలు కూడా కలిసి ప్రభుత్వాన్ని ఏర్పాటు చేయగలగడమే ప్రజాస్వామ్యంలోని అందం అని ఆయన అభివర్ణించారు. 90వ దశకంలో దేశంలో ప్రధానులు తరచుగా మారేవారని, కానీ ఇప్పుడు ప్రజాస్వామ్యం పరిణతి చెందిందన్నారు. భవిష్యత్తులో దేశ రాజకీయాలు మరింత మెరుగుపడి, సిద్ధాంతాల ఆధారంగా నడిచే రోజులు తప్పక వస్తాయని, అయితే దానికి ఇంకా కొంత సమయం పడుతుందని ఆయన అభిప్రాయపడ్డారు.

# గ్రేటర్ హైదరాబాద్ నేతలతో కేటీఆర్ భేటీ.. జీహెచ్‌ఎంసీ ఎన్నికలపై దిశానిర్దేశం

హైదరాబాద్: గ్రేటర్ హైదరాబాద్ నేతలతో బీఆర్ఎస్ పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ సమావేశమయ్యారు. జీహెచ్‌ఎంసీ పరిధిలోని బీఆర్ఎస్ ఎమ్మెల్యేలు, ఎమ్మెల్సీలు, కార్పొరేటర్లు, మాజీ ప్రజా ప్రతినిధులతో తెలంగాణ భవన్‌లో భేటీ అయ్యారు. మంగళవారం జరుగనున్న గ్రేటర్ మున్సిపల్ కౌన్సిల్ సమావేశంలో అనుసరించాల్సిన వ్యూహం, జీహెచ్‌ఎంసీ ఎన్నికలకు సన్నద్ధతపై చర్చించారు. ఈ సందర్భంగా కార్పొరేటర్లకు వివిధ అంశాలపై కేటీఆర్ మార్గదర్శనం చేశారు. పది సంవత్సరాల పాటు అధికారంలో ఉండి ఎలాంటి అవినీతికి తావు లేకుండా అద్భుతంగా పదవీకాలం పూర్తి చేసుకోబోతున్నారని పార్టీ తరపున వారికి అభినందనలు తెలిపారు. ముఖ్యంగా రెండోసారి జీహెచ్‌ఎంసీలో గెలిచిన తర్వాత కరోనా వంటి తీవ్ర సంక్షోభంలోనూ అద్భుతమైన సేవలను అందించిన విషయాన్ని ప్రత్యేకంగా ప్రస్తావించారు. రాష్ట్రంలో ప్రజలు పార్టీకి ప్రతిపక్షంగా బాధ్యత ఇచ్చిన తర్వాత హైదరాబాద్ నగరంలో ఉన్న కార్పొరేటర్లు ఎప్పటికప్పుడు ప్రజా సమస్యలపై పోరాటం చేసిన తీరును అభినందించారు. మొన్నటికి మొన్న జూబ్లీహిల్స్ నియోజకవర్గంలో కార్పొరేటర్లు బాధ్యతాయుతంగా ఎన్నికలను పోరాడిన విధానంపై అభినందనలు తెలిపారు. పార్టీ వెంటే నిలబడిన ప్రతి ఒక్క కార్పొరేటర్‌కి భవిష్యత్తులో మరిన్ని పదవులు వస్తాయని హామీ ఇచ్చారు. కార్పొరేటర్లు భవిష్యత్తులో జరిగే ఎన్నికను తమ ఎన్నికగా తీసుకొని పార్టీ అందరినీ తిరిగి గెలిపించుకుంటుందని భరోసా ఇచ్చారు. కార్పొరేటర్లకి రానున్న కాలంలో మహిళా రిజర్వేషన్లు, నియోజకవర్గాల పునర్విభజన వంటి అంశాల నేపథ్యంలో మంచి భవిష్యత్తు ఉంటుందన్నారు. జీహెచ్‌ఎంసీ ఎన్నికలు ఎప్పుడు పెట్టినా సిద్ధంగా ఉండాలని సూచించారు. కౌన్సిల్ సమావేశంలో బల్దియాలోని సమస్యలు ప్రస్తావించాలన్నారు. ప్రభుత్వ వైఫల్యాలు, అభివృద్ధి, సంక్షేమ కార్యక్రమాలు, పారిశ్రామిక భూముల అమ్మకంపై నిలదీయాలని సూచించారు.

# పుచ్చ లేచిపోద్ది

## మాజీ మంత్రి నిరంజన్ రెడ్డికి కవిత స్ట్రాంగ్ వార్నింగ్

హైదరాబాద్: మాజీ మంత్రి నిరంజన్ రెడ్డిపై తెలంగాణ జాగృతి అధ్యక్షురాలు కల్వకుంట్ల కవిత తీవ్రస్థాయిలో విరుచుకుపడ్డారు. తనను ఉద్దేశించి "పుచ్చువంకాయ, సచ్చు వంకాయ" అంటూ అవమానకరంగా మాట్లాడుతున్నారని, మరోసారి ఇలా పిచ్చిగా మాట్లాడితే "పుచ్చ లేచిపోతుంది" అని ఘాటుగా హెచ్చరించారు. తండ్రి వయసు వారన్న గౌరవంతో ఇన్నాళ్లూ మౌనంగా ఉన్నానని, ఇకపై సహించేది లేదని స్పష్టం చేశారు. 'జాగృతి జనం బాట' కార్యక్రమంలో భాగంగా వనపర్తిలో మీడియాతో మాట్లాడిన కవిత, నిరంజన్ రెడ్డిపై సంచలన అవినీతి ఆరోపణలు చేశారు. ఒక్కసారి మంత్రి అయిన నిరంజన్ రెడ్డి మూడు ఫామ్‌హౌస్‌లు ఎలా కట్టుకున్నారని ప్రశ్నించారు. అందులో అసైన్డ్ భూములు కూడా ఉన్నాయని ఆరోపించారు. కృష్ణా నది కాలువ సైతం ఆయన ఫామ్‌హౌస్ నుంచే వెళ్లేలా మళ్లించుకున్నారని స్థానికులు చెబుతున్నారని అన్నారు. ఈ అవినీతి వ్యవహారాలు కేసీఆర్‌కు తెలియవా? లేక హరీశ్ రావు అడ్డుపడి కేసీఆర్ దృష్టికి వెళ్లకుండా కాపాడారా? అని కవిత నిలదీశారు. నిరంజన్ రెడ్డి అవినీతిపై ఇక్కడి చిన్న పిల్లాడిని అడిగినా చెబుతారని, మీడియా ముఖంగా ఈ విషయాన్ని కేసీఆర్ దృష్టికి తీసుకెళుతున్నానని తెలిపారు. అదే సమయంలో, నిరంజన్ రెడ్డి అవినీతిపై ప్రస్తుత కాంగ్రెస్ ప్రభుత్వం ఎందుకు చర్యలు తీసుకోవడం లేదని కవిత ప్రశ్నించారు. హరీశ్ రావుకు సన్నిహితుడు కావడం వల్లే కాంగ్రెస్ ప్రభుత్వం ఆయనను కాపాడుతోందని తాను బలంగా నమ్ముతున్నానని చెప్పారు. బీఆర్ఎస్‌తో తనకు ఎలాంటి సంబంధం లేదని స్పష్టం చేసిన కవిత, ఆ పార్టీలో ఉద్యమకారులు ఉండలేక సతమతమవుతున్నారని వ్యాఖ్యానించారు.

## నేటి నుంచి మూడు రోజులు సొంత నియోజకవర్గంలో వైఎస్ జగన్ పర్యటన



అమరావతి: వైసీపీ అధినేత, ఆంధ్రప్రదేశ్ మాజీ ముఖ్యమంత్రి వైఎస్ జగన్ మోహన్ రెడ్డి తన సొంత జిల్లా నియోజకవర్గం పులివెందులలో మూడు రోజుల పాటు పర్యటించనున్నారు. ఈ నెల 25, 26, 27 తేదీల్లో ఆయన వైఎస్ఆర్ కడప జిల్లాలో పర్యటించేందుకు సంబంధించిన షెడ్యూల్ ఖరారైంది. ఈ పర్యటనలో భాగంగా ఆయన ప్రజాదర్బార్ నిర్వహించడంతో పాటు పలు వ్యక్తిగత కార్యక్రమాల్లో పాల్గొంటారు. షెడ్యూల్ ప్రకారం.. నవంబర్ 25వ తేదీ మధ్యాహ్నం జగన్ బెంగళూరు నుంచి హెలికాప్టర్ లో పులివెందులకు చేరుకుంటారు. అనంతరం పులివెందులలోని క్యాంప్ కార్యాలయంలో ప్రజాదర్బార్ నిర్వహిస్తారు. ఈ సందర్భంగా స్థానిక ప్రజలు, పార్టీ కార్యకర్తలు, నాయకులతో సమావేశమై వారి సమస్యలు, వినతులను స్వీకరిస్తారు. నవంబర్ 26వ తేదీని పూర్తిగా ప్రైవేట్ కార్యక్రమాలకు కేటాయించారు. స్థానిక నాయకుడి వివాహ వేడుకకు హాజరవడంతో పాటు మరికొందరిని వ్యక్తిగతంగా కలుసుకుంటారు. పర్యటన ముగించుకుని 27వ తేదీన పులివెందుల నుంచి ప్రత్యేక హెలికాప్టర్‌లో తిరిగి బెంగళూరుకు బయలుదేరి వెళ్లనున్నారు. జగన్ పర్యటన నేపథ్యంలో పులివెందులలోని క్యాంప్ కార్యాలయం వద్ద పార్టీ శ్రేణులు అవసరమైన ఏర్పాట్లు చేస్తున్నాయి.

## ఏలూరు జిల్లాలో లక్ష్మీనరసింహస్వామి ఆలయాన్ని సందర్శించిన పవన్ కల్యాణ్

అమరావతి: ఆంధ్రప్రదేశ్ డిప్యూటీ సీఎం పవన్ కల్యాణ్ రాష్ట్రంలో పాలనాపరమైన కార్యక్రమాలను వేగవంతం చేస్తున్నారు. ఇందులో భాగంగా, సోమవారం ఆయన ఏలూరు జిల్లాలో పర్యటించి, పలు అభివృద్ధి పనులకు శ్రీకారం చుట్టారు. క్షేత్రస్థాయిలో ప్రజల సమస్యలను తెలుసుకుంటూ, వాటి పరిష్కారానికి చర్యలు చేపట్టారు. ఈ పర్యటనలో భాగంగా ఆయన కొయ్యలగూడెం, ద్వారకా తిరుమల మండలాల్లో విస్తృతంగా పర్యటించారు. ముందుగా రాజమహేంద్రవరంలోని మధురపూడి విమానాశ్రయానికి ప్రత్యేక విమానంలో చేరుకున్న పవన్ కల్యాణ్‌కు, అక్కడి నుంచి రోడ్డు మార్గంలో కొయ్యలగూడెం మండలం రాజవరం గ్రామానికి చేరుకున్నారు. ఈ సందర్భంగా ఆయన గ్రామస్థులతో నేరుగా సమావేశమై వారి సాధకబాధకాలను అడిగి తెలుసుకున్నారు. తమ గ్రామానికి సరైన రోడ్డు సౌకర్యం లేదని, వెంటనే నిర్మాణం చేపట్టాలని గ్రామస్థులు పవన్‌కు విజ్ఞప్తి చేశారు. దీనిపై ఆయన సానుకూలంగా స్పందించి, అధికారులకు అవసరమైన ఆదేశాలు జారీ చేస్తామని హామీ ఇచ్చారు. అనంతరం, పవన్ కల్యాణ్ ద్వారకా తిరుమల మండలం ఐఎస్ జగన్నాథపురంలోని ప్రసిద్ధ సుందరగిరి లక్ష్మీనరసింహస్వామి ఆలయాన్ని సందర్శించారు. ఆలయానికి విచ్చేసిన ఆయనకు, ఆలయ అధికారులు, వేద పండితులు పూర్ణకుంభంతో, ఆలయ మర్యాదలతో ఘన స్వాగతం పలికారు. స్వామి వారికి పట్టు వస్త్రాలు సమర్పించి, ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా, ఆలయ అభివృద్ధికి సంబంధించిన శిలాఫలకాన్ని పౌరసరఫరాల శాఖ మంత్రి నాదెండ్ల మనోహర్‌తో కలిసి ఆవిష్కరించారు. ఈ పర్యటనలో భాగంగా, గ్రామం నుంచి సుందరగిరి వరకు నిర్మించనున్న రహదారి పనులను ఆయన లాంఛనంగా ప్రారంభించారు. అనంతరం, ఐఎస్ జగన్నాథపురంలో ఇటీవలే నిర్మించిన 'మ్యాజిక్ డ్రెయిన్ల' వ్యవస్థను పరిశీలించి, దాని పనితీరుపై అధికారులతో సమీక్షించారు. ఈ కార్యక్రమంలో పవన్ కల్యాణ్‌తో పాటు స్థానిక ఎంపీలు, ఎమ్మెల్యేలు, జిల్లా ఉన్నతాధికారులు పాల్గొన్నారు.

# పార్టీ ఉంటేనే మనకు గుర్తింపు

అమరావతి: తెలుగుదేశం పార్టీ ఉంటేనే నాయకులుగా మనలాంటి వారికి గుర్తింపు ఉంటుందని, అధికారం చేతికి వచ్చిందన్న నిర్లక్ష్యం ఎవరిలోనూ ఉండకూడదని రాష్ట్ర హోం శాఖ మంత్రి వంగలపూడి అనిత స్పష్టం చేశారు. అనకాపల్లి జిల్లా నక్కపల్లి మండలం సారిపల్లిపాలెంలోని తన క్యాంపు కార్యాలయంలో పాయకరావుపేట నియోజకవర్గ టీడీపీ కమిటీల ప్రమాణస్వీకార కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ఆమె ముఖ్యఅతిథిగా హాజరై ప్రసంగించారు. కార్యక్రమం ప్రారంభంలో జిల్లా అధ్యక్షుడు తాతయ్య బాబుతో కలిసి మంత్రి అనిత ఎన్టీఆర్ విగ్రహానికి పూలమాల వేసి నివాళులర్పించారు. అనంతరం పార్టీ జెండాను ఆవిష్కరించి, నూతన కమిటీల సభ్యులతో ప్రమాణం చేయించారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ.. "గత ప్రభుత్వ పాలనలో ఎన్నో అవమానాలు, కష్టాలు ఎదుర్కొన్న కార్యకర్తల సమష్టి కృషితోనే నేడు రాష్ట్రంలో కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చింది. కష్టపడి పనిచేసే వారికే పార్టీలో ప్రాధాన్యత ఉంటుంది. పదవులను అలంకరణగా కాకుండా బాధ్యతగా భావించాలి" అని సూచించారు. రాబోయే స్థానిక సంస్థల ఎన్నికల్లో ఇదే స్ఫూర్తితో పనిచేసి కూటమి అభ్యర్థుల విజయం కోసం ప్రతిఒక్కరూ కృషి చేయాలని పిలుపునిచ్చారు. త్వరలోనే నర్సీపట్నం అడ్డు రోడ్డు అభివృద్ధి పనులు ప్రారంభిస్తామని హామీ ఇచ్చారు. రానున్న ఎన్నికల నాటికి నియోజకవర్గంలో ప్రతి కుటుంబానికి ఉద్యోగం కల్పించేలా ప్రణాళికలు సిద్ధం చేస్తున్నట్లు తెలిపారు. ప్రభుత్వ సంక్షేమ కార్యక్రమాలను ప్రజల్లోకి విస్తృతంగా తీసుకెళ్లాలని కార్యకర్తలకు దిశానిర్దేశం చేశారు.

## కోట్లాది భక్తుల పవిత్ర నమ్మకాన్ని విచ్ఛిన్నం చేశారు

అమరావతి: తిరుమలలో కల్తీ నెయ్యి వాడకంపై జరుగుతున్న ప్రచారం నేపథ్యంలో డిప్యూటీ సీఎం పవన్ కల్యాణ్ స్పందించారు. గత వైసీపీ ప్రభుత్వంపై, అప్పటి టీటీడీ బోర్డుపై సంచలన ఆరోపణలు చేస్తూ ఆయన ట్వీట్ చేశారు. గత ఐదేళ్ల పాలనలో భక్తుల విశ్వాసాన్ని దెబ్బతీశారని, వారి నమ్మకానికి ద్రోహం చేశారని తీవ్రంగా విమర్శించారు. "తిరుమల కేవలం ఆలయం కాదు, అది మన భక్తికి మూలం. ప్రగాఢ విశ్వాసంతో మనమంతా అక్కడికి వెళతాం. కానీ గత ప్రభుత్వ హయాంలోని టీటీడీ బోర్డు, అధికారులు భక్తుల హృదయాలను విచ్ఛిన్నం చేశారు. మన భక్తిని వారు ఒక అవకాశంగా చూశారు" అని పవన్ కల్యాణ్ ఆవేదన వ్యక్తం చేశారు. గత ప్రభుత్వానికి ఒక అవకాశం ఇవ్వడం ద్వారా ప్రతి భక్తుడు మోసపోయాడని ఆయన అన్నారు. 2019 నుంచి 2024 మధ్య కాలంలో సుమారు 10.97 కోట్ల మంది భక్తులు శ్రీవారిని దర్శించుకున్నారని, అంటే ప్రతిరోజూ సగటున 60 వేల మంది తిరుమల వచ్చారని పవన్ గుర్తుచేశారు. సామాన్యుల నుంచి రాష్ట్రపతి, ప్రధానమంత్రి వంటి అత్యున్నత స్థాయి వ్యక్తుల వరకు అందరూ దర్శించుకునే పవిత్ర క్షేత్రంలో నిబంధనలను ఉల్లంఘించారని ఆరోపించారు. వైసీపీ ప్రభుత్వంపై ప్రజలు ఉంచిన పవిత్రమైన నమ్మకాన్ని వారు పూర్తిగా విచ్ఛిన్నం చేశారని పవన్ తన ట్వీట్‌లో పేర్కొన్నారు.

## కుటుంబ సమగ్ర సమాచారంతో స్మార్ట్ ఫ్యామిలీ కార్డ్...

మొదటి పేజీ తరువాయి

ఎప్పటికప్పుడు పర్యవేక్షించడం ద్వారా అర్హులైన ప్రతి ఒక్కరికీ లబ్ధి చేకూర్చవచ్చని అన్నారు. ఈ బృహత్తర కార్యక్రమానికి సాంకేతిక వెన్నెముకగా రియల్ టైమ్ గవర్నెన్స్ (ఆర్టీజీ) ఆధ్వర్యంలోని డేటా లేక్‌ను వినియోగించుకోవాలని ముఖ్యమంత్రి స్పష్టం చేశారు. ఆర్టీజీఎస్ వద్ద ఉన్న సమాచారాన్నే ప్రామాణికంగా తీసుకుని ఇతర శాఖలు కూడా వాడుకోవాలని ఆదేశించారు. రాష్ట్రంలోని 1.4 కోట్ల కుటుంబాలకు వచ్చే ఏడాది జూన్ నాటికి క్యూఆర్ కోడ్‌తో కూడిన స్మార్ట్ ఫ్యామిలీ కార్డులను పంపిణీ చేయాలని లక్ష్యంగా నిర్దేశించారు. ఈ కార్డులో దాదాపు 25 రకాల వివరాలతో పాటు 'పీ4' లాంటి అంశాలను కూడా పొందుపరచాలని సూచించారు. కుటుంబంలోని సభ్యుల వ్యాక్సినేషన్ వివరాలు, ఆధార్, ఎఫ్‌బీఎంఎస్ ఐడీ, కుల ధృవీకరణ పత్రం, పౌష్టికాహార స్థితి, రేషన్ కార్డు, విద్యార్థుల స్కాలర్‌షిప్‌లు, వృద్ధులు, వితంతువులకు అందే పెన్షన్ల వరకు అన్ని వివరాలను ఈ కార్డు ద్వారా ట్రాక్ చేసేలా వ్యవస్థను రూపొందించాలని అన్నారు. కేవలం పెన్షన్లు, రేషన్ వంటి పథకాలకు మాత్రమే ఈ వ్యవస్థను పరిమితం చేయవద్దని, పౌరులకు సంబంధించిన స్టాటిక్, డైనమిక్ డేటాను ఎప్పటికప్పుడు నమోదు చేస్తూ, వారి జీవితంలోని ప్రతి దశలో ప్రభుత్వ సేవలు సులభంగా అందేలా చూడాలని ముఖ్యమంత్రి అధికారులకు స్పష్టమైన సూచనలు జారీ చేశారు. కొన్ని పథకాలకు లబ్ధిదారుల ఎంపికలో ఎదురవుతున్న సవాళ్లను ఈ వ్యవస్థ ద్వారా అధిగమించవచ్చని ఆయన అభిప్రాయపడ్డారు. పట్టణ, గ్రామీణ ప్రాంతాల్లో స్వర్ణాంధ్ర విజన్ యూనిట్ ద్వారా కుటుంబ వివరాలు నిరంతరం అప్‌డేట్ అయ్యేలా చర్యలు తీసుకోవాలన్నారు. ఆధార్ సహా అన్ని వివరాలు ఈ ఒక్క కార్డు ద్వారానే తెలిసేలా పటిష్టమైన వ్యవస్థను సిద్ధం చేయాలని సీఎం ఆదేశించారు. 2026 జనవరి నాటికి పూర్తి సమాచారాన్ని క్రోడీకరించి, జూన్ నాటికి కార్డుల పంపిణీ పూర్తి చేయాలని స్పష్టం చేశారు. ఈ సమీక్షా సమావేశంలో ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి కె. విజయానంద్, ఆర్థిక, వైద్యారోగ్య, గ్రామవార్డు సచివాలయ, పురపాలక, ప్రణాళికా శాఖలకు చెందిన ఉన్నతాధికారులు పాల్గొన్నారు.

## కొడంగల్ ప్రజల 70 ఏళ్ల కల నెరవేరబోతుంది

మొదటి పేజీ తరువాయి



312 ప్రభుత్వ పాఠశాలల్లో 28 వేల మంది విద్యార్థులకు ఉదయం బ్రేక్ ఫాస్ట్ అందిస్తున్నామని చెప్పారు. ఏ విద్యార్థి ఆకలితో ఇబ్బంది పడకుండా ఉండేలా చర్యలు తీసుకుంటున్నామన్నారు. సెంట్రలైజ్డ్ కిచెన్ ద్వారా మధ్యాహ్న భోజనాన్ని అందించే కార్యక్రమం తీసుకువస్తున్నామన్నారు. బిడ్డల గురించి కన్నతల్లి ఆలోచించినట్లుగా తమ ప్రభుత్వం ఆలోచించి వారి ఆకలి తీరుస్తోందని తెలిపారు. ఎడ్యుకేషన్, ఇరిగేషన్ రంగాలకు తమ ప్రభుత్వ తొలి ప్రాధాన్యత ఇస్తుందన్నారు. కొడంగల్ నియోజకవర్గానికి మెడికల్, వెటర్నరీ, అగ్రి, పారామెడికల్, నర్సింగ్, ఇంజనీరింగ్ కళాశాలలు , ఏటీసీలను, ఇంటిగ్రేటెడ్ రెసిడెన్షియల్ స్కూల్, జూనియర్, డిగ్రీ కళాశాలలు, సైనిక్ స్కూల్ తీసుకొచ్చామని వివరించారు. విద్య ఒక్కటే తరగని ఆస్తి అని ఈ సందర్భంగా ఆయన స్పష్టం చేశారు. రాష్ట్ర నలుమూలల నుంచి గొప్ప చదువుల కోసం కొడంగల్‌కు వెళ్లాలనేలా ఈ అసెంబ్లీ నియోజకవర్గాన్ని ఎడ్యుకేషన్ హబ్‌గా తీర్చిదిద్దుతున్నామన్నారు. 16 నెలల్లో అంతర్జాతీయ స్థాయి ఎడ్యుకేషన్ హబ్‌గా కొడంగల్‌ను మార్చాలని ప్రయత్నిస్తున్నామని పేర్కొన్నారు. కొడంగల్ లిఫ్ట్ ఇరిగేషన్ ప్రాజెక్టు కోసం రైతులు స్వచ్ఛందంగా భూములు ఇస్తున్నారని చెప్పారు. మూడేళ్లల్లో ప్రాజెక్టు పూర్తి చేసి కొడంగల్ భూములను కృష్ణా జలాలతో తడుపుతామని విశ్వాసం వ్యక్తం చేశారు . లగచర్ల పారిశ్రామిక వాడను అంతర్జాతీయ పారిశ్రామిక వాడగా తీర్చి దిద్దుతామని స్పష్టం చేశారు. త్వరలోనే కొడంగల్ ప్రజలు రైలు కూతను కూడా వినబోతున్నారన్నారు. కొడంగల్ ప్రజల 70 ఏళ్ల కల నెరవేరబోతుందన్నారు. మరో తొమ్మిది నెలల్లో రైల్వే లైన్ ఏర్పాటు పనులు ప్రారంభంకానున్నాయని తెలిపారు. కొడంగల్ నియోజకవర్గంలో సిమెంట్ పరిశ్రమలు సైతం ఏర్పాటు కాబోతున్నాయని వివరించారు. అభివృద్ధిలో కొడంగల్ నియోజకవర్గాన్ని రాష్ట్రానికి ఒక మోడల్‌గా మారుస్తామని చెప్పారు. సర్పంచ్ ఎన్నికల్లో మంచి వ్యక్తులను ఎన్నుకోండంటూ ప్రజలకు సూచించారు. ఆడబిడ్డలకు ప్రభుత్వం అందిస్తున్న సారె ఇందిరమ్మ చీరలని.. ఇవి ప్రతి ఆడబిడ్డకు చీర చేరేలా చూడాలని అధికారులను సీఎం రేవంత్ రెడ్డి ఆదేశించారు. పదేళ్లు రాష్ట్రంలో ఇందిరమ్మ రాజ్యం అధికారంలో ఉంటుందని జోస్యం చెప్పారు. రాజకీయాలకు అతీతంగా కొడంగల్‌ను అభివృద్ధి చేసుకునేందుకు ముందుకు రావాలంటూ ప్రజలకు పిలుపునిచ్చారు. అభివృద్ధికి అండగా ఉండాలని ఈ సందర్భంగా ఆడబిడ్డలను సీఎం రేవంత్ రెడ్డి కోరారు.

# ఎన్టీఆర్ ప్రభావం వల్లే నాపై మరక పడలేదు

**మంత్రి తుమ్మల నాగేశ్వరరావు**

**ప్రస్తుత రాజకీయాలు కలుషితమయ్యాయన్న మంత్రి తుమ్మల**

**తన రాజకీయ జీవితంపై ఎన్టీఆర్ ప్రభావం ఎంతో ఉందని వెల్లడి**

**ఎన్టీఆర్ శిష్యుడినని చెప్పుకోవడం గర్వంగా ఉందని వ్యాఖ్య**



హైదరాబాద్: రాష్ట్ర వ్యవసాయ శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు ప్రస్తుత రాజకీయాలపై ఆసక్తికర వ్యాఖ్యలు చేశారు. రాజకీయాలు కలుషితమైపోయాయని, విలువలు కనుమరుగవుతున్నాయని ఆయన ఆవేదన వ్యక్తం చేశారు. ఇంత అవినీతిమయమైన రాజకీయాల్లో తనపై ఎలాంటి మరక పడకుండా ఉన్నానంటే, దానికి స్ఫూర్తి దివంగత నేత ఎన్టీ రామారావేనని స్పష్టం చేశారు. ఈరోజు ఖమ్మంలో ఎన్టీఆర్ విగ్రహాన్ని ఆవిష్కరించిన అనంతరం ఏర్పాటు చేసిన సభలో ఆయన మాట్లాడారు. తన రాజకీయ జీవితంపై ఎన్టీఆర్ ప్రభావం చాలా ఉందని తుమ్మల అన్నారు. 1983 నుంచి ఆయన అడుగుజాడల్లోనే నడుస్తున్నానని తెలిపారు. "ఎన్టీఆర్ శిష్యుడు ఎవరు అంటే తుమ్మల" అనేలా పేరు తెచ్చుకున్నానని భావోద్వేగానికి గురయ్యారు. రాముడి పాదాల చెంత ఎన్టీఆరే స్వయంగా తనకు కండువా కప్పి పార్టీలోకి ఆహ్వానించిన క్షణాలను గుర్తుచేసుకున్నారు. ఆయన నుంచే నిజాయతీ, నిబద్ధతతో రాజకీయాలు చేయడం నేర్చుకున్నానని వెల్లడించారు. రాష్ట్ర, జిల్లా అభివృద్ధి కోసం నిరంతరం పనిచేస్తున్నానని పేర్కొన్నారు. ఇదిలా ఉండగా, అంతకుముందు మంత్రి తుమ్మల తెలంగాణ రైతులకు శుభవార్త చెప్పారు. అర్హులైన రైతుల ఖాతాల్లోకి రైతు భరోసా పథకం కింద పెట్టుబడి సాయాన్ని త్వరలోనే జమ చేయనున్నట్లు ప్రకటించారు. రెండు విడతల్లో, ప్రతీ సీజన్‌కు రూ.6,000 చొప్పున ఈ సాయం అందజేస్తామని ఆయన హామీ ఇచ్చారు.

# పంచాయతీ ఎన్నికలు.. ఎన్నికల సంఘానికి రాష్ట్ర ప్రభుత్వం లేఖ




హైదరాబాద్: తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం పంచాయతీ ఎన్నికలకు సంసిద్ధంగా ఉన్నట్లు రాష్ట్ర ఎన్నికల సంఘానికి తెలియజేసింది. ఈ మేరకు ఎన్నికల సంఘానికి వివరాలను సమర్పిస్తూ, ఎన్నికలు నిర్వహించేందుకు ప్రభుత్వం సిద్ధంగా ఉందని లేఖలో పేర్కొంది. జిల్లాల కలెక్టర్లు సమర్పించిన సర్పంచ్, వార్డు సభ్యుల గెజిట్‌లను ప్రభుత్వం ఎన్నికల సంఘానికి పంపింది. ప్రస్తుతమున్న రిజర్వేషన్ల ప్రకారమే ఎన్నికలు నిర్వహించాలని ప్రభుత్వం నిర్ణయించింది. ఈ మేరకు ప్రభుత్వం కసరత్తు పూర్తి చేసింది. బీసీ, ఎస్సీ, ఎస్టీలకు రిజర్వేషన్ల కేటాయించడంతో పాటు, లాటరీ పద్ధతిలో మహిళా రిజర్వేషన్లను కూడా ఖరారు చేసింది. ఇదిలా ఉండగా, పంచాయతీ ఎన్నికలకు సంబంధించిన పిటిషన్‌పై హైకోర్టులో విచారణ జరగాల్సి ఉండగా, ప్రధాన న్యాయమూర్తి సెలవులో ఉండటం వలన విచారణ జరగలేదు. ఈ కేసు మంగళవారం విచారణకు వచ్చే అవకాశం ఉంది. రాష్ట్ర ఎన్నికల సంఘం కూడా నోటిఫికేషన్ జారీ చేయడానికి సిద్ధంగా ఉంది. తెలంగాణ రాష్ట్ర వ్యాప్తంగా 12,733 పంచాయతీలు, 1,12,288 వార్డులకు మూడు విడతలుగా ఎన్నికలు నిర్వహించేందుకు ఎన్నికల సంఘం ఏర్పాట్లు చేస్తోంది.

# అమెరికాలో నేను, బ్రహ్మణి ఇంటి పనులు సమానంగా పంచుకునేవాళ్లం: మంత్రి లోకేశ్



అమరావతి: "నేను, నా భార్య బ్రహ్మణి అమెరికాలో ఉన్నప్పుడు ఇంటి పనులను సమానంగా పంచుకునేవాళ్లం. అటువంటి మార్పు ఈ సమాజంలో ప్రతి ఇంట్లోనూ రావాలని నేను బలంగా కోరుకుంటున్నాను" అని రాష్ట్ర మానవ వనరుల అభివృద్ధి, విద్యాశాఖ మంత్రి నారా లోకేశ్ అన్నారు. సమాజంలో స్త్రీ, పురుష సమానత్వంపై ఆయన చేసిన ఈ వ్యాఖ్యలు అందరినీ ఆకట్టుకున్నాయి. విజయవాడలోని తుమ్మలపల్లి కళాక్షేత్రంలో సోమవారం నిర్వహించిన 'నైతిక విలువల'పై రాష్ట్రస్థాయి విద్యా సదస్సులో ఆయన ముఖ్యఅతిథిగా పాల్గొని విద్యార్థులను ఉద్దేశించి ప్రసంగించారు. ఈ సందర్భంగా లోకేశ్ మాట్లాడుతూ, మహిళల పట్ల గౌరవం ఇంటి నుంచే ప్రారంభం కావాలని స్పష్టం చేశారు. "చిన్నప్పుడు కుల, మత, ప్రాంతాలకు అతీతంగా అందరినీ గౌరవించాలని మా అమ్మ భువనమ్మ నాకు నేర్పించారు. కానీ మన సమాజంలో 'గాజులు తొడుక్కున్నావా?', 'చీర కట్టుకున్నావా?' అంటూ మహిళలను కించపరిచే ధోరణి ఇంకా కొనసాగుతోంది. దీనికి పూర్తిగా ఫుల్‌స్టాప్ పెట్టాలి" అని పిలుపునిచ్చారు. సినిమాలు, వెబ్ సిరీస్‌లలో కూడా మహిళలను అగౌరవపరిచే సంభాషణలు, సన్నివేశాలు లేకుండా చూడాలని ముఖ్యమంత్రి, ఉప ముఖ్యమంత్రిలతో చర్చించినట్లు ఆయన తెలిపారు. విద్యాశాఖ మంత్రిగా బాధ్యతలు చేపట్టాక పాఠ్యపుస్తకాలను పరిశీలించగా, ఇంటి పనులు చేస్తున్న ఫోటోలన్నీ మహిళలవే కనిపించాయని లోకేశ్ గుర్తుచేశారు. "ఆ చిత్రాలను వెంటనే మార్పించాం. ఇంటి పనుల్లో పురుషులు కూడా పాలుపంచుకుంటున్నట్టుగా 50-50 నిష్పత్తిలో కొత్త ఫోటోలను చేర్చాం. ఈ మార్పు కేవలం పుస్తకాలకే పరిమితం కాకుండా, ప్రతి ఒక్కరి ఆలోచనల్లోనూ రావాలి" అని ఆయన ఆకాంక్షించారు. తన రాజకీయ ప్రస్థానాన్ని వివరిస్తూ విద్యార్థుల్లో స్ఫూర్తి నింపారు. "2019 ఎన్నికల్లో మంగళగిరిలో ఓడిపోయినప్పుడు ఒక్కరోజే బాధపడ్డాను. కానీ ఆ ఓటమి నాలో కసిని పెంచింది. ఐదేళ్ల పాటు ప్రజల మధ్య ఉండి, వారి మనసు గెలుచుకోవాలని కష్టపడ్డాను. ఎన్నో అవమానాలు ఎదుర్కొన్నా వెనకడుగు వేయలేదు. దాని ఫలితమే 2024 ఎన్నికల్లో 91 వేల ఓట్ల భారీ మెజారిటీ. జీవితంలో సవాళ్లు ఎదురైనప్పుడు ధైర్యంగా నిలబడాలి. మార్కులు తగ్గినా, తల్లిదండ్రులు మందలించినా ఆత్మహత్యల వంటి పిరికి చర్యలకు పాల్పడవద్దు" అని విద్యార్థులకు హితవు పలికారు.

# అమెరికా ఆంక్షలు.. భారీ డిస్కౌంట్‌తో భారత్‌కు రష్యా చమురు



ఢిల్లీ: రష్యా చమురుపై అమెరికా ఆంక్షలు విధించడం తెలిసిందే. ఈ నేపథ్యంలో, భారత్ కు భారీ డిస్కౌంట్‌తో ఆయిల్ విక్రయించేందుకు రష్యా సిద్ధమైంది. రష్యా అగ్రశ్రేణి చమురు ఉత్పత్తి సంస్థలైన రాస్‌నెఫ్ట్, లుకోయిల్‌లపై అమెరికా విధించిన ఆంక్షలు అమలులోకి వచ్చాయి. దీంతో క్రూడాయిల్ ధరలు భారీగా పతనమయ్యాయి. ఫలితంగా రష్యా నుంచి భారత్‌కు సరఫరా అయ్యే ముడి చమురు ధరలు గత రెండేళ్లలో ఎన్నడూ లేనంత తక్కువకు చేరాయి. అమెరికా ఆంక్షలు రష్యా చమురు వ్యాపారంపై తీవ్ర ప్రభావం చూపాయి. దీంతో రష్యా ప్రధాన చమురు ఉరల్స్‌ను డెలివరీ ఆధారంగా బ్రెంట్ ముడి చమురు కంటే బ్యారెల్‌కు ఏడు డాలర్ల వరకు తగ్గింపుతో భారత రిఫైనరీలకు అందించేందుకు రష్యా సిద్ధమైంది. ఆంక్షలు లేనప్పుడు ఈ తగ్గింపు మూడు డాలర్లుగా ఉండగా, ఇప్పుడు రెండింతలు అయింది. తాజా తగ్గింపు ధరతో వచ్చే చమురు డిసెంబర్ నెలలో లోడ్ అయి జనవరిలో భారత్‌కు చేరే అవకాశం ఉంది. మూడేళ్ల క్రితం ఉక్రెయిన్‌పై రష్యా యుద్ధం ప్రారంభించిన తర్వాత నుంచి తక్కువ ధరల కారణంగా రష్యా చమురును భారత్ కొనుగోలు చేస్తోంది. నవంబర్ 21 నుంచి అమెరికా ఆంక్షలు అమల్లోకి రావడంతో భారతీయ రిఫైనరీలు రష్యా చమురు ఆర్డర్లను కొంతకాలం నిలిపివేశాయి. ఈ వారంలో ఉరల్స్ చమురు ధర భారీగా తగ్గడంతో భారత రిఫైనరీలు తిరిగి కొనుగోలు చేసేందుకు మొగ్గు చూపాయి. ఆంక్షలు లేని సంస్థల నుంచి చమురు కొనుగోలుకు సిద్ధమయ్యాయి.

## వైరా రిజర్వాయర్ ఆయకట్టు కు రబీ సీజన్ సాగు నీటి విడుదల షేడ్యూల్ విడుదల చేయాలి

తెలంగాణ రైతు సంఘం



వైరా, నేటి శుభోదయ ::: వైరా రిజర్వాయర్ ఆయకట్టు కు రబీ సీజన్ సాగు నీరు విడుదల షేడ్యూల్ వెంటనే ప్రకటించాలని తెలంగాణ రైతు సంఘం ఆధ్వర్యంలో సోమవారం ఆయకట్టు రైతులు ఇరిగేషన్ అధికారులకు వినితి పత్రం అందజేశారు. ఈ సందర్భంగా తెలంగాణ రైతు సంఘం జిల్లా కార్యదర్శి బొంతు రాంబాబు మాట్లాడుతూ ఖరీఫ్ సీజన్లో అధిక వర్షాలు, యూరియా కోరత మూలం గా వరి ధాన్యం దిగుబడి తగ్గింది అని అన్నారు. వైరా ప్రాజెక్ట్ ఆధునికీకరణ పనులు పెండింగ్ లో ఉండటం మూలంగా రైతులు రబీ సీజన్ సాగు నీరు విడుదల పై స్పష్టత లేకపోవడం తో సీజన్ ఆలస్యం అవుతుంది అనే అభిప్రాయం తో ఉన్నారు అని వెంటనే అధికారులు సాగు నీరు విడుదల ప్రణాళిక ప్రకటించాలని కోరారు. ఈ కార్యక్రమంలో తెలంగాణ రైతు సంఘం వైరా పట్టణ అధ్యక్షులు మల్లెంపాటి రామారావు, కార్యదర్శి చింత నిప్పు చలపతిరావు, పైడిపల్లి సాంబశివరావు, పారుపల్లి కృష్ణారావు, కురకుంట్ల శ్రీనివాసరావు, సంక్రాంతి నర్సయ్య,గొల్లపూడి ప్రకాశరావు, బెజవాడ వీరభద్రం, మాడపాటి వెంకట్, వడ్లమూడి మధు,వెంపటి రాజా, వెంపటి సత్యం, పాసంగులపాటి చలపతిరావు , సంక్రాంతి పురుషోత్తం , ఎస్ కె బిలాల్ తదితరులు పాల్గొన్నారు.

## మంత్రి పొంగులేటి ఇలాఖా లో ఆదేశాలు బేఖాతర్





ఖమ్మం, నేటి శుభోదయ :::తెలంగాణ రాష్ట్ర రెవిన్యూ,సమాచార పౌర సంబంధాల శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి ఇలాఖా లో పలు అభివృద్ధి పనుల్లో మంత్రి ఆదేశాలను సైతం బే ఖాతర్ చేస్తున్నారనే ఆరోపణలు సర్వత వినిపిస్తున్నాయి. పాలేరు నియోజక వర్గంలోని ఎదులాపురం మున్సిపాలిటీ పరిధిలో మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి ఎంతో ప్రతిష్టాత్మకంగా నిర్మిస్తున్న రోడ్డు డివైడర్లపై ఆర్ అండ్ బి అధికారుల అలసత్వం వహిస్తే జరిగే పరిణామాలు తీవ్రంగా ఉంటాయని తెలుస్తోంది. మున్నేరు బ్రిడ్జీ నుండి వరంగల్ క్రాస్ రోడ్ వరకు నిర్మిస్తున్న రోడ్ డివైడర్ కు శాస్త్రీయత లేకుండా యూ టర్నులు ఇచ్చిన అధికారుల తీరుపై పలు చోట్ల నిరసనలు వ్యక్తం చేస్తున్నారు. అవసరమైన చోట ఇవ్వకుండా అవసరం లేని చోట యూ టర్నులు నిర్మిస్తున్నారని స్థానికుల ఆగ్రహం వ్యక్తం చేశారు. ముఖ్యంగా ఒక కాంట్రాక్టర్ కు చెందిన ఇంటికి,తన కమర్షియల్ కాంప్లెక్స్ కి కేవలం ఇరువై మీటర్ల దూరంలోనే రెండు యూ టర్నులు ఇవ్వడాన్ని వ్యతిరేకిస్తున్న స్థానికులు. దీనిపై క్షేత్ర స్థాయిలో పరిశీలన చేయాల్సిన అవసరం ఎంతైనా ఉంది మరి. రెండు యూ టర్నులు పక్క పక్కనే ఉండటం వలన ప్రమాదాలు జరిగే అవకాశం ఉందనీ,ఎన్నిసార్లు పిర్యాదు చేసినా ఆర్ అండ్ బి అధికారులు పట్టించుకోవడం లేదని ఆగ్రహం వ్యక్తం చేస్తున్న స్థానికులు. ఈ విషయం మీద త్వరలో మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డిని కలిసి వినతి పత్రం అందజేస్తామని చెబుతున్న స్థానిక ప్రజలు. ఇప్పటికైనా సంబంధిత అధికారులు స్పందించి క్షేత్ర స్థాయిలో పరిశీలన చేసి తక్షణమే చర్యలు తీసుకోవాలని కోరుతున్నారు.

## ఎన్నికలపై ప్రజలకు అవగాహన ఉండాలి

రఘునాథ పాలెం పోలీసు స్టేషన్ ఇన్స్పెక్టర్ ఉస్మాన్ షరీఫ్



ఖమ్మం, నేటి శుభోదయ ::: రానున్న స్థానిక సంస్థల ఎన్నికలు ప్రశాంతంగా, ఎటువంటి ఘర్షణలకు తావు లేకుండా గ్రామస్తులు పూర్తి సహాయ సహకారాలు అందించాలని రఘునాధపాలెం పోలీసు స్టేషన్ ఇన్స్పెక్టర్ ఉస్మాన్ షరీఫ్ విజ్ఞప్తి చేశారు. పోలీస్ కమిషనర్ సునీల్ దత్ ఆదేశాల మేరకు రానున్న స్థానిక సంస్థల ఎన్నికల నేపథ్యంలో ఎలాంటి ఘర్షణలు తలెత్తకుండా ముందస్తు చర్యల్లో భాగంగా పువ్వాడ ఉదయ నగర్ గ్రామ ప్రజలతో మమేకమై అవగాహన కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా ఇన్స్పెక్టర్ ఉస్మాన్ షరీఫ్ మాట్లాడుతూ ప్రజలు ఓటు హక్కును నిర్భయంగా వినియోగించుకునే విధంగా పోలీస్ శాఖ అండగా ఉంటుందని, ప్రజా రక్షణ, భద్రత పోలీసుల లక్ష్యమని అన్నారు. ఎన్నికల్లో ప్రజలు ఎలాంటి భయభ్రాంతులకు, ప్రలోభాలకు గురికాకుండా తమ ఓటు హక్కును స్వేచ్ఛగా వినియోగించు కోవడంలో పోలీసు శాఖ ఎల్లవేళలా అండగా ఉంటుందని తెలిపారు. గ్రామాలలో శాంతి భద్రతలకు విఘాతం కలిగించే వ్యక్తులపై చట్టప్రకారం కఠిన చర్యలు తీసుకోవటం జరుగుతుందని హెచ్చరించారు.

## ఎవరైనా సోషల్ మీడియా లో ను చావు అని పోస్టులు కామెంట్లు పెడతారా

కామెంట్లపై బాధపడ్డ ఎంపీ కొండా విశ్వేశ్వర్ రెడ్డి.




నేటి శుభోదయ ప్రతినిధి వికారాబాద్ (24నవంబర్): ఇటీవలే చేవెళ్ల బిజెపి ఎంపీ కొండ విశ్వేశ్వర్ రెడ్డి గారికి గుండె ఆపరేషన్ జరిగింది ఈ నేపథ్యంలో మాజీ మంత్రి కేటీఆర్ హైదరాబాద్ సోషల్ మీడియా లో ఎంపీ కొండ ఆరోగ్యంపై అనుచిత వ్యాఖ్యలు చేయడం ను చావు అని కామెంట్లు పోస్టులు పెట్టడం సరైంది కాదని ఎంపీ కొండ గారు ఈరోజు వికారాబాద్ మీడియా సమావేశంలో వెల్లడించారు.

## ఆయుధ విరమణపై మావోయిస్టు పార్టీ కీలక ప్రకటన




నేటి శుభోదయ ప్రతినిధి : ఆయుధ విరమణపై మావోయిస్టు పార్టీ కీలక ప్రకటన చేసింది. మధ్యప్రదేశ్, ఛత్తీస్‌గఢ్, మహారాష్ట్రాల ముఖ్యమంత్రులకు బహిరంగ లేఖ రాసింది. మూడు రాష్ట్రాల్లో కూంబింగ్ ఆపరేషన్ నిలిపివేస్తే ఆయుధ విరమణపై తేదీని ప్రకటిస్తామని లేఖలో పేర్కొంది. ఆయుధాలు వీడేందుకు సిద్ధంగా ఉన్నట్లు స్పష్టం చేసింది. కూంబింగ్ ఆపరేషన్ నిలిపివేస్తే అప్పటి నుంచి ఆయుధాలను వదిలేస్తామని ప్రకటించింది. ఇప్పటికే బస్వరాజు ఎన్‌కౌంటర్ తర్వాత పార్టీ పునర్‌నిర్మాణం, వ్యూహాత్మక మార్పులు అవసరమని గుర్తించి ఆయుధ విరమణపై ప్రకటన చేస్తామని లేఖలో పేర్కొంది. సీసీఎంలో తీసుకున్న నిర్ణయం మేరకు జోనల్ కమిటీలకు సమాచారం ఇచ్చినట్టు మావోయిస్టు పార్టీ లేఖలో వెల్లడించింది. మధ్యప్రదేశ్, ఛత్తీస్‌గఢ్, మహారాష్ట్రాల్లో ఇంకా కూంబింగ్ ఆపరేషన్ కొనసాగుతున్న విషయం తెలిసిందే. ఆపరేషన్ కగార్‌లో భాగంగా భద్రతాదళాలు అడవుల్లో కూంబింగ్ ఆపరేషన్‌ను నిర్వహిస్తున్నాయి. ఈ క్రమంలోనే మావోయిస్టు పార్టీ ఈ మేరకు లేఖను విడుదల చేసింది. మూడు రాష్ట్రాల ప్రభుత్వాలు, డీజీపీలు దీనిపై కీలక నిర్ణయం తీసుకుంటే కచ్చితంగా ఆయుధాలు వదిలేస్తామని మావోయిస్టు పార్టీ చెప్పింది. దీంతో ఈ లేఖపై మూడు రాష్ట్రాల ప్రభుత్వాలు ఎలాంటి నిర్ణయం తీసుకోబోతున్నాయో చూడాల్సి ఉంది..

## కేతిరెడ్డిపల్లీ గ్రామంలో ఇందిరమ్మ ఇండ్లు ప్రారంభించిన భీమ్ భరత్ గారు

చేవెళ్ళ నియోజక వర్గం: నేటి శుభోదయ వికారాబాద్ (24నవంబర్): మొయినాబాద్ మండలం కేతిరెడ్డిపల్లీ గ్రామంలో తెలంగాణ ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపడుతున్న ఇందిరమ్మ ఇండ్ల పథకాన్ని లబ్ధి దారులకు చేవెళ్ళ నియోజక వర్గం కాంగ్రెస్ పార్టీ ఇంచార్జీ పామేన భీమ్ భరత్ గారు నియామక పత్రం ఇచ్చి ప్రారంభించారు. ఈ స్కీమ్ ద్వారా అర్హులైన పేదలందరికీ సొంత ఇల్లు కట్టుకునేందుకు రూ. 5 లక్షలు ఆర్థిక సాయం అందిస్తామన్నారు వచ్చే ఆర్థిక సంవత్సరానికి గానూ ఒక్కో నియోజకవర్గానికి 3,500 ఇండ్లను కేటాయించింది. సొంత జాగా ఉన్నవారికే ఇండ్లను కేటాయిస్తోంది ప్రభుత్వం. వచ్చే విడత నుంచి ఇంటి స్థలం లేని వారికి ప్లాట్ మంజూరు చేసి రూ. 5 లక్షలతో ఇల్లు నిర్మించనుంది అని తెలియజేశారు ... మరియు ఎస్టీ, ఎస్టీ వర్గాలకు చెందిన వారికి అదనంగా రూ. లక్ష సాయం అందించనున్నట్లు తెలిపారు. అంటే బీసీ, మైనార్టీ వర్గాలకు ఇంటి నిర్మాణం కోసం రూ. 5 లక్షలు సాయంగా అందిస్తుంటే, ఎస్సీ, ఎస్టీలకు మాత్రం రూ. 6 లక్షలు సాయం అందించనున్నట్లు తెలిపారు. బడుగు, బలహీన వర్గాలకు అండగా నిలిచేందుకే ఈ నిర్ణయం తీసుకున్నట్లు తెలిపారు. కాంగ్రెస్ ఎన్నికల హామీల్లోనూ ఈ వాగ్దానం చేసింది. ఇందిరమ్మ ఇండ్ల స్కీమ్ ద్వారా ఇల్లు కట్టుకునేందుకు ఎస్టీ, ఎస్టీలకు రూ. 6 లక్షలు, ఇతరులకు రూ. 5 లక్షలు సాయంగా అందిస్తామన్నారు ఇప్పుడు అందుకు అనుగుణంగానే హామీని అమలు చేస్తోంది అని కొనియాడారు .. ఇందిరమ్మ ఇండ్ల పట్టాలను మహిళల పేరు మీదే అందించనున్నట్లు ప్రభుత్వం స్పష్టం చేసింది. మహిళలు సంతోషంగా ఉంటే రాష్ట్రం బాగున్నట్లే అని పేర్కొంది. అందుకే ఇందిరమ్మ ఇళ్ల పట్టాలను మహిళ పేరు మీద మంజూరు చేయనున్నట్లు తెలిపారు... ఈ కార్యక్రమంలో వీరితో పాటుగా పాల్గొన్న , మొయినాబాద్ మండలం అధ్యక్షులు మానయ్య గారు, మాజీ మార్కెట్ కమిటీ చైర్మన్ కృష్ణ రెడ్డి గారు , చేవెళ్ళ యూత్ కాంగ్రెస్ వైస్ ప్రెసిడెంట్ నరసింహా రెడ్డి గారు , మాజీ ఎంపీటీసీ లు కేబుల్ రాజు గారు, గణేష్ గౌడ్ గారు , విఠల్ యాదవ్ గారు, చిలుకూరు రాజు గారు, ఎక్స్ ఆర్మీ కుమార్ గారు , ఆయా గ్రామాల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు. గ్రామ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు జంగిటి మహేందర్ గూటికే రమేష్ రెడ్డిమోనియాదయ్య,అంతమొల్ల, రాములు ,అనిమోని కృష్ణ,నడిమింటి బుచ్చిరెడ్డి, అంకారమోని భాను , కమ్మరి వెంకటయ్య , అనేమోని, మల్లేష్ ,దారెడ్డి నర్సింహారెడ్డి అంతమొల్ల సుధాకర్ ,ఎండి సయీద్ , ఎండీ మజీద్ ,ఎండి షబ్బీర్ ,,ఎండి అజస్ ,పల్లె రవి అంతమొల్ల సందీప్ ,జంగిటి వంశీ ,కుమ్మరికుంట్ల భిక్షపతి కుమ్మరికుంట్ల సత్తయ్య ఇందిరమ్మ కమిటీ సభ్యులు జంగిటి మహేందర్ దారెడ్డి నర్సింహారెడ్డి కమిటీ సభ్యులు గ్రామ ప్రజలు సీనియర్ నాయకులు కార్యకర్తలు అభిమానులు తదితరులు పాల్గొన్నారు......







## రైతు, కార్మిక వ్యతిరేక చట్టాలు రద్దు చేయాలి

### తేమ శాతం నిబంధనలు సడలించి సిసిఐ పత్తి కొనుగోలు చేయాలి

### రైతు సంఘం ఖమ్మం జిల్లా కార్యదర్శి బొంతు రాంబాబు



వైరా, నేటి శుభోదయ ::: నరేంద్ర మోడీ నాయకత్వం లోని కేంద్ర ప్రభుత్వం తీసుకొచ్చిన రైతు కార్మిక వ్యతిరేక చట్టాలు అమలును వ్యతిరేకిస్తూ సోమవారం వైరా లో సంయుక్త కిసాన్ మోర్చ కార్మిక సంఘాల సమన్వయ కమిటీ ఆధ్వర్యంలో నిరసన ప్రదర్శన నిర్వహించారు. ఈ కార్యక్రమాన్ని ఉద్దేశించి రైతు సంఘం జిల్లా కార్యదర్శి బొంతు రాంబాబు మాట్లాడుతూ కేంద్రంలోని బిజెపి ప్రభుత్వం రైతులకు గిట్టుబాటు ధర కల్పించడంలో వైఫల్యం చెందిందని అన్నారు. అమెరికా నుంచి 40 లక్షల బెళ్ళు పత్తి దిగుమతి సుంకం లేకుండా దిగుమతి చేసుకుంటు పత్తి కొనుగోలు అనేక నిబంధనలు విధించింది అని అన్నారు. కాటన్ కార్పొరేషన్ ఆఫ్ ఇండియా సిసిఐ తేమశాతం నిబంధనలు సడలించి పత్తి కొనుగోలు చేయాలి అని డిమాండ్ చేశారు. వంద సంవత్సరాల నుండి కార్మిక వర్గం పోరాటం చేసి సాధించుకున్న కార్మిక చట్టాలను రద్దు చేసి నాలుగు లేబర్ కోడ్స్ అమలు చేయడం దుర్మార్గపు ఆలోచన అని అన్నారు. కార్మికుల హక్కులను హరిస్తూ కార్పొరేట్ కంపెనీలకు ఊడిగం చేస్తూ సాధారణ ప్రజల యొక్క ఆర్థిక పరిస్థితులను రోజురోజుకు దిగజారుస్తూ కార్మిక వర్గానికి అండగా ఉండే కార్మిక చట్టాలను నిర్వీర్యం చేసి కార్మికులను యజమానులు దగ్గర హక్కుల కోసం బిక్షం ఎత్తు కునేలా కుట్ర చేస్తుంది అని అన్నారు. అధిక వర్షాలతో దెబ్బతిన్న పంటలకు పరిహారం అందించాల్సిన బాధ్యత కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు పై ఉందని అన్నారు. ఢిల్లీ రైతు ఉద్యమం సందర్భంగా రైతులకు కేంద్ర ప్రభుత్వం రాతపూర్వకంగా ఇచ్చిన హామీలను అమలు చేయాలని డిమాండ్ చేశారు. డాక్టర్ స్వామినాథన్ కమిషన్ సిఫార్సులు అమలు చేయాలని డిమాండ్ చేశారు. బిఆర్ టియు రాష్ట్ర నాయకులు మద్దెల రవి, రైతు కూలీ సంఘం జిల్లా నాయకులు ఎస్ కె ఖాసిం మాట్లాడుతూ కార్మిక వర్గం రైతాంగం వ్యవసాయ కూలీలు సంఘటితంగా పోరాడి తమ హక్కులు పరిరక్షించుకోవాలని పిలుపునిచ్చారు. పేద ప్రజలకు వ్యతిరేకంగా కేంద్ర ప్రభుత్వం తీసుకొస్తున్న చట్టాలను వెంటనే రద్దు చేసి కార్మిక వర్గానికి రైతాంగానికి హక్కులు కల్పించి ఆదుకోవాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో తెలంగాణ రైతు సంఘం వైరా పట్టణ కార్యదర్శి చింత నిప్పు చలపతిరావు, పైడిపల్లి సాంబశివరావు, కురుకుంట్ల శ్రీనివాసరావు,సంక్రాంతి నర్సయ్య సంక్రాంతి పురుషోత్తం, గొల్లపూడి ప్రకాశరావు,వడ్లమూడి మధు, బెజవాడ వీరభద్రం, మల్లెంపాటి ప్రసాద్,వెంపటీ రాజా,యనమద్ది రామకృష్ణ, సిఐటియు జిల్లా నాయకులు,సుంకర సుధాకర్,తోట నాగేశ్వరరావు, ఎఐటియుసి మండల కార్యదర్శి అశోక్, దొబ్బల కృష్ణ, కొండా రామకృష్ణ, చల్లా ఉపేందర్, ఎస్ కె పాషా, పాసంగులపాటి చలపతిరావు, మాడపాటి వెంకట్ ,నూకల వెంకటేశ్వరరావు, గుగులోతు బాబు, పఠాన్ ఖాసిం ఖాన్ తదితరులు పాల్గొన్నారు.




# నేడు రిజర్వేషన్ల గెజిట్లు

### జిల్లాల వారీగా సిద్ధం చేసిన అధికారులు

### కార్యాలయంలో హార్డ్ కాపీలు ఇవ్వాలని పీఆర్ఆర్డీ ఆదేశాలు

### గెజిట్ల తర్వాతే ఎన్నికల షెడ్యూల్

### స్థానిక ఎన్నికల నిర్వహణపై నేడు హైకోర్టు విచారణ

### ఎన్నికలపై సంసిద్ధతపై ఇప్పటికే ఏజీకి పంచాయతీరాజ్ నోట్

నేటి శుభోదయ :హైదరాబాద్, నవంబర్ 23: రాష్ట్ర ప్రభుత్వం ఇచ్చిన మార్గదర్శకాలకు అనుగుణంగా అధికారులు ఆదివారమే పంచాయతీ రిజర్వేషన్లను ఖరారు చేశారు. ఆర్డీవోలు, ఎంపీడీవోల ఆధ్వర్యంలో గ్రామ పంచాయతీ సర్పంచ్, వార్డు స్థానాల రిజర్వేషన్లను నిర్ణయించారు. ఈ మేరకు ఆయా రిజర్వేషన్ల జాబితాలను సిద్ధం చేస్తున్నారు. ఈ ప్రక్రియ ముగిశాక రిజర్వేషన్ల గెజిట్లను జిల్లాల వారీగా అధికారులు అందజేయనున్నారు. వాస్తవంగా ఆదివారం మధ్యాహ్నమే అనేక జిల్లాల్లో మండలాల వారీగా సర్పంచ్, వార్డు స్థానాలవారీ రిజర్వేషన్ల వివరాలు వాట్సాప్ గ్రూపుల్లో చక్కర్లు కొట్టాయి. ఆదివారం రాత్రి వరకు గెజిట్లను కూడా అధికారులు ముద్రించి సిద్ధంగా పెట్టుకున్నట్టు సమాచారం. సోమవారంలోగా రిజర్వేషన్ల గెజిట్లు జిల్లాలవారీగా తమకు అందజేయాలని పంచాయతీరాజ్ గ్రామీణాభివృద్ధి శాఖ డైరెక్టర్ కార్యాలయం నుంచి ఆదేశాలు వెళ్లాయి. అందుకు అనుగుణంగా కలెక్టర్లు సిద్ధంగా ఉన్నట్టు తెలిసింది.

### నేడు ఎస్ఈసీకి రిజర్వేషన్ల గెజిట్లు

హైదరాబాద్, మేడ్చల్-మల్కాజిగిరి జిల్లాలు మినహా ఇతర 31 జిల్లాల అధికారులు జిల్లాల వారీగా పంచాయతీ రిజర్వేషన్ల గెజిట్ కాపీలను సోమవారం ఉదయం 10 గంటల వరకు నేరుగా హైదరాబాద్‌లోని పీఆర్ఆర్డీ కార్యాలయంలో అందజేయాలని ఇప్పటికే ఆదేశించారు. దూరప్రాంత జిల్లాల నుంచి అధికారులు రావాల్సి ఉన్నందున 31 జిల్లాల గెజిట్లు అందడానికి మధ్యాహ్నం వరకు సమయం పట్టే అవకాశం ఉన్నది. రిజర్వేషన్ల గెజిట్ కాపీలను సోమవారం సాయంత్రం వరకు రాష్ట్ర ఎన్నికల సంఘానికి (ఎస్ఈసీ) పంచాయతీరాజ్ అధికారులు చేరవేస్తారని తెలుస్తున్నది. గెజిట్లు ఎస్ఈసీకి చేరగానే, ఎన్నికల షెడ్యూల్ విడుదలకు మార్గం సుగ మం అవుతుంది. రిజర్వేషన్లు, ఇతర అంశాలను పరిశీలించి ఎస్ఈసీ పంచాయతీ ఎన్నికలకు షెడ్యూల్‌ను విడుదల చేయనున్నది. ఈ షెడ్యూల్ విడుదల మంగళవారమా? బుధవారమా? అనే దానిపై స్పష్టత రావాల్సి ఉన్నది. మంగళవారం క్యాబినెట్ సమావేశం ఉన్నందున 26న షెడ్యూల్ విడుదలకే ఎక్కువ అవకాశాలు ఉన్నాయని తెలుస్తున్నది.

### నేడు హైకోర్టులో కేసు విచారణ

స్థానిక సంస్థల ఎన్నికల నిర్వహణ అంశంపై నమోదైన కేసు హైకోర్టులో సోమవారం విచారణకు రానున్నది. పంచాయతీ ఎన్నికలకు సిద్ధంగా ఉన్నామని, ఏర్పాట్లు పూర్తయ్యాయని పంచాయతీరాజ్ శాఖ అధికారులు ప్రభుత్వానికి పూర్తిస్థాయి నోట్ ఇచ్చారు. ఆ నోట్‌ను అడ్వొకేట్ జనరల్‌కు అందజేసింది. స్థానిక ఎన్నికల నిర్వహణకు ప్రభుత్వం అన్ని ఏర్పాట్లు చేసిందని విచారణ సందర్భంగా ఏజీ హైకోర్టుకు వెల్లడిస్తారని సమాచారం. కోర్టు ఆదేశం మేరకు 50 శాతం రిజర్వేషను దాటకుండా జీవో 46ను ఇచ్చినట్టు ఏజీ వివరణ ఇచ్చే అవకాశం ఉన్నది. ఈ క్రమంలో కోర్టు నుంచి ఎలాంటి అడ్డంకులు ఉండబోవని తెలుస్తున్నది. జీవో 46ను హైకోర్టులో ఎవరూ సవాల్ చేయలేదని తెలిసింది.

### పొరపాట్లు చేయొద్దు: డైరెక్టర్

జీవో 46 మార్గదర్శకాలకు అనుగుణంగా గ్రామ సర్పంచ్, వార్డులవారీ రిజర్వేషన్ల ప్రక్రియ పకడ్బందీగా నిర్వహించాలని ఇప్పటికే అధికారులకు ఆదేశాలిచ్చినట్టు పీఆర్ఆర్డీ డైరెక్టర్ సృజన తెలిపారు. గతంలో మాదిరిగా తప్పులు, అక్షర దోషాలు ఉండొద్దని, గెజిట్ ముద్రించడానికి ముందే ఒకటికి రెండుసార్లు సరిచూసుకోవాలని సంబంధిత అధికారులకు సూచించినట్టు పేర్కొన్నారు. ఈ జీవో కోర్టులో నిలువబోదని హెచ్చరించారు.

## సర్దార్ వల్లభాయ్ పటేల్ గారి 150వ జయంతి సందర్భంగా, కేంద్ర ప్రభుత్వ మేరా యువ భారత్ ఆధ్వర్యంలో డిస్ట్రిక్ట్ లెవల్ యూనిటీ మార్చ్ (పాదయాత్ర) 24 నవంబర్ 2025 న నిర్వహించబడుతుంది




నేటి శుభోదయ ప్రతినిధి వికారాబాద్ ( 24 నవంబర్): సర్దార్ వల్లభాయ్ పటేల్ గారి 150వ జయంతి సందర్భంగా, కేంద్ర ప్రభుత్వ మేరా యువ భారత్ ఆధ్వర్యంలో డిస్ట్రిక్ట్ లెవల్ యూనిటీ మార్చ్ (పాదయాత్ర) 24 నవంబర్ 2025 న నిర్వహించబడుతుంది.

ముఖ్య అతిథి:

శ్రీ కొండ విశ్వేశ్వర్ రెడ్డి గారు చేవెళ్ల పార్లమెంట్ సభ్యులు.

మార్చ్ ప్రారంభ సమయం: ఉదయం 9:30 గంటలకు

ప్రారంభ స్థలం: బ్లాక్ గ్రౌండ్ మైదానం వికారాబాద్ జిల్లా.

ముగింపు స్థలం: వికారాబాద్ పట్టణం లో ర్యాలీ అనంతరం. ముగింపు బ్లాక్ గ్రౌండ్ వికారాబాద్.

ఈ కార్యక్రమంలో కార్యకర్తలు, యువత మరియు ప్రజలందరూ అధిక సంఖ్యలో పాల్గొని యూనిటీ మార్చ్ ను విజయవంతం చేసి దేశ సమైక్యత భావాన్ని పెంపొందించాలని మనవి చేస్తున్నాము. ఇట్లు ఐజయ్య మేరా యువ భారత్ కేంద్ర. జిల్లా యువజనాధికారి వికారాబాద్ జిల్లా.

## కడియం, దానం .. ఎంత కాలం పొడిగిస్తారు?



నేటి శుభోదయ ప్రతినిధి (24నవంబర్) : స్పీకర్ ఇచ్చిన నోటీసులకు సమాధానం ఇచ్చేందుకు దానం నాగేందర్, కడియం శ్రీహరి తొందరపడాలనుకోవడం లేదు. మరింత గడువు కావాలని వారు వేర్వేరుగా స్పీకర్ ను కోరుతూ లేఖలు పంపారు. స్పీకర్ ఇచ్చిన నోటీసులకు ఈ సమాధానం ఇచ్చారు. ఎంత గడువు అన్నది బహుశా వారికి కూడా తెలిసి ఉండదు. మిగతా ఎనిమిది మంది విషయంలో కాంగ్రెస్ పార్టీకి ఓ స్పష్టత ఉంది. స్పీకర్‌కూ ఉంది. అందరి పై బీఆర్ఎస్ దాఖలు చేసిన అనర్హతా పిటిషన్లను తిరస్కరిస్తారు. కానీ వీరిద్దరిపై మాత్రం తిరస్కరించలేరు. అందుకే వారితో కలపకుండా.. వీరిద్దరి విషయంలో వ్యూహం పాటిస్తున్నారు. కడియం శ్రీహరి కుమార్తె ఎంపీ కాంగ్రెస్ తరపున పోటీ చేసి గెలిచారు. కానీ కడియం శ్రీహరి తాను కూడా. పార్టీ మారలేదని చెప్పుకోవడానికి చాన్స్ ఉంది.కానీ అలా చేయడానికి ఆయన సిద్ధంగా లేరు. తాను కాంగ్రెస్ పార్టీలో చేరాననే చెబుతున్నారు. ఉపఎన్నికలకూ సిద్ధమేనని.. ఉపఎన్నికలు వస్తే తానే పోటీ చేస్తానంటున్నారు. కానీ తాను పార్టీ మారిపోయానని మాత్రం స్పీకర్ కు చెప్పడం లేదు. రేవంత్ వ్యూహం ప్రకారం అయన సమాధానం ఇవ్వనున్నారు. ఇక దానం నాగేందర్ విషయంలోనూ అంతే. ఆయన సమయం అడుగుతున్నారు కానీ.. తాను పార్టీ మారలేదని చెప్పలేకపోతున్నారు. చెప్పలేరు కూడా. ఎందుకంటే ఆయన కాంగ్రెస్ తరపున ఎంపీగా పోటీ చేసి ఓడిపోయిన రికార్డు ఉంది. స్పీకర్ కూడా పదిమందిలో ఎనిమిది మంది నిర్ణయాలు తీసుకుని వీరిద్దరి విషయం మాత్రం పెండింగ్ పెట్టే అవకాశం ఉంది. స్పీకర్ పై తీవ్ర వ్యాఖ్యలు చేసిన చీఫ్ జస్టిస్ గవాయ్ పదవి విరమణ చేస్తున్నారు. నాలుగు వారాల తర్వాత ఈ పిటిషన్లపై విచారణ కొత్త చీఫ్ జస్టిస్ బెంచ్ వద్దకు వెళ్తుంది. అప్పుడు ఎలా స్పందిస్తారన్నదానిపై స్పీకర్ ప్రసాద్ కుమార్ తదుపరి వ్యూహం పాటించే అవకాశం ఉంది.

## సర్దార్ వల్లభాయి పటేల్ గారి 150వ జయంతి సందర్భంగా నిర్వహించిన

### యూనిటీ మార్చ్ బ్లాక్ గ్రౌండ్ కార్యక్రమం



నేటి శుభోదయ ప్రతినిధి వికారాబాద్ (24 నవంబర్): సర్దార్ వల్లభాయి పటేల్ గారి 150వ జయంతి సందర్భంగా నిర్వహించిన యూనిటీ మార్చ్ బ్లాక్ గ్రౌండ్ కార్యక్రమానికి పాఠశాల విద్యార్థులను భారీ సంఖ్యలో హాజరయ్యేలా చేశారు. అయితే పిల్లల కోసం కనీస ఏర్పాట్లు కూడా చేయకపోవడం బాధాకరం. మండే ఎండలో చిన్నారులు చెప్పులపైనే కూర్చోవాల్సి వచ్చింది. కూర్చోవడానికి కార్పెట్లు, నీటి సదుపాయం వంటి ప్రాథమిక వసతులు కూడా లేకపోవడం నిర్వాహకుల నిర్లక్ష్యాన్ని స్పష్టంగా చూపిస్తోంది. పిల్లల ఆరోగ్యం, భద్రతను పరిగణనలోకి తీసుకుని ఇలాంటి కార్యక్రమాల్లో ముందస్తుగా సరైన ఏర్పాట్లు చేయాలని ప్రజల తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేశారు

## మెగా రికార్డ్స్ వారి డాక్టర్ అబ్దుల్ కలాం ఎక్సలెన్సీ అవార్డ్స్



నేటి శుభోదయ ప్రతినిధి హైదరాబాద్: హైదరాబాద్ కూకట్పల్లిలో భారత వికాస్ పరిషత్ నందు వివిధ రంగాల్లో ప్రతిభ కనపరిచిన వారిని గుర్తించి డాక్టర్ అబ్దుల్ కలాం ఎక్సలెన్సీ అవార్డ్స్ ను ముఖ్యఅతిథి సముద్రాల వేణుగోపాలచారి, సభాధ్యక్షులు చిల్లా రాజశేఖర్ రెడ్డి చేతుల మీదుగా అందజేశారు . ఈ కార్యక్రమంలో అతిథులుగా సినీ ప్రొడ్యూసర్ మూసా ఆలీ ఖాన్, అసిస్టెంట్ ఇంజనీర్ శ్రీనివాస్, విద్యుత్ శాఖ నరహరి రిటైర్డ్ డిఆర్డిఓ ఉద్యోగి, అనురాధ ప్రభుత్వ ఉపాధ్యాయురాలు, పొలిటికల్ కార్టూనిస్ట్ నారు, పాల్గొన్నారు. అవార్డు గ్రహీతలుగా సిహెచ్ శ్రీనివాస్ శర్మ, నాయుడు గోపాలకృష్ణ, బండారి గణేష్, రాజిరెడ్డి బొమ్మనపల్లి, బండి రాములు, సత్య ఆర్ట్స్ అకాడమీ రోజా అక్షయ్ కుమారి, ఓంకల శివలీల, కేత హరిప్రియ, నాట్య సంధ్య అకాడమీ శ్రీమతి సంధ్యా కార్తీక్, అనురాధ, ద్రైదా పద్మారెడ్డి, తూముల శ్రీనివాస్,






నరహరి, ఎస్.కె మాజిద్, కాసుల పద్మావతి ఉన్నారు. ఈ కార్యక్రమంలో ముఖ్య అతిథి వేణుగోపాల్ చారి మాట్లాడుతూ డాక్టర్ అబ్దుల్ కలాం చిన్ననాటి నుండి చాలా కష్టపడి చదువుకొని చాలా గొప్ప పేరు తెచ్చుకొని దేశానికి ఆదర్శం గా నిలిచారని, నేటి సమాజంలో సోషల్ మీడియా ప్రసార మాధ్యమాలను సరియైన పద్ధతిలో మంచి పనులకు మాత్రమే ఉపయోగించుకోవాలని, అదే అబ్దుల్ కలాం చేసి ఉన్నతం గా నిలిచారు అని గుర్తు చేశారు, సభాధ్యక్షులు చిల్లా రాజశేఖర్ రెడ్డి మాట్లాడుతూ దేశం గర్వించదగ్గ ఉన్నతమైన వ్యక్తి డాక్టర్ అబ్దుల్ కలాం అవార్డు అందుకోవటం గొప్ప విషయం అంటూ అవార్డు అందుకున్న వారికి శుభాకాంక్షలు తెలియజేశారు డాక్టర్ మూసా అలీ ఖాన్ మాట్లాడుతూ మెగా రికార్డ్స్ వారు వివిధ రంగాల్లో ప్రతిభ కలిగిన వారిని గుర్తించి ప్రతిభా పురస్కారం ఇవ్వటం మంచి విషయం అంటూ అభినందించారు .. ఈ కార్యక్రమంలో సంధ్య కూచిపూడి అకాడమీ నుంచి కూచిపూడి నృత్య ప్రదర్శన, బండి రాములు యోగ విన్యాసాలు , ప్రేక్షకులను అలరించాయి



# స్వాతంత్ర్య సమరయోధుల త్యాగాలకు ప్రతీక వందేమాతరం

### వందేమాతరం స్ఫూర్తిని ప్రతి గడపకూ తీసుకెళ్లాలి
### బీజేపీ జిల్లా అధ్యక్షులు నెల్లూరి కోటేశ్వరరావు
### దేశభక్తిని రగిలించేలా మార్మోగిన విద్యార్థుల నినాదాలు
### ఖమ్మంలో ఘనంగా వందేమాతరం 150వ వార్షికోత్సవ వేడుకలు



ఖమ్మం, నేటి శుభోదయ ::: వందేమాతరం అనేది కేవలం ఒక గీతం కాదని, బ్రిటిష్ సామ్రాజ్య వెన్నులో వణుకు పుట్టించి, స్వాతంత్ర్య పోరాటంలో భారతీయులందరినీ ఏకం చేసిన ఒక విప్లవ అస్త్రమని బీజేపీ జిల్లా అధ్యక్షులు నెల్లూరి కోటేశ్వరరావు అభివర్ణించారు.



సోమవారం ఖమ్మం నగరం పాత బస్టాండ్ దగ్గర వందేమాతరం గీతం 150వ వార్షికోత్సవ వేడుకలు ఎంతో ఘనంగా జరిగాయి. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరైన నెల్లూరి కోటేశ్వరరావు మాట్లాడుతూ, విద్యార్థుల్లో, యువతలో దేశభక్తిని పెంపొందించాల్సిన ఆవశ్యకతను నొక్కి చెప్పారు. ఆనాడు స్వాతంత్ర్య సమరయోధులు ఈ గీతాన్ని ఆలపిస్తూనే ఉరికంభాలను సైతం చిరునవ్వుతో ఎక్కారని గుర్తుచేశారు. భారతదేశం మన మాతృభూమి అని, ఈ గడ్డపై సర్వాధికారాలు మనవేనని ఆయన ఉద్వేగంగా ప్రసంగించారు. పరాయి పాలనను తరిమికొట్టి, స్వరాజ్యాన్ని సాధించే క్రమంలో వందేమాతరం గీతం జాతి మొత్తాన్ని ఏకం చేసిందని తెలిపారు. నేటి విద్యార్థులు రేపటి పౌరులుగా ఎదిగి, నాటి త్యాగధనుల ఆశయాలను ముందుకు తీసుకెళ్లాలని కోరారు. ప్రతి ఒక్కరు దేశం పట్ల భక్తి భావాన్ని కలిగి ఉండాలని, వందేమాతరం స్ఫూర్తిని ప్రతి గడపకూ తీసుకెళ్లాలని పిలుపునిచ్చారు. వందేమాతరం కన్వీనర్, బిజెపి జిల్లా ప్రధాన కార్యదర్శి నల్లగట్టు ప్రవీణ్ కుమార్ మాట్లాడుతూ ఈరోజు మనం జరుపుకుంటున్న వందేమాతరం 150వ వార్షికోత్సవం మన జాతి గౌరవానికి ప్రతీక. ఈ గీతం పుట్టినప్పటి నుంచి దేశవ్యాప్తంగా జనజాగరణకు మార్గం వేయడమే కాకుండా, ప్రతి భారతీయుని హృదయంలో జాతి భావనను నాటిందని చెప్పారు. మన దేశం ముందుకు వెళ్లాలంటే పిల్లల్లో, యువతలో మంచి ఆలోచనలు రావడంతో పాటుగా దేశం కోసం పని చేయాలి అనే బావన చిన్నప్పటి నుంచే రావాలన్నారు.పుస్తకాలలో మాత్రమే కాకుండా, నిజజీవితంలో కూడా దేశానికి ఉపయోగపడేలా ఎదగాలని విద్యార్థులకు పిలుపునిచ్చారు. రిక్కా బజార్ స్కూల్ ప్రిన్సిపాల్, ఉపాధ్యాయులు, పెద్ద ఎత్తున విద్యార్థులు చేతిలో జాతీయ జెండాలు పట్టుకొని చేసిన నినాదాలతో ఆ ప్రాంతమంతా దేశభక్తితో మార్మోగింది. ఈ కార్యక్రమం లో దొంతు జ్వాల నరసింహారావు, జిల్లా ఉపాధ్యక్షులు వీరవల్లి రాజేష్, జిల్లా కార్యదర్శి మమ్మీ అనిత, జిల్లా ట్రెజరర్ కొణతం లక్ష్మీనారాయణ, జిల్లా ఐటీ ఇంచార్జ్ బోయిన్పల్లి సురేష్, జిల్లా సోషల్ మీడియా కన్వీనర్ కందుల శ్రీకృష్ణ, సీనియర్ నాయకులు గెంటేల విద్యాసాగర్, వక్కలంక సుబ్రహ్మణ్యం, దొడ్డా అరుణ, మంద సరస్వతి, మారుతినేని వీరభద్ర ప్రసాద్, బోయినపల్లి చంద్రశేఖర్, శ్రీరామనేని మనీ, రేఖ సత్యనారాయణ, మండలాధ్యక్షులు గడిల నరేష్, ధనియాకుల వెంకటనారాయణ, వాకదాని రామకృష్ణ, గుత్తా వంశీ. పాలెపు రాము, కంపసాటి అంజయ్య, మృత్యుంజయరావు, దాసు, రమ తదితరులు పాల్గొన్నారు.

# రౌడీషీటర్లు అలా చేస్తే కఠిన చర్యలు..

## సీపీ సజ్జనార్ వార్నింగ్



నేటి శుభోదయ ప్రతినిధి (24నవంబర్): నగరంలో రాత్రివేళల్లో పోలీసింగ్‌ను మరింత బలోపేతం చేస్తున్నామని హైదరాబాద్ సీపీ సజ్జనార్ వ్యాఖ్యానించారు. క్షేత్రస్థాయిలో పోలీసు సిబ్బంది ఎలా స్పందిస్తున్నారనే విషయాన్ని తాను ప్రత్యక్షంగా పరిశీలించేందుకు ఆకస్మిక పర్యటనలు చేస్తున్నానని పేర్కొన్నారు. పీపుల్ వెల్ఫేర్ పోలీసింగ్‌లో భాగంగా చేపడుతున్న ఈ పర్యటనలు పోలీసు సిబ్బంది బాధ్యతా భావాన్ని పెంపొందించడమే కాకుండా, మెరుగైన సేవలు అందించేందుకు కృషి చేస్తాయని చెప్పుకొచ్చారు సీపీ సజ్జనార్. నిన్న(ఆదివారం) అర్ధరాత్రి సౌత్ వెస్ట్ జోన్‌లో సీపీ సజ్జనార్ ఆకస్మిక పర్యటన చేశారు. రాత్రి 12:00 గంటల నుంచి 3:00 గంటల వరకు లంగర్‌హౌస్, టోలిచౌకి పోలీస్ స్టేషన్ల పరిధిలోని రహదారులు, కీలక ప్రాంతాలు, సున్నితమైన పాయింట్లను ప్రత్యక్షంగా పరిశీలించారు. సైరన్, ఎలాంటి ఆర్భాటం లేకుండా ఆ వాహనంలోనే లంగర్ హౌజ్ పీఎస్ పరిధిలోని ఎండీ లైన్స్, ఆశాంనగర్, డిఫెన్స్ కాలనీల్లోని రౌడీ షీటర్ల ఇళ్లకు నేరుగా వెళ్లారు. ఇంట్లోనే ఉన్న రౌడీ షీటర్లను నిద్రలేపి%ౌ% వారి నేర చరిత్ర, ప్రస్తుత జీవనశైలి, ఉపాధి పరిస్థితులు, సామాజిక వ్యవహార ధోరణులపై ఆరా తీశారు. మళ్లీ నేరాల వైపు అడుగులు వేస్తే కఠిన చర్యలు తప్పవని హెచ్చరించారు. నేర ప్రవృత్తి వీడి సన్మార్గంలోకి రావాలని హితవు పలికారు సీపీ సజ్జనార్. అలాగే, టోలిచౌకి పరిధిలో రాత్రిపూట తెరిచి ఉన్న హోటళ్లు, దుకాణాలు, ఇతర వ్యాపార సంస్థల్లోకి వెళ్లారు. తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వ నిబంధనలకు విరుద్ధంగా రాత్రివేళల్లో షాపులు తెరిస్తే కఠిన చర్యలు తీసుకుంటామని వ్యాపారులకు హెచ్చరికలు జారీ చేశారు. పెట్రోలింగ్ సిబ్బంది ఎంతమేర అప్రమత్తంగా ఉన్నారు, రాత్రి వేళల్లో ప్రజల భద్రత కోసం ఎలాంటి చర్యలు చేపడుతున్నారనే అంశాలపై క్షేత్రస్థాయిలో నేరుగా ఆరా తీశారు. విధుల్లో ఉన్న కానిస్టేబుళ్లు, అధికారులను స్వయంగా కలుసుకుని, గస్తీ పాయింట్లు, తదితర సమస్యల పరిష్కారంపై వివరాలు తెలుసుకున్నారు సీపీ సజ్జనార్. అనంతరం.. టోలిచౌకి పోలీస్ స్టేషన్‌ను సందర్శించి.. స్టేషన్ జనరల్ డైరీ, నిన్న రాత్రి చేసిన ఎంట్రీలు, డ్యూటీలోని సిబ్బంది హాజరు వివరాలు, వారికి అప్పగించిన బాధ్యతలను సమగ్రంగా పరిశీలించారు. ఈ సందర్భంగా సీపీ సజ్జనార్ మాట్లాడారు. విజిబుల్ పోలీసింగ్‌కు అత్యంత ప్రాధాన్యం ఇవ్వాలని సిబ్బందికి సూచించారు. నగరంలో నేరాలపై కఠినమైన పర్యవేక్షణ కొనసాగుతోందని స్పష్టం చేశారు. హైదరాబాద్ నగర భద్రత కోసం పోలీసులు ఎల్లప్పుడూ అప్రమత్తంగా ఉండాలని దిశానిర్దేశం చేశారు. ప్రజా సమస్యలను పరిష్కరించడానికి త్వరితగతిన స్పందించే విధంగా పోలీసు బృందాలు సిద్ధంగా ఉండాలని సీపీ సజ్జనార్ ఆదేశాలు జారీ చేశారు..

# మహిళల ఆర్థిక స్థిరత్వమే ప్రభుత్వ లక్ష్యం....

### ఎక్లాస్ పూర్ గ్రామంలో రైతు వేదిక వద్ద ఉచిత కుట్టు శిక్షణ కేంద్రం ప్రారంభం
### 21 కుట్టు శిక్షణ కేంద్రం లు
### మహిళలకు ఆదాయ మార్గాలు పెరగాలి
### ఐటి పరిశ్రమలు శాసభసభ వ్యవహారాల శాఖ మంత్రి శ్రీధర్ బాబు



మంథని, నవంబర్-24, నేటిశుభోదయ : మహిళలు ఆర్థిక స్థిరత్వం సాధించడమే లక్ష్యంగా ప్రజా ప్రభుత్వం ప్రత్యేక కార్యక్రమాలు అమలు చేస్తుందని రాష్ట్ర ఐటి, పరిశ్రమలు, శాసన సభ వ్యవహారాల శాఖ మంత్రి డి.శ్రీధర్ బాబు అన్నారు. సోమవారం మంత్రి డి.శ్రీధర్ బాబు మంథని మండలం ఎక్లాస్ పూర్ గ్రామంలో రైతు వేదిక వద్ద ఉచిత కుట్టు శిక్షణ కేంద్రాన్ని జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష తో కలిసి ప్రారంభించారు. ఈ సందర్భంగా మంత్రి శ్రీధర్ బాబు మాట్లాడుతూ, వయట్రిస్ సౌజన్యంతో 850 కుట్టు మిషన్లతో మంథని ప్రాంతంలో డిఆర్డిఏ ఆధ్వర్యంలో 21 ఉచిత కుట్టు శిక్షణ కేంద్రాలు ప్రారంభించడం






సంతోషంగా ఉందని అన్నారు. మహిళలకు ఆదాయం మార్గాలు పెరగాలి, వారి కుటుంబాలు ఆర్థికంగా పటిష్టం కావాలనే ఉద్దేశంతో ప్రభుత్వం ఇందిరా మహిళా శక్తి కార్యక్రమాన్ని ప్రారంభించిందని అన్నారు. ఇందిరా మహిళా శక్తి కార్యక్రమంలో భాగంగా మహిళలచే కుట్టు మిషన్ కేంద్రాలు, మొబైల్ క్యాంటీన్, ఆర్టిసి అద్దె బస్సుల ఏర్పాటు, సోలార్ విద్యుత్ ప్లాంట్, పెట్రోల్ బంక్ ఏర్పాటు వంటి వివిధ వ్యాపార యూనిట్ల స్థాపనకు కృషి చేస్తున్నామని అన్నారు. కుట్టు మిషన్ కేంద్రం ద్వారా మహిళలకు ఉపాధి లభిస్తుందని, ప్రభుత్వ పాఠశాలల్లోనే విద్యార్థులకు ఏకరూప దుస్తుల పంపిణీ మహిళా సంఘాలకు ప్రభుత్వం అప్పగించిందని మంత్రి తెలిపారు. మహిళలకు ఉపాధి కల్పించాలని ప్రయత్నంతో మంథని లో ప్రత్యేక కార్యక్రమాలు చేపట్టామని తెలిపారు. మహిళ సోదరీమణులు వ్యాపార విస్తరణలో ఎటువంటి కార్యాచరణ తీసుకున్న ప్రభుత్వం తరపున పూర్తి సహకారం అందిస్తామని అన్నారు. మహిళలకు ఇచ్చిన మాట ప్రకారం ఉచితంగా బస్సు ప్రయాణం కల్పించామని, ఉచిత బస్సు ప్రయాణం ద్వారా అనేక మంది మహిళలు లబ్ధి పొందుతున్నారని, ప్రయాణాలు చేస్తూ వాణిజ్య వ్యాపార రంగాలలో ఎదిగేందుకు ఈ పథకాన్ని వినియోగించుకుంటున్నారని మంత్రి తెలిపారు. మహిళలు ఆర్థికంగా ఎదిగేందుకు పక్కా ప్రణాళికలతో ప్రభుత్వం అమలు చేస్తున్న ఇందిరా మహిళా శక్తి కార్యక్రమాన్ని సద్వినియోగం చేసుకోవాలని ఆయన సూచించారు. అనంతరం మంత్రి శ్రీధర్ బాబు మంథని కమ్యూనిటీ హెల్త్ సెంటర్ నందు 12 లక్షలతో స్కానింగ్ మిషన్, ఒక లక్షల 80 వేల రూపాయలతో ఏర్పాటుచేసిన ఆర్.ఓ వాటర్ ప్లాంట్, లక్ష రూపాయలతో ఏర్పాటుచేసిన ఔట్ పేషెంట్ రూమ్, 5 లక్షల రూపాయలతో నిర్మించిన పేషెంట్ వెయిటింగ్ హాల్, లక్ష రూపాయలతో కొనుగోలు చేసిన పిల్లల వార్మర్స్, 12 లక్షల రూపాయలతో కొత్త ట్రాన్స్ఫార్మర్లు, ఓపీ రిజిస్ట్రేషన్ కౌంటర్, సీసీ కెమెరాలు పనులను ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో మంథని ఆర్డీఓ సురేష్, మున్సిపల్ కమిషనర్ మనోహర్, తహసీల్దార్ కుమార స్వామి, డి సి హెచ్ ఎస్ డాక్టర్ శ్రీధర్, మెడికల్ ఆఫీసర్ డాక్టర్ రాజశేఖర్, సంబంధిత అధికారులు, ప్రజా ప్రతినిధులు,సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## నేడు కొడంగల్‌లో సీఎం రేవంత్ రెడ్డి పర్యటన



నేటి శుభోదయ ప్రతినిధి వికారాబాద్ : తెలంగాణ : సీఎం రేవంత్ రెడ్డి నేడు నాలుగు గంటలకు (సోమవారం) తన సొంత నియోజకవర్గం కొడంగల్‌లో పర్యటించనున్నారు. ప్రభుత్వ పాఠశాలల విద్యార్థులకు నాణ్యమైన భోజనం అందించేందుకు అక్షయపాత్ర ఫౌండేషన్ నిర్మించనున్న గ్రీన్ ఫీల్డ్ కిచెన్‌కు ఆయన శంకుస్థాపన చేయనున్నారు. ప్రస్తుతం కొడంగల్ నియోజకవర్గంలోని 316 ప్రభుత్వ పాఠశాలల్లో హరే కృష్ణ మూవ్మెంట్ సంస్థ బ్రేక్‌ఫాస్ట్ అందిస్తోంది. ఈ కార్యక్రమం విజయవంతం కావడంతో, మధ్యాహ్న భోజనం కూడా ఇదే విధంగా అందించాలని ప్రభుత్వం నిర్ణయించింది. ఈ మేరకు ప్రభుత్వం చర్యలు చేపడుతోంది.

## హైదరాబాద్‌కు భారీగా డ్రగ్స్.. చెక్ పెట్టిన పోలీసులు



నేటి శుభోదయ : హైదరాబాద్, నవంబర్ 24: డ్రగ్స్ విక్రయాలపై ఎస్‌ఓటీ మాదాపూర్ పోలీసులు స్పెషల్ డ్రైవ్ నిర్వహించారు. ఒకేసారి 3 పోలీస్‌స్టేషన్ల పరిధిలో ఎనిమిది మంది డ్రగ్ పెడ్లర్లు అరెస్ట్ అయ్యారు. నార్సింగి, చందానగర్ , కొల్లూర్ లిమిట్స్‌లో డ్రగ్స్ విక్రయాలు చేస్తున్న పెడ్లర్లను పోలీసులు అదుపులోకి తీసుకున్నారు. నార్సింగి పరిధిలో 4.5 గ్రాముల హెరాయిన్ విక్రయిస్తున్న ఇద్దరిని ఆరెస్ట్ చేశారు. చందానగర్ పోలీస్ స్టేషన్ పరిధి గోపినగర్ వద్ద బస్సులో డ్రగ్స్‌ను తీసుకు వస్తున్న ముఠాను పట్టుకున్నారు. పక్కా సమాచారంతో ముగ్గురిని మాదాపూర్ ఎస్‌వోటీ పోలీసులు అదుపులోకి తీసుకున్నారు. వారి వద్ద నుంచి 15 గ్రాముల %వీణహీూ%, మూడు మొబైల్ ఫోన్లను స్వాధీనం చేసుకున్నారు. ఈ ముఠా బెంగళూరు నుంచి డ్రగ్స్ సరఫరా చేస్తున్నట్లు పోలీసులు గుర్తించారు. న్యూ ఇయర్ ఈవెంట్‌ను టార్గెట్‌గా పెట్టుకొని డ్రగ్స్‌ను హైదరాబాద్‌కు తీసుకువస్తోంది ముఠా. మొత్తం ముగ్గురు సభ్యుల ముఠాను మాదాపూర్ పోలీసులు అదుపులోకి తీసుకున్నారు. చందాపూర్ పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేపట్టారు. అలాగే కొల్లూరు పోలీస్‌స్టేషన్ పరిధిలో 42 కేజీల గంజాయి స్వాధీనం చేసుకున్న పోలీసులు ఇద్దరిని అరెస్ట్ చేశారు..

## నేరాల నియంత్రణకే సీసీ కెమెరాల ఏర్పాటు



కేశంపేట ప్రతినిధి (నేటి శుభోదయ): నేరాల నియంత్రణ, ప్రజల భద్రతకు సీసీ కెమెరాలు ఉపయోగపడుతాయన్ని సీఐ నరహరి అన్నారు. సోమవారం మండల పరిధిలోని నిర్దవెల్లి గ్రామంలో దాతల సహకారంతో ఏర్పాటు చేసిన సీసీ కెమెరాలను ఆయన ప్రారంభించి మాట్లాడారు.గ్రామం లోని ప్రభుత్వ ఉన్నత పాఠశాల పూర్వ విద్యార్థి కమ్మరి రవికుమార్ సహకారంతో ఏర్పాటు చేసిన సీసీ కెమెరాలను ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ..గ్రామాల్లో నేరాలను నియంత్రించేందుకు, అసాంఘిక కార్యకలాపాలు జరగకుండా ప్రశాంతమైన వాతవరణం కల్పించడంలో సీసీ కెమెరాలు ఉపయోగపడుతాయని తెలిపారు. ప్రతీ గ్రామంలో సీసీ కెమెరాల ఏర్పాటుకు గ్రామస్తులు ప్రత్యేక చొరువ చూపాలన్నారు. ఈ కార్యక్రమంలో మార్కెట్ కమిటీ డైరెక్టర్ భాస్కర్ గౌడ్,గ్రామస్తులు శ్రీశైలం,దిద్దెల ముత్యాలు,ఖాజాపాషా,ఆకుల రామకృష్ణ,సిల్వేరు చంద్ర, మునీర్, పట్నం జంగయ్య, కావలి యాదయ్య, సునీల్, పోలీస్ సిబ్బంది అశోక్ రెడ్డి,పురుషోత్తం,ఆనంద్ కుమార్, పాఠశాల ప్రధానోపాధ్యాయుడు చంద్రశేఖర్ రెడ్డి,ఉపాధ్యాయులు కర్ణాకర్ గౌడ్,లత,నిర్మల, అరుణకుమారి, సుజన,భూదేవి తదితరులు పాల్గొన్నారు.



## ప్రజావాణి దరఖాస్తులను సత్వరమే పరిష్కరించాలి

### ఖమ్మం జిల్లా కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి

### ప్రజావాణిలో ప్రజల అర్జీలు స్వీకరించిన జిల్లా కలెక్టర్



ఖమ్మం, నేటి శుభోదయ ::: ప్రజావాణి దరఖాస్తులను సత్వరమే పరిష్కరించాలని జిల్లా కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి జిల్లా అధికారులను ఆదేశించారు. కలెక్టరేట్ సమావేశ మందిరంలో సోమవారం నిర్వహించిన ప్రజావాణి కార్యక్రమంలో జిల్లా కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి, అదనపు కలెక్టర్ పి. శ్రీనివాస రెడ్డితో కలిసి ప్రజల నుండి అర్జీలను స్వీకరించారు. రఘునాథపాలెం మండలానికి చెందిన వెంకటేశ్వర్లు తమకు 2009 లో సర్వే నెంబర్ 218 లో 75 చదరపు గజాల ప్లాట్ కేటాయించడం జరిగిందని, క్షేత్రస్థాయిలో తనకు కేటాయించిన జాగాను చూపించడం లేదని, తనకు డబుల్ బెడ్ రూమ్ ఇండ్లు కేటాయించాలని కోరుతూ దరఖాస్తు చేసుకోగా, తహసిల్దార్ కు రాస్తూ తగుచర్యలు తీసుకోవాలని కలెక్టర్ తెలిపారు. ఖమ్మం రూరల్ మండలం వెంకటగిరి, గుదిమల్ల గ్రామ ప్రజలు ఇటీవల ఏదులాపురం మున్సిపాలిటీలో తమ గ్రామాలను విలీనం చేశారని, తమ గ్రామాలలో అత్యధికంగా ప్రజలు వ్యవసాయంపై ఆధారపడి ఉంటారని, ఇక్కడ పరిశ్రమలు ఏర్పాటు చేయడం వల్ల స్థానిక ప్రజలపై దుష్పరిణామాలు ఎదురవుతున్నాయని, దానిని రద్దు చేయాలని కోరుతూ దరఖాస్తు చేసుకోగా, ఖమ్మం మున్సిపల్ కమీషనర్ కు రాస్తూ పరిశీలించి చర్యలు తీసుకోవాలని కలెక్టర్ తెలిపారు. ఎర్రుపాలెం మండలం ఎర్రుపాలెం రెవెన్యూ గ్రామానికి చెందిన బాలయ్య గ్రామంలో కేజీబీవీ ఎదురుగా గ్రామకంఠ భూమి అన్యాక్రాంతమవుతుందని దానిని కాపాడాలని కోరుతూ దరఖాస్తు చేసుకోగా, తహసిల్దార్ ఎర్రుపాలెంకు రాస్తూ తగుచర్యలు తీసుకోవాలని అన్నారు. తల్లాడ మండలం తెలగవరం గ్రామానికి చెందిన బోక్యా తులివ్వ తనకు గ్రామంలో ఉన్న 23 గుంటల భూమి డంపింగ్ యార్డ్ క్రింద పోయిన దానికి నష్టపరిహారం ఇప్పించాలని కోరుతూ దరఖాస్తు చేసుకోగా, కల్లూరు సబ్ డివిజన్ కలెక్టర్ కు రాస్తూ పరిశీలించి అవసరమైన చర్యలు తీసుకోవాలని అన్నారు. ఈ ప్రజావాణి కార్యక్రమంలో డిఆర్ఓ ఏ. పద్మశ్రీ, జెడ్పీ సీఈఓ దీక్షా రైనా, డీఆర్డిఓ సన్యాసయ్య, శిక్షణ డిప్యూటీ కలెక్టర్ యం. అపూర్వ, జిల్లా అధికారులు, కలెక్టరేట్ ఏఓ కె. శ్రీనివాసరావు, తదితరులు పాల్గొన్నారు.





## ప్రజారక్షణ దళంగా 'జనసేవాదళ్'

### విపత్తులు, ఆపద సమయాల్లో ప్రజలకు అండగా 'జనసేవాదళ్'నిలుస్తుంది

### ఎల్డిఆర్ఎఫ్, ఆర్మీ తరహాలో యువతకు శిక్షణ

### ఖమ్మం సభకు జిల్లా నుంచి 3000మంది వాలిటీర్లు కవాతులో పాల్గొంటారు

### సిపిఐ భద్రాద్రి జిల్లా కార్యదర్శి ఎస్ కె సాబీర్ పాషా

### రామవరం ఉత్సాహంగా జనసేవాదళ్ శిక్షణ ప్రారంభం





కొత్తగూడెం, నేటి శుభోదయ ::: ప్రజల రక్షణ దళంగా యువతను సిద్ధం చేసేందుకు జిల్లా వ్యాపితంగా పది కేంద్రాల్లో వాలంటీర్ శిక్షణాతరగతులు నిర్వహించి శిక్షణ ఇస్తున్నామని సిపిఐ జిల్లా కార్యదర్శి ఎస్ కె సాబీర్ పాషా అన్నారు. రామవరం సాధన క్రీడా మైదానంలో ఏర్పాటుచేసిన కొత్తగూడెం టౌన్, చుంచుపల్లి, లక్ష్మీదేవిపల్లి మండలాల స్థాయి వాలంటీర్ జనసేవాదళ్ శిక్షణా తరగతులను సోమవారం అయన ప్రారంభించారు. శిక్షణాతరగతుల ప్రారంభం సందర్భంగా ఏర్పాటు చేసిన సమావేశంలో సాబీర్ పాషా మాట్లాడుతూ సిపిఐ మాజీ జాతీయ ప్రధాన కార్యదర్శి చంద్ర రాజేశ్వరరావు ఆలోచన నుంచి పుట్టిందే 'జనసేవాదళ్'అని, విజయవాడ నగరంలో హెచ్చుమీరిన రౌడీ మూకలను అదుపు చేసి ప్రజలకు, ముఖ్యంగా మహిళలకు రక్షణ కల్పించేదుకు 'జనసేవాదళ్'కు అంకురార్పణ చేశారని, ఈ దళం రాష్ట్ర, జాతీయ స్థాయిలో విస్తరించి సేవాకార్యక్రమాల్లో పాల్గొంటోంది తెలిపారు. జనసేవాదళ్‌ను ప్రజల రక్షణకు అంకితం చేసే దళంగా మరింతగా తీర్చిదిద్దుతున్నామని తెలిపారు. ప్రజలు ఆపదలో ఉన్న సందర్భాల్లో, విపత్తుల సమయంలో ముందుండి సహాయం చేసే విధంగా యువతకు ప్రత్యేక శిక్షణ ఇస్తున్నామని చెప్పారు. ప్రతి గ్రామం, ప్రతి మండలంలో శిక్షణ పొందిన సభ్యులు ప్రజలకు అండగా నిలిచేలా సిద్ధం చేస్తున్నామని పేర్కొన్నారు. డిసెంబర్ 26న ఖమ్మంలో జరగనున్న సిపిఐ వందేళ్ల ఉత్సవాల సందర్భంగా భారీ బహిరంగ సభ, కవాతును విజయవంతం చేయడానికి భద్రాద్రి జిల్లాలోనుండి మూడు వేల మందిని జనసేవాదళ్ దళంగా తయారుచేస్తున్నామని తెలిపారు. ఈ శిక్షణలో క్రమశిక్షణ, సేవాభావం, విపత్తుల నిర్వహణ, ప్రజా భద్రత వంటి అంశాలను ముఖ్యంగా బోధిస్తున్నామని చెప్పారు. ఎల్డిఆర్ఎఫ్, మిలిటరీ, ఆర్మీ దళాల శైలిలోనే కఠినమైన శిక్షణా విధానాన్ని అమలు చేస్తున్నట్టు వెల్లడించారు. పార్టీ కార్యక్రమాలు,



బహిరంగ సభలు, శాంతి భద్రతల నిర్వహణ కూడా జనసేవాదళ్ బాధ్యతలేనని ఆయన గుర్తుచేశారు. కార్యక్రమంలో సిపిఐ జిల్లా కార్యవర్గ సభ్యులు కంచర్ల జమలయ్య, వాసిరెడ్డి మురళి, కందుల భాస్కర్, ఎస్ కె ఫహీమ్, జిల్లా సమితి సభ్యులు భూక్య శ్రీనివాస్, మునిగడప వెంకటేశ్వర్లు, కె రత్నకుమారి, యాంద్ర మహేష్, మునిగడప పద్మ, మంద నిర్మల తదితరులు పాల్గొన్నారు. జాతీయ స్థాయి శిక్షకులు మురళి, జిల్లా శిక్షకులు భూక్యా శ్రీనివాస్ శిక్షణా తరగతులు నిర్వహించారు.

## విద్యార్థుల్లో సృజనాత్మకతను పెంపొందించేందుకు వైజ్ఞానిక ప్రదర్శనలు దోహదం

### జిల్లా స్థాయి సైన్స్ ఫేర్ లో

### ప్రభుత్వ సలహాదారు సుదర్శన్ రెడ్డి వెల్లడి

### పాల్గొన్న కలెక్టర్ టి.వినయ్ కృష్ణారెడ్డి






నిజామాబాద్ జిల్లా ప్రతినిధి:చిలుక విజయకుమార్:నవంబర్ 24(నేటి శుభోదయ): విద్యార్థుల్లో దాగివున్న ప్రతిభను వెలికితీస్తూ, వారిలో సృజనాత్మకతను పెంపొందించేందుకు వైజ్ఞానిక ప్రదర్శనలు ఎంతగానో దోహదపడతాయని రాష్ట్ర ప్రభుత్వ సంక్షేమ, అభివృద్ధి పథకాల సలహాదారు పి.సుదర్శన్ రెడ్డి అన్నారు.జిల్లా విద్యాశాఖ ఆధ్వర్యంలో బోధన్ పట్టణంలోని విజయ మేరీ హైస్కూల్ లో ఏర్పాటు చేసిన జిల్లా స్థాయి సైన్స్ ఫేర్,ఇన్ స్పైర్ ప్రదర్శనను ప్రభుత్వ సలహాదారు సుదర్శన్ రెడ్డి ముఖ్య అతిథిగా విచ్చేసి ప్రారంభించారు. కలెక్టర్ టి.వినయ్ కృష్ణారెడ్డితో కలిసి సైన్స్ ఫేర్ లో విద్యార్థులు



రూపొందించిన వైజ్ఞానిక ప్రదర్శన నమూనాలను ఎంతో ఆసక్తితో తిలకించారు.సుస్థిర అభివృద్ధి,లాభదాయకమైన కూరగాయల పంటల సాగు,సోలార్ వినియోగం,పర్యావరణ పరిరక్షణకు ఉపకరించే సాధనాలు,కాలుష్య నియంత్రణ, ఆరోగ్యకరమైన ఆహారం తదితర అంశాలపై సరికొత్త ఆలోచనలతో సృజనాత్మకతను జోడిస్తూ ప్రదర్శనలు రూపొందించిన విద్యార్థిని, విద్యార్థులను అభినందించారు. రాష్ట్ర, జాతీయ స్థాయి వైజ్ఞానిక ప్రదర్శనల్లోనూ ప్రతిభను చాటి జిల్లా ప్రతిష్టను పెంపొందించాలని ప్రభుత్వ సలహాదారు సుదర్శన్ రెడ్డి సూచించారు.శాస్త్ర,సాంకేతిక రంగాల్లో విద్యార్థుల ప్రతిభను ప్రతిబింబించే విధంగా సైన్స్ ఫేర్ లను విరివిరిగా నిర్వహించాలని,ఎక్కువ సంఖ్యలో విద్యార్థులు పాల్గొనేలా ప్రోత్సహించాలని ఉపాధ్యాయులకు సూచించారు.నేటి పోటీ ప్రపంచంలో కేవలం పాఠ్యాంశాలను నేర్చుకుంటే సరిపోదని, సామాజిక పరిస్థితులపై అవగాహన కలిగి ఉంటూ సవాళ్లను ఎదుర్కొనే సామర్థ్యం ఉన్న వారికే ఉత్తమ అవకాశాలు లభిస్తాయని అన్నారు.ఈ దిశగా విద్యార్థుల్లో ప్రేరణను కలిగిస్తూ,భావి శాస్త్రవేత్తలుగా తీర్చిదిద్దాలని,వారి సేవలు సమాజానికి,దేశానికి ఉపయోగపడేలా చూడాలన్నారు.ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నేతృత్వంలోని తమ ప్రభుత్వం సాంకేతిక విద్యకు అధిక ప్రాధాన్యత ఇస్తోందని,ప్రతి మండలంలో ఇంటిగ్రేటెడ్ స్కూళ్లను నెలకొల్పుతోందని అన్నారు.కాగా,గత సంవత్సరం పదవ తరగతిలో మంచి ఫలితాలు వచ్చాయని,ఈసారి కూడా అదే స్ఫూర్తితో మరింత మెరుగైన ఉత్తీర్ణత నమోదయ్యేలా కృషి చేయాలని అన్నారు.ఆయా సబ్జెక్టులలో వెనుకబడిన విద్యార్థులను గుర్తించి వారి పట్ల ప్రత్యేక దృష్టిని కేంద్రీకరించాలని సూచించారు.కలెక్టర్ టి.వినయ్ కృష్ణారెడ్డి మాట్లాడుతూ,విద్యార్థుల్లో పరిశోధనా దృక్పథం,సృజనాత్మకత పెంపొందించడం ఎంతో అవసరమని అన్నారు.అయితే ప్రైవేట్ పాఠశాలల నుండి సైన్స్ ఫేర్,ఇన్ స్పైర్ కార్యక్రమాలలో విద్యార్థుల భాగస్వామ్యం గణనీయంగా పెరగాల్సిన అవసరం ఉందన్నారు. వైజ్ఞానిక ప్రదర్శనల నిర్వహణతో పాటు,ఈ ప్రదర్శనలలో పాల్గొనే విద్యార్థులకు కూడా జిల్లా యంత్రాంగం తరపున పూర్తి సహకారం అందిస్తామని కలెక్టర్ తెలిపారు.జిల్లా స్థాయి ఇన్ స్పైర్ కు ఎంపికైన 119 మంది విద్యార్థులకు ప్రభుత్వం తరపున ప్రోత్సాహక రూపంలో రూ.పది వేలు చొప్పున నిధులు వారి బ్యాంకు ఖాతాల్లో జమ అయ్యాయని అన్నారు.ప్రభుత్వ పాఠశాలల్లో విద్యా ప్రమాణాలు మెరుగుపర్చడంతో పాటు,ఇంటర్నెట్ వంటి అన్ని సదుపాయాలు అందుబాటులోకి తెచ్చామని అన్నారు.వీటిని సద్వినియోగం చేసుకోవాలని,ఉజ్వల భవిష్యత్తుకు బాటలు వేసుకోవాలని అన్నారు.ఈ సందర్భంగా విద్యార్థినులు ప్రదర్శించిన సాంస్కృతిక కార్యక్రమాలు ఆకట్టుకున్నాయి.స్కూల్ గేమ్స్ ఫెడరేషన్ క్రీడా పోటీలలో ప్రతిభ చూపిన విద్యార్థులను అభినందించారు. భగవద్గీత గ్రంథాన్ని మూడు




నెలల వ్యవధిలో ఉర్దూలో అనువదించిన బోధన్ పట్టణానికి చెందిన ముస్లిం యువతి ఫాతిమాను ప్రభుత్వ సలహాదారు సుదర్శన్ రెడ్డి ప్రత్యేకంగా అభినందిస్తూ సన్మానించారు.ఈ కార్యక్రమంలో రాష్ట్ర ఉర్దూ అకాడమీ చైర్మన్ తాహెర్ బిన్ హందాన్,బోధన్ సబ్ కలెక్టర్ వికాస్ మహతో,డీసీసీబీ చైర్మన్ రమేష్ రెడ్డి,జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ అంతిరెడ్డి రాజిరెడ్డి,డీఈఓ అశోక్,సైన్స్ ఫేర్ అధికారి గంగా కిషన్,ఉపాధ్యాయులు,విద్యార్థులు పాల్గొన్నారు.

## సాగుకు సాంకేతికత తోడైతే అద్భుతాలు ..!

### రైతును రోడ్డు పాలు చేసిన ఘనుడు జగన్ రెడ్డి..!

### వరికపూడిశెల నిర్మించకుంటే రాజకీయ సన్యాసమే..!

### రైతన్న మీకోసం కార్యక్రమంలో ఎమ్మెల్యే జూలకంటి..!



మాచర్ల ఆర్ సి ఇంచార్జ్ నవంబర్ 24(నేటి శుభోదయ): సాగుకు సాంకేతికత తోడైతే అద్భుతాలు సృష్టించవచ్చునని మాచర్ల ఎమ్మెల్యే జూలకంటి బ్రహ్మానందరెడ్డి ఆశాభావం వ్యక్తం చేశారు. సోమవారం మండల పరిధిలోని శిరిగిరిపాడు గ్రామంలో కూటమి ప్రభుత్వం ఆదేశాల మేరకు వ్యవసాయ శాఖ ఆధ్వర్యంలో నిర్వహించిన రైతన్నా మీకోసం కార్యక్రమంలో ఆయన ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. ముందుగా స్థానిక ఆంజనేయ స్వామి దేవస్థానంలో ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం ఆలయ ప్రాంగణంలో ఏర్పాటు చేసిన వేదికపై రైతన్నా మీకోసం కార్యక్రమానికి సంబంధించిన కరపత్రాలను ఆవిష్కరించారు. అనంతరం గ్రామంలో పర్యటించి, రైతన్న మీకోసం కార్యక్రమం యొక్క ముఖ్య ఉద్దేశం, వ్యవసాయంలో తీసుకోవాల్సిన మెలకువలను గురించి రైతులకు వివరిస్తూ.., కరపత్రాలను అందజేశారు. ఈ సందర్భంగా రైతులను ఉద్దేశించి ఆయన మాట్లాడుతూ..రైతు సంక్షేమానికి కూటమి ప్రభుత్వం పెద్దపేట వేస్తుందని.., రైతును రాజును చేయడం కోసమే రైతన్నా మీకోసం కార్యక్రమానికి ముఖ్యమంత్రి చంద్రబాబు శ్రీకారం చుట్టారని పేర్కొన్నారు. వారం రోజుల్లో రైతు స్థితిగతులను టెక్నాలజీకి అనుసంధానం చేయడనే ధ్యేయంగా అధికారులు.., కూటమి పార్టీల నాయకులు పనిచేస్తారని స్పష్టం చేశారు. రైతులను అన్నివిధాలుగా ఆదుకోవడం కోసం సీఎం చంద్రబాబు, మంత్రి అచ్చెంనాయుడు నిరంతరం శ్రమిస్తున్నారని, వ్యవసాయాన్ని సాంకేతికతను అనుసంధానం చేయడమే కూటమి ప్రభుత్వ ప్రధాన లక్ష్యమని వెల్లడించారు.

### రైతును రోడ్డు పాలు చేసిన ఘనుడు జగన్ రెడ్డి..!

2014 - 2019 టిడిపి ప్రభుత్వం లో రైతుకు 33 రకాల సంక్షేమ పథకాలను అందించి అక్కున చేర్చుకుందని ఎమ్మెల్యే జూలకంటి గుర్తు చేశారు. జగన్ రెడ్డి రద్దు చేసిన ప్రతి ఒక్క పథకాన్ని కూటమి ప్రభుత్వం తిరిగి అమలు చేస్తుందని వివరించారు. సాగుకు అవసరమైన అన్ని రకాల యంత్రాలు సబ్సిడీపై అందిస్తున్నామన్నారు. పంట గిట్టుబాటు ధరలు, ధరల స్థిరీకరణ నిధి, పంట భీమా, సబ్సిడీపై యంత్రాలు అందించేందుకు ప్రభుత్వం అన్ని రకాల చర్యలు తీసుకుంటుందని చెప్పుకొచ్చారు.



### వరికపూడిశెల నిర్మించకుంటే రాజకీయ సన్యాసమే..!

వరికపూడిశెల నిర్మించకుంటే రాజకీయ సన్యాసాన్ని తీసుకునేందుకైనా వెనకాడనని ఎమ్మెల్యే జూలకంటి భీష్మించారు. ముఖ్యమంత్రి చంద్రబాబు నేతృత్వంలో కూటమి ప్రభుత్వం ప్రాజెక్టు నిర్మాణానికి అడ్డంకులుగా మారిన కీలక అనుమతులను కేంద్రంతో మాట్లాడి, లైన్ క్లియర్ చేసిందని చెప్పారు. 84 వేల ఎకరాల సాగునీటి, లక్షలాదిమందికి తాగునీటి అవసరాలను తీర్చే ఒకబృహత్తర ప్రాజెక్ట్ వరికపూడిశెల అని ఆయన ఉద్ఘాటించారు. ఈ కార్యక్రమంలో వ్యవసాయ శాఖ అసిస్టెంట్ డైరెక్టర్ జగదీశ్వర్ రెడ్డి, తహశీల్దార్ రాజశేఖర్ నాయక్, ఏవో బాలాజీ గంగాధర్, కూటమి పార్టీల నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

# చేనేత వస్త్రాలకు ఆదరణ కల్పించాలి

– ఖమ్మం జిల్లా కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి

చేనేత లక్ష్మి పొదుపు స్కీంను అందరూ వినియోగించుకోవాలి

చేనేత లక్ష్మీ పథకంపై నిర్వహించిన అవగాహన కార్యక్రమంలో పాల్గొన్న జిల్లా కలెక్టర్



ఖమ్మం, నేటి శుభోదయ ::: చేనేత వస్త్రాలకు ఆదరణ కల్పించేందుకు రూపొందించిన చేనేత లక్ష్మి పొదుపు స్కీంను ప్రజలందరూ వినియోగించుకోవాలని జిల్లా కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి తెలిపారు. కలెక్టరేట్ సమావేశ మందిరంలో చేనేత లక్ష్మీ పథకంపై జిల్లా అధికారులకు నిర్వహించిన అవగాహన కార్యక్రమంలో జిల్లా కలెక్టర్, అదనపు కలెక్టర్ పి. శ్రీనివాస రెడ్డి తో కలిసి పాల్గొన్నారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్ర చేనేత పారిశ్రామిక సహకార సంఘం ఆధ్వర్యంలో ప్రభుత్వం చేనేత లక్ష్మీ పథకాన్ని అమలు చేస్తూ బట్టల కొనుగోలుకు నెలకు కొంత డబ్బు పొదుపు చేసుకునే అవకాశం కల్పించిందని తెలిపారు. చేనేత లక్ష్మీ పథకం క్రింద నెలకు 500 రూపాయల చొప్పున 9 నెలల పాటు పొదుపు చేస్తే, ప్రభుత్వం 10వ నెల ముగిసిన తర్వాత 60 శాతం





కలిపి టెస్కో షోరూమ్ నుంచి బట్టలు కొనుగోలు చేసే అవకాశం కలుగుతుందని అన్నారు. టెస్కో షో రూమ్ ద్వారా బట్టలు కొనుగోలు చేయడం వల్ల చేనేత కార్మికులకు ఎంతో మేలు చేయగలుగుతామని అన్నారు. ఆసక్తి గల జిల్లా అధికారులు, సిబ్బంది టెస్కో అందించే చేనేత లక్ష్మీ పథకాన్ని వినియోగించుకొని నాణ్యమైన బట్టలను కొనుగోలు చేయాలని అన్నారు. టెస్కో షో రూమ్ ఖమ్మం నగరం కస్బా బజార్ జివి మాల్ వెనక ఉందని, ఉద్యోగులు, ప్రజలు సందర్శించి చేనేత లక్ష్మీ స్కీంలో చేరేందుకు అసక్తి చూపాలని కలెక్టర్ కోరారు. ఈ సందర్భంగా హ్యాండ్లూమ్స్ ఏడి, టెస్కో డివిజనల్ మార్కెటింగ్ అధికారి వెంకటేశ్వర్లు చేనేత లక్ష్మీ పథకంపై అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో డిఆర్ఓ ఏ. పద్మశ్రీ, జెడ్పీ సీఈఓ దీక్షా రైనా, డీఆర్డిఓ సన్యాసయ్య, శిక్షణ డిప్యూటీ కలెక్టర్ యం.అపూర్వ, జిల్లా అధికారులు, కలెక్టరేట్ ఏఓ కె. శ్రీనివాసరావు, మేనేజర్ సంతోష్ కుమార్, అసిస్టెంట్ మేనేజర్ జరీన, ప్రతినిధులు ఎల్లా స్వామి, తదితరులు పాల్గొన్నారు.

# ప్రభుత్వ విధులను జవాబుదారీతనంతో పకడ్బందీగా నిర్వర్తించాలి

ఖమ్మం జిల్లా కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి

ప్రభుత్వ కార్యక్రమాల అమలుపై జిల్లా అధికారులతో సమీక్షించిన జిల్లా కలెక్టర్





ఖమ్మం, నేటి శుభోదయ ::: ప్రభుత్వ విధులను అధికారులు జవాబుదారీతనంతో పకడ్బందీగా నిర్వర్తించాలని జిల్లా కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి తెలిపారు. కలెక్టరేట్ సమావేశ మందిరంలో ప్రభుత్వ కార్యక్రమాల నిర్వహణపై జిల్లా కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి, అదనపు కలెక్టర్ పి. శ్రీనివాస రెడ్డితో కలిసి జిల్లా అధికారులతో సోమవారం సమీక్షించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి మండల ప్రత్యేక అధికారులుగా విధులు నిర్వహిస్తున్న జిల్లా అధికారులు సంబంధిత మండలంలోని ప్రభుత్వ పాఠశాలలను, ధాన్యం కొనుగోలు కేంద్రాలను క్షేత్ర స్థాయిలో తనిఖీ చేయాలని ఆదేశించారు. విధుల పట్ల నిర్లక్ష్యంగా వ్యవహరిస్తూ ప్రజావాణికి హాజరు కాని అధికారులపై చర్యలు తీసుకోవాలని, ప్రతి శుక్రవారం మండల ప్రత్యేక అధికారులు పాఠశాలలు, ధాన్యం కొనుగోలు కేంద్రాలను సందర్శించి అందించిన ఫీడ్ బ్యాక్



నివేదికలను తీసుకోవాలని కలెక్టర్ డిఆర్ఓకు సూచించారు. ప్రతి జిల్లా అధికారి తనకు కేటాయించిన పాఠశాలలను తనిఖీ చేస్తూ ఆహార నాణ్యత, కిచెన్, పరిసరాలు ఇంప్రూవ్ చేయాలని అన్నారు. జిల్లాలో మంత్రులు, వి.ఐ.పి. కార్యక్రమాల సమయంలో ప్రోటోకాల్ తప్పిదాలు ఉండవద్దని, వి.వి.ఐ.పి. కార్యక్రమాల షెడ్యూలింగ్ పక్కాగా ఏర్పాటు చేసుకోవాలని అన్నారు. జిల్లాలో ప్రభుత్వం అమలు చేస్తున్న వివిధ సంక్షేమ, అభివృద్ధి కార్యక్రమాలకు సంబంధించి సమాచారం క్షుణ్ణంగా ప్రజా ప్రతినిధులకు ఎప్పటికప్పుడు అందజేయాలని, జిల్లా అధికారులు తమ వద్ద ఈ సమాచారం ఎప్పుడు అందుబాటులో పెట్టుకోవాలని అన్నారు. గ్రామ పంచాయతీ ఎన్నికల షెడ్యూల్ రాబోతుందని, జిల్లా అధికారులు తమ పరిధిలోని సిబ్బంది ఎన్నికల విధులు పక్కాగా నిర్వహించేలా అవగాహన కల్పించాలని అన్నారు. రానున్న ఎన్నికల విధులలో ఎటువంటి తప్పిదాలకు ఆస్కారం ఉండటానికి వీలు లేదని కలెక్టర్ స్పష్టం చేశారు. ఈ సమావేశంలో డిఆర్ఓ ఏ. పద్మశ్రీ, జెడ్పీ సీఈఓ దీక్షా రైనా, డీఆర్డిఓ సన్యాసయ్య, జిల్లా అధికారులు, శిక్షణ డిప్యూటీ కలెక్టర్ యం. అపూర్వ, కలెక్టరేట్ ఏఓ కె. శ్రీనివాసరావు, తదితరులు పాల్గొన్నారు.

# ఇందిరమ్మ చీరల పంపిణీ ప్రక్రియను తనిఖీ చేసిన కలెక్టర్



నిజామాబాద్ జిల్లా ప్రతినిధి:చిలుక విజయకుమార్:నవంబర్ 24 (నేటి శుభోదయ) : "మహిళా ఉన్నతి - తెలంగాణ ప్రగతి" కార్యక్రమంలో భాగంగా ఎడపల్లి మండల కేంద్రంలో నిర్వహిస్తున్న ఇందిరమ్మ మహిళా శక్తి చీరల పంపిణీ కార్యక్రమాన్ని కలెక్టర్ టి.వినయ్ కృష్ణారెడ్డి సోమవారం ఆకస్మికంగా తనిఖీ చేశారు.ఐ.కే.పీ సిబ్బంది క్షేత్రస్థాయిలో ఇంటింటికి వెళ్లి మహిళలకు ఇందిరమ్మ చీరలు పంపిణీ చేస్తున్న తీరును పరిశీలించి అధికారులకు పలు సూచనలు చేశారు.ఇందిరమ్మ చీరల పంపిణీ పూర్తి పారదర్శకంగా,సజావుగా జరగాలని అన్నారు.లబ్ధిదారుల ఇళ్లకు వెళ్లి తెలంగాణ సంప్రదాయాన్ని అనుసరిస్తూ గౌరవ ప్రదమైన రీతిలో ప్రభుత్వం తరపున మహిళలకు చీరను అందించాలని సూచించారు.ఎలాంటి విమర్శలు, వివాదాలకు తావు లేకుండా,అర్హులైన ప్రతి మహిళకు ఇందిరమ్మ చీర పంపిణీ జరిగేలా



పకడ్బందీ పర్యవేక్షణ చేయాలని సూచించారు.పంపిణీ ప్రక్రియను వేగంగా చేపట్టి నిర్ణీత గడువు లోపు పూర్తి చేయాలని ఆదేశించారు.కలెక్టర్ వెంట తహసీల్దార్ దత్తాద్రి,ఐకేపీ సిబ్బంది ఉన్నారు.

# కోకాపేటలో రికార్డు స్థాయిలో భూముల అమ్మకం



హైదరాబాద్, నేటి శుభోదయ ::: నియో పోలీస్ దగ్గర రికార్డు స్థాయిలో అమ్ముడుపోయిన ప్లాట్లు. రూ.137.25 కోట్లు పలికిన ఎకరం ధర.



ప్లాట్ నెంబర్ 17, 18కి ఈ వేలం నిర్వహించిన హెచ్ ఎం డి ఏ అధికారులు. ప్లాట్ నెం.17లో 4.59 ఎకరాలు ఉండగా, ఈ వేలంలో ఎకరానికి



రూ. 136.50 కోట్లు పలికిన ధర. ప్లాట్ నెం.18లో 5.31 ఎకరాలు ఉండగా ఎకరానికి రూ.137.25 కోట్లు పలికిన ధర. వేలంలో 9.90 ఎకరాలకు గాను హెచ్ ఎం డి ఏ కి రూ.1,355.33 కోట్లు ఆదాయం వచ్చింది.

# కోట్లాది ప్రజల గుండె చప్పుడు వందేమాతరం..

ఏన్కూరు, నవంబర్ 24, (నేటి శుభోదయం):: జాతీయ గీతం వందేమాతరాని కి 150 సంవత్సరాల పూర్తయిన సందర్భంగా బిజెపి పార్టీ మండల అధ్యక్షుడు బొల్లి వెంకటేశ్వర్లు ఆధ్వర్యంలో ఏన్కూరు మండల కేంద్రంలోని బాలికల ఉన్నత పాఠశాల లో వందేమాతరం 150 సంవత్సరాల వార్షికోత్సవ ని పురస్కరించుకొని బాలికల చేత వందేమాతర గీతాన్ని ఆలపించారు. ఈ సందర్భంగా జిల్లా కిషన్ మోర్చా ప్రధాన కార్యదర్శి నరుకుల వెంకటేశ్వర్లు మాట్లాడుతూ..... ఇప్పటికీ జాతీయ గీతానికి అపారమైన గౌరవం ఉందని దేశ ఐక్యతను పెంపొందిస్తున్న వందేమాతరం నీ కి 150 సంవత్సరాల వేడుకలను ఏడాది పొడవున ప్రధాని నరేంద్ర మోడీ ఆదేశా అనుసారంగా వందేమాతరం వేడుకలను జరుపుకోవడం సంతోషంగా ఉందని ఆయన అన్నారు . భరతమాత శక్తి అపారమైనద ని కష్టాల నుంచి మనల్ని గ ట్టెక్కించడమే కాకుండా శత్రు నాశనం చేసిందని వందేమాతరం లోని అనేక అంశాలకు అర్థాలను వివరించారు. ప్రతి ఒక్కరూ దేశభక్తిని కలిగి ఉండాలని దేశ ప్రజలంతా ఐక్యమత్యం తో కలిసి మెలిసి ఉండాలని కోరారు. ఈ కార్యక్రమంలో బిజెపి మండల మాజీ అధ్యక్షుడు నల్లబోతుల రమేష్, ఉపాధ్యక్షుడు మూరబోయిన కృష్ణ, ప్రధాన కార్యదర్శి పొట్టంపల్లి శ్రీనివాసరావు , కె ఆర్ పురం బూత్ అధ్యక్షుడు భూక్య నాగేంద్రబాబు నాయక్, బొల్లి మురళి, బాలికల ఉన్నత పాఠశాల ప్రధానో ఉపాధ్యాయులు, ఉపాధ్యాయులు, విద్యార్థినిలు తదితరులు పాల్గొన్నారు.

# నేడు రెంటచింతలలో "రైతన్నా మీ కోసం"..!



మాచర్ల ఆర్ సి ఇంచార్జ్ నవంబర్ 24(నేటి శుభోదయ): రైతు సంక్షేమం కోసం కూటమి ప్రభుత్వం వినూత్నంగా చేపట్టిన రైతన్న మీకోసం కార్యక్రమాన్ని రెంటచింతల మండల కేంద్రంలో నిర్వహిస్తున్నట్లు మాచర్ల శాసన సభ్యుల జూలకంటి బ్రహ్మానందరెడ్డి సోమవారం ఓ ప్రకటనలో వెల్లడించారు. మంగళవారం ఉదయం 9 గంటలకు స్థానిక ఆంజనేయస్వామి మాన్యంలో వ్యవసాయ శాఖ ఆధ్వర్యంలో చేపట్టే ఈ కార్యక్రమంలో రైతులు, ప్రజలు, అధికారులు, కూటమి పార్టీల నాయకులు, కార్యకర్తలు, పెద్ద సంఖ్యలో పాల్గొని, కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని ఆయన కోరారు.

# అద్దె డబ్బులు చెల్లించలేదని గిరిజన కళాశాల భవనానికి తాళం వేసిన యజమాని

ఆగ్రహం వ్యక్తం చేసిన సిపిఎం పార్టీ నాయకులు




మంథని, నవంబర్-24 నేటి శుభోదయ : మంథని లోని గిరిజన గురుకుల బాలికల కళాశాల భవనానికి 8 మాసాలుగా అద్దె డబ్బులు ఇవ్వటం లేదని యజమాని కళాశాల కార్యాలయానికి తాళం వేయడం జరిగింది. సమాచారం అందుకున్న సిపిఎం పార్టీ నాయకులు కళాశాలను సందర్శించి రెవెన్యూ సిబ్బందితో కళాశాల సిబ్బంది మరియు యజమానితో చర్చలు జరిపారు .ఈ సందర్భంగా సిపిఎం పార్టీ జిల్లా కమిటీ సభ్యులు బూడిద గణేష్ మాట్లాడుతూ మంథనిలో విద్యావ్యవస్థ రాను రాను నిర్వీర్యం అవుతుందని అన్నారు దళితులు గిరిజనులు బడుగు బలహీన వర్గాల హాస్టల్ విద్యార్థుల పట్ల ప్రభుత్వం నిర్లక్ష్యం వహిస్తుందని అన్నారు. ఏడు సంవత్సరాలుగా గిరిజన కళాశాల అద్దె భవనంలో కొనసాగుతుందని ఇంకా ఎన్ని సంవత్సరాలు గిరిజన విద్యార్థులు అద్దె భవనాలలో ఉండాలని ప్రశ్నించారు ఎనిమిది మాసాలుగా అద్దె డబ్బులు యజమానికి ఎందుకు ఇవ్వటం లేదని ప్రశ్నించారు విద్యార్థులు సంవత్సర పరీక్షలకు సిద్ధమవుతున్న సమయంలో కళాశాల భవనానికి తాళాలు వేసి



విద్యార్థులను ఇబ్బందులకు గురి చేయడం సరికాదని అన్నారు విద్యార్థినులు రోడ్డుమీదికి వస్తే ప్రభుత్వ అధికారులే బాధ్యత వహించాలని హెచ్చరించారు అద్దె డబ్బులు చెల్లింపు విషయంలో ఆర్ సి ఓ చేతివాటం ప్రదర్శిస్తున్నాడని అనుకున్న పర్సంటేజ్ ప్రకారం మామూలు ఇవ్వకుంటే అద్దె డబ్బులు చెల్లించడం లేదని ఆర్ సి ఓ పనితీరు మార్చుకోవాలని డిమాండ్ చేశారు మంత్రిగారు స్పందించి ప్రభుత్వం నుండి రావలసిన అద్దె డబ్బులు విడుదల చేయాలని గిరిజన బాలికల కళాశాల భవనంతో పాటు ఇతర హాస్టల్లకు పక్క భవనాలు మంజూరు చేయించాలని విజ్ఞప్తి చేశారు. ఆయన వెంట ఆయన వెంట సిపిఎం నాయకులు మంథని లింగయ్య బాబు రవి ఉన్నారు

# ఎమ్మెల్యే కి వినతి పత్రం సమర్పించిన రమేష్



పెద్దపల్లి, నేటి శుభోదయ ::: పెద్దపల్లి జిల్లా నాలుగో తరగతి ఉద్యోగుల సంఘం ఆధ్వర్యంలో సంఘం భవనానికి స్థలం, నిర్మాణానికి ఆ సంఘం నేత రమేష్ స్థానిక శాసనసభ్యులు కి వినతి పత్రం సమర్పించడం జరిగింది. ఈ కార్యక్రమంలో జిల్లా అధ్యక్షులు గాండ్ల రమేష్ పటేల్, కార్యదర్శి అఫ్రోజ్ తదితరులు పాల్గొన్నారు. ఎమ్మెల్యే ఈ విషయం పైన సానుకూల స్పందించారు. ఇకపై ఎలాంటి సమస్యలు ఉన్న ఎమ్మెల్యే వద్దకు వచ్చి సమస్యల గురించి చర్చించమని అన్నారు. ఈ సందర్భంగా జిల్లా అధ్యక్షులు గాండ్ల రమేష్ పటేల్ ఎమ్మెల్యే కి ధన్యవాదాలు తెలిపారు.



# ఛాంబర్ ఆఫ్ కామర్స్ 25 - 28 కు నూతనంగా ఎన్నికైన వారికి ఘన సన్మానం



ఖమ్మం, నేటి శుభోదయ ::: ఖమ్మం నగర ఆర్యవైశ్య సంఘం అధ్యక్షులు గుమ్మడవెల్లి శ్రీనివాసరావు ఆధ్వర్యంలో ఛాంబర్ ఆఫ్ కామర్స్ 25 - 28 కు నూతనంగా ఎన్నికైన అధ్యక్షులు కురువెల్లి ప్రవీణ్ , ప్రధాన కార్యదర్శి సోమ నరేష్ , కోశాధికారి తల్లాడ రమేష్ , సెంట్రల్ ఈసీ మెంబర్స్ రాయపూడి రవికుమార్ ,



వంగవీటి హరీష్, చాంబర్ ఆఫ్ కామర్స్ అనుబంధ శాఖల నుండి ఎన్నికైన ఆర్యవైశ్య అధ్యక్షులు , కార్యదర్శులు , కోశాధికారి , ఈసీ మెంబర్స్ లకు ఖమ్మం నగర ఆర్యవైశ్య సంఘ పాలకవర్గం ఘనంగా సన్మానించడం జరిగింది. ఈ కార్యక్రమంలో పలువురు మాట్లాడుతూ ఛాంబర్ లో గెలిచిన మన ఆర్యవైశ్య నాయకులందరూ మన ఐక్యతను చాటి ఛాంబర్ అభివృద్ధి లో పాలుపంచు కోవాలని వ్యాఖ్యానించారు . ఎన్నికల్లో పోటీతత్వం సహజమే అని అది ఎన్నికవరకే ఉండాలని ఎన్నికైన మరు నిమిషం నుంచి అంతా ఒకటేలా ఉంటూ ముందుకు సాగాలని ఆకాంక్షించారు . ఈ కార్యక్రమంలో భద్రాద్రి బ్యాంక్ చైర్మన్ చెరుకూరి కృష్ణమూర్తి , చాంబర్ ఆఫ్ కామర్స్ మాజీ అధ్యక్షులు చిన్ని కృష్ణారావు , కొప్పు నరేష్ , జిల్లా ఆర్యవైశ్య సంఘం అధ్యక్షులు పసుమర్తి సీతారామచంద్ర రావు , ప్రధాన కార్యదర్శి గోళ్ల రాధాకృష్ణమూర్తి , వాసవి క్లబ్ గవర్నర్ కొత్త వెంకటేశ్వరరావు , పసుమర్తి లక్ష్మణరావు , పసుమర్తి సాంబశివరావు , దోకుపర్తి రవీందర్ , విన్నమూరి వెంకట సుబ్బారావు , కొదుమూరి జగన్నాథం గుప్తా , పబ్బతి ప్రదీప్ కుమార్ , కొంకిమళ్ళ మృత్యుంజయ రావు , కుమ్మరకుంట్ల శ్రీనివాస్ రావు , రాయపూడి బలరామమూర్తి , మానేపల్లి నగేష్ , వెంపటి జగదీశ్ , ఆర్యవైశ్య ప్రముఖులు కురువెల్లి రామారావు , పాల్వాయి సీతయ్య , పాల్వాయి వెంకటేశ్వర్లు , పసుమర్తి వెంకటేశ్వరరావు , రాయపూడి వెంకట నరసింహారావు , తేలుకుంట్ల ఓంకార్ , ప్రతాపని గంగాధర్ , కందిబండ వేణుగోపాల్ , కురువెల్ల గోపాలకృష్ణమూర్తి , బిక్కుమల్ల ప్రదీప్ , ఇనుగుర్తి నాగరాజు , సోమా రవీందర్ , కొల్లా రామారావు తదితరులు, నగర పాలకవర్గం కార్యవర్గం అత్యధిక సంఖ్యలో పాల్గొన్నారు .

# మల్కాజ్గిరిలో కొత్త ఆల్వాల్ ఆప్కారి పోలీస్ స్టేషన్ ప్రారంభం



మల్కాజ్గిరి, నవంబర్ 24:**(నేటి శుభోదయ):** మల్కాజ్గిరి ఆర్.కే.నగర్ శ్రీ పంచమి హెూటల్ సమీపంలో కొత్తగా ఏర్పాటు చేసిన ఆల్వాల్ ఆప్కారి (ఎక్సైజ్) పోలీస్ స్టేషన్‌ను ఎమ్మెల్యే మర్రి రాజశేఖర్ రెడ్డి సోమవారం ఉదయం ఘనంగా ప్రారంభించారు. ఈ కార్యక్రమానికి కార్పొరేటర్లు, ఎక్సైజ్ శాఖ అధికారులు, స్థానిక నాయకులు భారీ సంఖ్యలో హాజరయ్యారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ ఎక్సైజ్ శాఖ ప్రజల భద్రత, చట్టం-సమాధాన పరిరక్షణలో కీలక పాత్ర పోషిస్తుందని తెలిపారు. కొత్తగా ఏర్పాటు చేసిన స్టేషన్‌తో అక్రమ మద్యం రవాణా, నిల్వ మరియు విక్రయాలపై నియంత్రణ మరింత దృఢపడుతుందని పేర్కొన్నారు. ప్రజలకు వేగవంతంగా, పారదర్శకంగా సేవలు అందించాలని అధికారులను ఆదేశించారు. ఈ కార్యక్రమంలో అసిస్టెంట్ ఎక్సైజ్ సూపరింటెండెంట్ ముకుంద రెడ్డి, ఆల్వాల్-మల్కాజ్‌గిరి సర్కిల్ ఇన్స్పెక్టర్ చంద్రశేఖర్, ఎస్.ఐలు కుమార స్వామి, సంధ్య రాణి, కార్పొరేటర్లు చింతల శాంతి శ్రీనివాస్ రెడ్డి, సబితా అనిల్ కిషోర్ గౌడ్, మేకల సునీత, రాము యాదవ్, మాజీ కార్పొరేటర్లు జగదీష్ గౌడ్, ఆకుల నర్సింగ్ రావు, నాయకులు జేఏసీ వెంకన్న, మేకల రాము యాదవ్, అనిల్ కిషోర్ గౌడ్, డోలి రమేష్ తదితరులు పాల్గొన్నారు.



# మల్కాజ్‌గిరి జీహెచ్ఎంసీ ప్రజావాణిలో కాంగ్రెస్ నాయకుల ఫిర్యాదు..

అక్రమ నిర్మాణాలపై చర్యలు తీసుకోవాలని డిమాండ్..




నేరెడ్ మెట్, నవంబర్ 24 **(నేటి శుభోదయ):** మల్కాజ్గిరి జీహెచ్ఎంసీ ప్రజావాణి కార్యక్రమంలో కాంగ్రెస్ నాయకులు అధికారులకు వినతిపత్రం సమర్పించారు. నేరెడుమెట్ జేజే నగర్ పరిధిలోని ప్లాట్ నంబర్ %జ%-10 అలాగే యాప్రాల్ ప్రాంతంలో రోడ్డుకు అడ్డంగా నిర్మించిన అక్రమ నిర్మాణాలు స్థానిక ప్రజలకు తీవ్ర ఇబ్బందులు కలిగిస్తున్నాయని వారు ఈ సందర్భంగా వివరించారు. ఈ అక్రమ నిర్మాణాలపై జీహెచ్ఎంసీ హెడ్ ఆఫీస్ ఇప్పటికే ఆదేశాలు జారీ చేసినప్పటికీ, గత సంవత్సరం నుండి మల్కాజ్‌గిరి టౌన్ ప్లానింగ్ అధికారులు చర్యలు తీసుకోవడంలో నిర్లక్ష్యం వహిస్తున్నారని నాయకులు ఆవేదన వ్యక్తం చేశారు. ప్రజావాణి సమావేశంలో ఈ అంశంపై వెంటనే స్పందించి చర్యలు తీసుకోవాలని కోరుతూ జీహెచ్ఎంసీ డిప్యూటీ కమిషనర్ జాకీయ సుల్తాన్‌కు అధికారికంగా ఫిర్యాదు అందజేశారు. అక్రమ నిర్మాణాలను తక్షణం తొలగించి, ప్రజలకు ఇబ్బందులు లేకుండా చూడాలని కాంగ్రెస్ నాయకులు డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ సీనియర్ నాయకులు పి. చంద్రశేఖర్, 136వ డివిజన్ వర్కింగ్ ప్రెసిడెంట్ యాది, డివిజన్ జనరల్ సెక్రటరీ ప్రవీణ్ జాన్సన్, సీనియర్ నాయకులు రాజేష్ తదితరులు పాల్గొన్నారు.

# డ్రంక్ అండ్ డ్రైవ్ కేసులో జైలు శిక్ష

దమ్మపేట ప్రతినిధి నేటి శుభోదయ-మద్యం తాగి వాహనం నడిపిన ఇద్దరు వ్యక్తులకు నాలుగు రోజుల జైలు శిక్ష మరొక ఎనిమిది మంది వ్యక్తులకు కమ్యూనిటీ సర్వీస్ నాలుగు రోజులు విధిస్తూ దమ్మపేట జూనియర్ సివిల్ జడ్జి భవాని సోమవారం తీర్పునిచ్చారు మద్యం తాగి వాహనాలు నడిపితే కఠిన చర్యలు తప్పవని ఎస్సై సాయి కిషోర్ రెడ్డి తెలిపారు.

# కాంగ్రెస్ తోనే పంచాయతీల అభివృద్ధి

తుంబూరు దయాకర్రెడ్డి.



నేలకొండపల్లి, నేటి శుభోదయ : పంచాయతీలు కేవలం కాంగ్రెస్ తోనే అభివృద్ధి జరుగుతాయని రాష్ట్ర రెవిన్యూ, గృహ నిర్మాణ, సమాచార శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి క్యాంపు కార్యాలయం ఇంచార్జీ తుంబూరు దయాకర్రెడ్డి అన్నారు. మండలం లోని కోనాయిగూడెంలో వివిధ పార్టీలకు చెందిన 50 కుటుంబాలు సోమవారం కాంగ్రెస్లో చేరారు. వీరికి దయాకర్రెడ్డి కండువా కప్పి సాదరంగా అహ్వానించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడారు....స్థానిక సంస్థల ఎన్నికలలో అభివృద్ధి ని కోరుకునే వారు కాంగ్రెస్ అభ్యర్థులకు ఓటు వేయాలని సూచించారు. మునుపెన్నడూ లేని, విధంగా తెలంగాణ ప్రభుత్వం అనేక సంక్షేమ పథకాలు ప్రవేశపెట్టినట్లు తెలిపారు. స్థానిక అన్ని పంచాయతీలలో కాంగ్రెస్ జెండా ఎగురవేయాలని పిలుపునిచ్చారు. ఎన్నికలలో ప్రతీ కార్యకర్త కష్టపడి సైనికుల్లా పని చేయాలని సూచించారు. పార్టీలో చేరిన వారికి మంత్రి అండగా ఉంటారని భరోసా ఇచ్చారు. ఈ కార్యక్రమంలో మార్కెట్ కమిటి చైర్మన్ వెన్నపూసల సీతారాములు, మాజీ చైర్మన్ శాఖమూరి రమేష్, నాయకులు కొడాలి గోవిందరావు, మాజీ సర్పంచ్ లు పెంటమళ్ల పుల్లమ్మ, పాపయ్య, బచ్చలకూరి నాగరాజు, జెర్రిపోతుల అంజిని,బొడ్డు బొందయ్య, పాకనాటి కన్నారెడ్డి, నంబూరి రామారావు, కడియాల నరేష్, పరిమి మాధవి, కొమ్మినేని విజయబాబు, తిగుళ్ల భవాని, మేకల ఆర్జున్, పేరయ్య, తోట సురేష్, చలపతి, అడపాల రామారావు తదితరులు పాల్గొన్నారు.

# వైరా లోమాజీ ఎంపీ నామ పర్యటన ఆశీర్వాదం, ఆత్మీయ పలకరింపులి



వైరా నవంబర్ 24 నేటి శుభోదయ: వైరా : బిఆర్ఎస్ మాజీ లోక్ సభ పక్ష నేత, ఖమ్మం మాజీ పార్లమెంట్ సభ్యులు నామ నాగేశ్వరరావు సోమవారం నాడు వైరా టౌన్ లో స్థానిక బిఆర్ఎస్ నాయకులతో కలిసి పర్యటించారు. ఈ పర్యటనలో భాగంగా వైరా శాంతినగర్ లో మాజీ సర్పంచ్ బిఆర్ఎస్ మహిళా నాయకురాలు సక్కుబాయి కాలు ఇటీవల ఫ్రాక్చర్ కాగా నామ పరామర్శించి త్వరగా కోలుకోవాలని ఆకాంక్షించారు. తర్వాత మధిర రోడ్డు, లీలా సుందరయ్య నగర్ వాస్తవ్యులు రిటైర్డ్ టీచర్ నాగబత్తిని భాస్కరరావు నాగవేణి ల కుమారుడు సత్యార్థి వివాహం ప్రమీల తో ఇటీవల జరగగా వారింటికి వెళ్లి నూతన వధూవరులను నామ ఆశీర్వదించి శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో బిఆర్ఎస్ రూరల్, పట్టణ అధ్యక్షులు బాణాల వెంకటేశ్వరరావు, మద్దెల రవి, మాజీ ఎంపీపీ, దిశా కమిటీ సభ్యులు కృష్ణార్జున రావు, మాజీ జడ్పీ కోప్షన్ సభ్యులు షేక్ లాల్ మహ్మద్, మాజీ దిశా కమిటీ సభ్యులు బాలాజీ, మాజీ సర్పంచ్ జవ్వాజి పెద్ద భద్రయ్య, కామినేని శ్రీనివాసరావు, మాదినేని దుర్గా ప్రసాద్, దొంతెబోయిన వెంకటేశ్వరరావు, దేవరాజు, ఎదునూరి శ్రీను, గోపి యంద్రాతి గోపాలరావు, నూకల వాసు, మిట్టపల్లి సత్యాంబాబు, వజినేపల్లి చక్రవర్తి, మన్నె సత్యానందం తదితరులు పాల్గొన్నారు.



నేటి శుభోదయ
ప్రతి క్షణం - ప్రజల కోసం
తెలుగు దినపత్రిక
హైదరాబాద్
మంగళవారం - 25 - నవంబర్ - 2025

## మధిర లో ఏసీబీ వలలో అసిస్టెంట్ లేబర్ ఆఫీసర్ చందర్

### చాకచక్యంగా వెంటాడి రోడ్డు పై పట్టుకున్న ఏసీబీ డీఎస్పీ - వై.రమేష



ఖమ్మం, మధిర, నేటి శుభోదయ ::: మధిర ఓ భవన కార్మికుడు చనిపోతే అతని పేరు మీద వచ్చే ఇన్సూరెన్స్ డబ్బులు లక్ష 30 వేల రూపాయల బిల్లు పాస్ చేసేందుకు అసిస్టెంట్ లేబర్ ఆఫీసర్ చందర్ రూ 15 వేల లంచం డిమాండ్ చేశాడు. మృతుడి భార్య నుండి సోమవారం రూ 15 వేల లంచం ఖమ్మం రోడ్ లో మధిర చెందిన అసిస్టెంట్ లేబర్ ఆఫీసర్ కె చందర్ తీసుకుంటుండగా ఏసిబి డిఎస్పి వై.రమేష్ రెడ్ హ్యాండెడ్ పట్టుకున్నట్లు సమాచారం.

## మిక్కిలినేని ప్రమీల రాణి కి నివాళులర్పించిన టీఎన్జీవోస్ యూనియన్ నాయకులు




ఖమ్మం, నేటి శుభోదయ ::: కాంగ్రెస్ నాయకులు మిక్కిలినేని నరేందర్ మాతృమూర్తి మిక్కిలినేని ప్రమీలారాణి ఇటీవల మరణించగా సోమవారం ఖమ్మంలోని సీక్వెల్ రిసార్ట్స్ లో నిర్వహించిన ఆమె దశదిన కర్మకు టీఎన్జీవోస్ ఖమ్మం జిల్లా నాయకులు హాజరై ప్రమీలారాణి చిత్రపటం వద్ద ఘన నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా 54వ డివిజన్ కార్పొరేటర్ మిక్కిలినేని మంజుల - నరేందర్ లను, వారి కుటుంబ సభ్యులను ఓదార్చారు. ఈ కార్యక్రమంలో టీఎన్జీవోస్ ఖమ్మం జిల్లా అధ్యక్షులు గుంటుపల్లి శ్రీనివాసరావు , టీఎన్జీవోస్ నాయకులు తాళ్లూరి శ్రీకాంత్, జెడ్ ఎస్ జైపాల్, గంగవరపు బాలకృష్ణ, భూస చంద్రశేఖర్, కోనార్ హరికృష్ణ, కోటపాటి రుక్మారావు, మోతుకూరి నాగేశ్వర రావు తదితరులు పాల్గొన్నారు.

## జీనోమ్ వ్యాలీలో బయోఫార్మా హబ్ ప్రారంభం..




శామీర్ పేట, నవంబర్ 24 : తెలంగాణ ప్రభుత్వం జీనోమ్ వ్యాలీ అభివృద్ధిలో మరో కీలక అడుగు వేసింది. దేశంలోనే మొదటి సింగిల్-యూజ్ బయోప్రాసెస్ డిజైన్, స్కేల్-అప్ సౌకర్యం కలిగిన తెలంగాణ బయోఫార్మా హబ్ను




మంత్రి డి. శ్రీధర్ బాబు అధికారికంగా ప్రారంభించారు. థర్మో ఫిషర్ సైంటిఫిక్ భాగస్వామ్యంతో రూపుదిద్దుకున్న ఈ కేంద్రం 500 లీటర్ల వరకు బయోరియాక్టర్లతో అత్యాధునిక సౌకర్యాలను కలిగి ఉంది. జీనోమ్ వ్యాలీ 25 ఏళ్ల పూర్తి చేసుకున్న సందర్భంగా కొత్త లోగోను, ప్రధాన ప్రవేశ ద్వారం డిజైన్ను కూడా మంత్రి ఆవిష్కరించారు. క్లస్టర్ విస్తరణ కోసం టిఐఐసీ ద్వారా రూ.200 కోట్ల మౌలిక సదుపాయాల అభివృద్ధి చేపట్టనున్నట్లు మంత్రి తెలిపారు. పిపిపి మోడల్లో రాష్ట్రం రూ.150 కోట్లు, థర్మో ఫిషర్ రూ.90 కోట్లు పెట్టుబడి చేస్తోంది. మొత్తంగా రూ.500 కోట్ల ప్రైవేట్ పెట్టుబడి ఆకర్షించబడే అవకాశముందని, 500కుపైగా నైపుణ్య ఉద్యోగాలు సృష్టించబడనున్నాయని అధికారులు తెలిపారు. ఈ కార్యక్రమంలో ప్రత్యేక ప్రధాన కార్యదర్శి సంజయ్ కుమార్, తెలంగాణ లైఫ్సైన్సెస్ సీఈఓ శక్తి నాగప్పన్, థర్మో ఫిషర్ ఉన్నతాధికారులు పాల్గొన్నారు.

## ఘనంగా ప్రారంభమైన అస్మిత కేలో ఇండియా అథ్లెటిక్స్ లీగ్..




శామీర్ పేట, నవంబర్ 24 : అథ్లెటిక్స్ ఫెడరేషన్ ఆఫ్ ఇండియా, స్పోర్ట్స్ అథారిటీ ఆఫ్ ఇండియా సంయుక్తంగా నిర్వహిస్తున్న అస్మిత కేలో ఇండియా బాలికల అథ్లెటిక్స్ లీగ్ తెలంగాణ క్రీడా పాఠశాలలో ఘనంగా ప్రారంభమైంది. ప్రారంభ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరైన అంతర్జాతీయ క్రీడాకారిణి




అగసర నందిని మాట్లాడుతూ, బాలికలలో క్రీడా నైపుణ్యాన్ని వెలికితీయడానికి ఈ పోటీలు ఎంతో ఉపయోగకరమని, క్రీడలు%-%చదువు రెండింటినీ సమానంగా స్వీకరిస్తూ ముందుకు సాగాలని సూచించారు. క్రీడల వల్ల సాంఘిక వెనుకబాటుతనం తొలగిపోతుందని, కష్టపడి సాధిస్తే అంతర్జాతీయ గుర్తింపు అందుతుందని ఆమె అన్నారు. మొదటిసారిగా నిర్వహించిన ఈ లీగ్ విజయవంతంగా జరగడం పట్ల అతిథులు సంతోషం వ్యక్తం చేశారు. ఈ పోటీల్లో జిల్లా నలుమూలల నుండి 250 మంది బాలికలు పాల్గొనడం విశేషం. రన్నింగ్, జంపింగ్, త్రోయింగ్ ఈవెంట్లు విజయవంతంగా నిర్వహించగా, విజేతలకు బహుమతులు ప్రదానం చేశారు. ఈ కార్యక్రమంలో ఆర్గనైజ్ సెక్రటరీ కూరపాటి రాజశేఖర్, కోచ్ లక్ష్మణ్, అధికారులు అశోక్, ప్రభుదాస్, డాక్టర్ స్వాములు, గోపాల్ రావు తదితరులు పాల్గొన్నారు.

## రాజమహేంద్రవరం (మధురపూడి) విమానాశ్రయంలో డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్ కు ఘన స్వాగతం..!

### ఎయిర్పోర్టులో ఎమ్మెల్యే బత్తుల బలరామకృష్ణ, శ్రీమతి వెంకటలక్ష్మి, 'రుడా' చైర్మన్ బొడ్డు వెంకటరమణ చౌదరి, కూటమి నాయకుల మర్యాదపూర్వక కలయిక..!!



కోరుకొండ, నేటి శుభోదయ ప్రతినిధి(ఏ.కె): గోదావరి జిల్లా గోపాలపురం నియోజకవర్గం పర్యటనలో భాగంగా జిల్లాకు విచ్చేసిన ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి కొణిదెల పవన్ కళ్యాణ్ కి సోమవారం రాజమహేంద్రవరం (మధురపూడి) విమానాశ్రయంలో ఘన స్వాగతం లభించింది. రాజానగరం శాసనసభ్యులు బత్తుల బలరామకృష్ణ, జనసేన పార్టీ నా సేన కోసం న వంతు రాష్ట్ర కమిటీ కో- ఆర్డినేటర్



శ్రీమతి బత్తుల వెంకట లక్ష్మి పవన్ కళ్యాణ్ను మర్యాదపూర్వకంగా కలుసుకొని స్వాగతం పలికారు. అలాగే రాజమహేంద్రవరం 'రుడా' చైర్మన్, రాజానగరం నియోజవర్గం టిడిపి ఇన్చార్జ్ బొడ్డు వెంకటరమణ చౌదరి కూడా డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్ కి స్వాగతం పలికారు. అదేవిధంగా రాజానగరం నియోజకవర్గ టిడిపి యువ నేత పెందుర్తి



అభిరామ్ పవన్ కళ్యాణ్ ను మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా వారందరితో ఆయన కొద్దిసేపు ఆత్మీయంగా మాట్లాడారు. ఇక్కడి నుంచి ప్రత్యేక కానవాయుల్లో గోపాలపురం నియోజకవర్గానికి బయలుదేరి వెళ్లారు. పవన్ కళ్యాణ్ రాక సందర్భంగా విమానాశ్రయం ఉభయగోదావరి జిల్లాల ఎమ్మెల్యేలు, మంత్రులు, కూటమి నాయకులు, జనసేన పార్టీ కార్యకర్తలు, అభిమానులు, వివిధ శాఖల ఉన్నత అధికారులు, ఉద్యోగులతో కోలాహలంగా మారింది.

# 25 న మహిళా సంఘాలకు వడ్డీ లేని రుణాలు పంపిణీ

### తెలంగాణ రాష్ట్ర డిప్యూటీ సి.ఎం. భట్టి విక్రమార్క మల్లు చీరల పంపిణీ, వడ్డీ లేని రుణాలు, స్కాలర్షిప్ లు, పీఎంఏవై పై వీడియో కాన్ఫరెన్స్ ద్వారా జిల్లా కలెక్టర్లతో సమీక్షించిన డిప్యూటీ సిఎం







ఖమ్మం, నేటి శుభోదయ ::: నవంబర్ 25న ప్రతి అసెంబ్లీ నియోజకవర్గ పరిధిలో మహిళా సంఘాలకు వడ్డీ లేని రుణాలు



పంపిణీ చేయాలని డిప్యూటీ సి.ఎం. భట్టి విక్రమార్క మల్లు తెలిపారు. రాష్ట్ర డిప్యూటీ సీఎం, ఆర్థిక, ప్రణాళిక, ఇంధన శాఖల మంత్రివర్యులు భట్టి విక్రమార్క మల్లు సోమవారం హైదరాబాద్ నుంచి చీరల పంపిణీ, వడ్డీ లేని రుణాలు, స్కాలర్షిప్ లు, పీఎంఏవై పై సీఎస్ కే. రామ కృష్ణారావు, ఇతర ఉన్నతాధికారులతో కలిసి వీడియో కాన్ఫరెన్స్ ద్వారా జిల్లా కలెక్టర్లతో సమీక్షించారు. ఈ సమావేశానికి కలెక్టరేట్ నుంచి జిల్లా కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి, స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ డాక్టర్ పి. శ్రీజతో కలిసి పాల్గొన్నారు. ఈ సందర్భంగా డిప్యూటీ సీఎం మల్లు భట్టి విక్రమార్క మాట్లాడుతూ ఇందిరమ్మ చీరల నాణ్యత పట్ల మహిళల నుంచి మంచి స్పందన లభిస్తుందని అన్నారు.



ప్రతి గ్రామానికి చీరలు చేరే విధంగా సమన్వయంతో పని చేసిన కలెక్టర్లు, ఇతర సిబ్బందికి డిప్యూటీ సీఎం అభినందనలు తెలియజేశారు. ప్రజా ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత పెద్ద ఎత్తున వడ్డీ లేని రుణాలు మహిళలకు పంపిణీ చేస్తున్నామని అన్నారు. రాష్ట్ర వ్యాప్తంగా ఉన్న అన్ని అసెంబ్లీ నియోజకవర్గాల కేంద్రంగా మరో విడత వడ్డీ లేని రుణాల పంపిణీ కార్యక్రమం నవంబర్ 25న చేపట్టాలని, శాసనసభ్యులకు కలెక్టర్లు వెంటనే సమాచారం అందించాలని అన్నారు. అసెంబ్లీ నియోజకవర్గ కేంద్రంలో నిర్వహించే వడ్డీ లేని రుణాల పంపిణీ కార్యక్రమానికి మండల మహిళా సమాఖ్యలను, గ్రామ మహిళా సమాఖ్యలు పెద్ద ఎత్తున పాల్గొనేలా చూడాలని అన్నారు. వడ్డీ లేని రుణాలకు సంబంధించిన నిధులు ఈరోజు విడుదల చేశామని డిప్యూటీ సీఎం తెలిపారు. వడ్డి లేని రుణాల పంపిణీ కార్యక్రమంపై విస్తృత ప్రచారం కల్పించాలని అన్నారు. ప్రతి అసెంబ్లీ సెగ్మెంట్ పరిధిలో ప్రభుత్వం అమలు చేస్తున్న సంక్షేమ కార్యక్రమాల వివరాలు స్థానిక ప్రజా ప్రతినిధులకు అందించాలని అన్నారు. సీఎస్ కే. రామకృష్ణారావు మాట్లాడుతూ 3వ విడత క్రింద మహిళా సంఘాలకు వడ్డీ లేని రుణాలను జిల్లాలోని అసెంబ్లీ నియోజకవర్గం వారీగా ఎమ్మెల్యేలను సమన్వయం చేసుకుంటూ పంపిణీ చేయాలని అన్నారు. వడ్డీ లేని రుణాల కార్యక్రమం పకడ్బందీగా అమలు అవుతుందనే సందేశం మహిళలకు వెళ్ళేలా నవంబర్ 25న మంగళవారం కార్యక్రమం నిర్వహించాలని అన్నారు. జిల్లా కలెక్టర్, అదనపు కలెక్టర్ లు ఒక్కోచోట వడ్డీ లేని రుణాలు పంపిణీ కార్యక్రమంలో పాల్గొనాలని అన్నారు. ప్రీ మెట్రిక్ స్కాలర్షిప్ 9, 10వ తరగతి విద్యార్థులకు అందించడం జరుగుతుందని, దీనికి విద్యార్థులు దరఖాస్తు చేసుకునేలా కలెక్టర్ ప్రత్యేక కార్యాచరణ అమలు చేయాలని అన్నారు. పట్టణ ప్రాంతాల్లో నిర్మించి పంపిణీ చేయకుండా పెండింగ్ ఉన్న డబుల్ బెడ్ రూమ్ ఇండ్ల సంబంధించి పీఎంఏవై అర్బన్ నుంచి నిధులు రాబట్టుకోవాల్సి ఉందని, కేంద్రం నుంచి నిధులు రావాలంటే డబుల్ బెడ్ రూమ్ ఇండ్ల లబ్దిదారులకు పంపిణీ పూర్తి చేయాలని అన్నారు. వీడియో కాన్ఫరెన్స్ అనంతరం జిల్లా కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి మాట్లాడుతూ ఖమ్మం జిల్లాకు చేరుకున్న ఇందిరమ్మ చీరలు గ్రామీణ ప్రాంతాల్లో మహిళలందరికీ పంపిణీ చేయాలని అన్నారు. ప్రతి అసెంబ్లీ నియోజకవర్గం పరిధిలో ప్రత్యేక అధికారి ఆధ్వర్యంలో ప్లానింగ్ తో వడ్డీ లేని రుణాలు పంపిణీ కార్యక్రమం పూర్తి చేయాలని అన్నారు. ఈ సమావేశంలో జిల్లా గ్రామీణ అభివృద్ధి అధికారి సన్యాసయ్య, హౌసింగ్ పిడి శ్రీనివాస్, మహిళా సమాఖ్య సభ్యులు, సంబంధిత అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

# 18 సంవత్సరాలు నిండిన ప్రతి మహిళకు నాణ్యమైన చీరలు పంపిణి

### మహిళా సంక్షేమానికి అధిక ప్రాధాన్యం

### మహిళా పారిశ్రామికవేత్తలను ప్రోత్సహించేందుకు ప్రత్యేక పాలసీ రూపకల్పన

### ఇందిరా మహిళా శక్తి చీరలను పంపిణీ చేసిన మంత్రి దుద్దిల్ల శ్రీధర్ బాబు




పెద్దపల్లి, నవంబర్-24, నేటిశుభోదయ: రాష్ట్ర ప్రభుత్వం మహిళా సంక్షేమానికి అధిక ప్రాధాన్యం కల్పిస్తుందని రాష్ట్ర ఐ.టి, పరిశ్రమలు, శాసనసభ వ్యవహారాల శాఖా మంత్రి దుద్దిళ్ళ శ్రీధర్




బాబు తెలిపారు.సోమవారం పెద్దపల్లి పట్టణంలోని స్వరూప గార్డెన్స్ లో నిర్వహించిన ఇందిరా మహిళా శక్తి చీరల పంపిణీ కార్యక్రమంలో రాష్ట్ర మంత్రి దుద్దిళ్ళ శ్రీధర్ బాబు, జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష, ఎమ్మెల్యేలు చింతకుంట విజయ రమణారావు మక్కన్ సింగ్ రాజ్ ఠాకూర్ లతో కలిసి పాల్గొన్నారు. ఈ సందర్భంగా మంత్రి శ్రీధర్ బాబు మాట్లాడుతూ.... మహిళలకు అధిక ప్రాధాన్యత కల్పిస్తూ ప్రజా ప్రభుత్వం పని చేస్తుందని అన్నారు. మహిళలకు ఉచితంగా బస్సు రవాణా కల్పిస్తే ప్రతిపక్షాలు తట్టుకోలేక పోతున్నాయని, దీని తీవ్రంగా వ్యతిరేకిస్తున్నారని వీరికి జూబ్లీహిల్స్ మహిళలు కర్రు కాల్చి వాత పెట్టారని మంత్రి తెలిపారు. గత 10 సంవత్సరాల పాలనలో ఎప్పుడైనా వడ్డి లేని రుణాలు అందించాలని ఆలోచన పాలకులకు రాలేదని, మన ప్రభుత్వం 5 సంవత్సరాల కాలంలో లక్ష కోట్ల రూపాయలు బ్యాంకు లింకేజ్ ద్వారా వడ్డీ లేకుండా మహిళా సంఘాలకు అందించాలని లక్ష్యంగా పెట్టుకున్నామని అన్నారు. పెద్దపల్లి జిల్లాలో మొదటి ఏడాది వడ్డీ లేని రుణాలు కింద 9 కోట్ల రూపాయలు విడుదల చేసామని, ప్రస్తుత సంవత్సరం మరో 10 కోట్ల రూపాయలు విడుదల చేయబోతున్నామని అన్నారు. 2047 తెలంగాణ రైసింగ్ పాలసీ లో భాగంగా మహిళా పారిశ్రామిక వేత్తలను ప్రోత్సహిస్తూ కోటీశ్వరులను చేసేందుకు చర్యలు చేపట్టామని అన్నారు. మహిళలకు ప్రత్యేకంగా పారిశ్రామిక వాడలలో భూముల కేటాయింపుకు ఆలోచన చేస్తున్నామని అన్నారు. పేద కుటుంబంలోని మహిళలు ఇబ్బందులు పడవద్దని 200 యూనిట్ల ఉచిత విద్యుత్, 500 రూపాయల గ్యాస్ సిలిండర్ సరఫరా చేస్తున్నామని అన్నారు. ఆర్థిక వ్యవస్థను బాగు చేస్తూ ప్రజలకు ఇచ్చిన ప్రతి హామీ నెరవేరుస్తామని మంత్రి తెలిపారు. రాష్ట్రంలోనే మహిళలకు సారే అందించాలని లక్ష్యంతో నాణ్యమైన చీరలను పంపిణీ చేస్తున్నామని అన్నారు. రేషన్ కార్డు లో పేరు ఉన్న ప్రతి ఒక్కరికి చీరలు పంపిణీ చేస్తామని అన్నారు. పట్టణ ప్రాంతంలోని మహిళలకు వచ్చే సంవత్సరం మహిళా దినోత్సవం సందర్భంగా చీరలు పంపిణీ చేయడం జరుగుతుందని అన్నారు. రైతులను ఆదుకునేందుకు ప్రభుత్వం 2 లక్షల రూపాయల పంట రుణమాఫీ, ఎకరానికి 12,000 పెట్టుబడి సహాయం, సన్న వడ్లకు క్వింటాళ్ల 500 రూపాయల బోనస్ వంటి పథకాలను అమలు చేస్తున్నామని అన్నారు. ప్రభుత్వ ఆసుపత్రులను బాగు చేస్తున్నామని అన్నారు. ప్రజలకు ఇచ్చిన మాట ప్రకారం ఆరోగ్యశ్రీ పరిమితి 10 లక్షల రూపాయల పెంచామని అన్నారు. ప్రభుత్వ పాఠశాలలో మౌలిక వసతుల కల్పన పనులు చేపట్టామని, రాబోయే 2 సంవత్సరాల కాలంలో ప్రతి పాఠశాల రూపురేఖలు పూర్తిస్థాయిలో మారుస్తామని అన్నారు. యువతకు నైపుణ్య శిక్షణ, ఉపాధి అవకాశాలు కల్పించేందుకు పెద్దపల్లిలో టాస్క్ రీజినల్ సెంటర్ ఏర్పాటు చేశామని అన్నారు. పెద్దపల్లి ప్రభుత్వ ఆసుపత్రి లో సిటి స్కాన్ సెంటర్ ఏర్పాటుకు చర్యలు తీసుకుంటామని అన్నారు. ప్రజల సంక్షేమానికి పనిచేసే ప్రభుత్వానికి ప్రజలు తమ ఆశీర్వాదం అందించాలని అన్నారు. జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష మాట్లాడుతూ, ప్రభుత్వ ఆదేశాల మేరకు ఇందిరమ్మ చీరల పంపిణీ మొదటి విడత గ్రామీణ ప్రాంతాలలో 18 సంవత్సరాలు నిండిన ప్రతి మహిళకు పంపిణీ చేస్తున్నామని అన్నారు. స్వయం సహాయక మహిళా సంఘాల సిసిలు , విఓ లు ఇందిరమ్మ చీరల పంపిణీ కార్యక్రమం వేగవంతంగా పూర్తి చేసి చీర అందుకున్న ప్రతి మహిళ ఫోటో యాప్ లో నమోదు చేయాలని అన్నారు. పెద్దపల్లి జిల్లా వ్యాప్తంగా మొదటి విడత కింద లక్షా 20 వేల ఇందిరమ్మ చీరలు పంపిణీ చేస్తున్నామని అన్నారు. పెద్దపల్లి ఎమ్మెల్యే చింతకుంట విజయ రమణా రావు మాట్లాడుతూ, గత ప్రభుత్వం బతుకమ్మ చీరల పేరిట నాసిరకం చీరలు పంపిణీ చేసి మహిళలను అగౌరవ పరిచారని అన్నారు. ప్రస్తుత ప్రజా ప్రభుత్వం ప్రత్యేక దృష్టి పెట్టి మంచి డిజైన్ తో నాణ్యమైన చీరలను మహిళలకు అందిస్తున్నామని అన్నారు. గ్రామీణ ప్రాంతాలలో 18 సంవత్సరాలు నిండిన ప్రతి మహిళకు నాణ్యమైన చీరను రేవంతన్న ప్రభుత్వం అందిస్తుందని అన్నారు. వడ్డీ లేని రుణాలు గత ప్రభుత్వం విస్మరిస్తే మన ప్రజా ప్రభుత్వం పెద్దపల్లి నియోజకవర్గ పరిధిలో మహిళలకు వడ్డి లేని రుణాలు పంపిణీ చేసి 4 కోట్ల 73 లక్షల రూపాయల వడ్డీ డబ్బులు మహిళా బ్యాంక్ ఖాతాలలో జమ చేశామని, ప్రస్తుత సంవత్సరానికి మరో 5 కోట్ల 23 లక్షల పైగా వడ్డీ డబ్బులను కూడా మహిళా సంఘాల ఖాతాలలో జమ చేస్తామని అన్నారు.మహిళ సంఘాలలోని మహిళలకు ప్రమాద బీమా, జీవిత బీమా కల్పించామని అన్నారు. సహజ మరణం పొందిన 79 మహిళల యొక్క 2 లక్షల రూపాయల రుణాలు మాఫీ చేశామని, ప్రమాదవశాత్తు 10 మంది మహిళలు మరణిస్తే 10 లక్షల రూపాయల చొప్పున బీమా సొమ్ము కుటుంబ సభ్యులకు అందించామని తెలిపారు. పెద్దపల్లి ప్రభుత్వ ఆసుపత్రి బాగు చేయడం వల్ల ఓపి 3 రేట్లు పెరిగిందని, నెలకు 250 పైగా ప్రసవాలు జరుగుతున్నాయని, గర్భిణీ స్త్రీలకు అవసరమైన టిఫా స్కాన్ ఉచితంగా చేస్తున్నామని అన్నారు. ఆర్థోపెడిక్, కంటి శస్త్ర చికిత్సల విజయవంతంగా జరుగుతున్నాయని అన్నారు. రామగుండం ఎమ్మెల్యే మక్కన్ సింగ్ రాజ్ ఠాకూర్ మాట్లాడుతూ, ప్రతి మహిళ మరో 10 మందికి ఉపాధి అందించే స్థాయికి ఎదిగే దిశగా సహకారం





అందించేందుకు ప్రభుత్వం చర్యలు తీసుకుంటుందని అన్నారు. రైతులు, యువత, కార్మికులు, మహిళల సంక్షేమమే అభ్యున్నతిగా ప్రభుత్వం పనిచేస్తుందని అన్నారు. మహిళా సంఘాలకు లక్ష కోట్ల బ్యాంకు లింకేజీ రుణాలు అందిస్తూ చిన్న, కుటీర పరిశ్రమల స్థాపనలో మహిళలు ముందు ఉండేలా చూస్తున్నామని అన్నారు. మహిళా సంఘాల ఆధ్వర్యంలో అద్దెకు ఆర్టిసి బస్సులు , పెట్రోల్ బంక్ ఏర్పాటు , సోలార్ విద్యుత్ ప్లాంట్ల స్థాపన వంటి అనేక కార్యక్రమాలను అమలు చేస్తున్నామని అన్నారు. ఈ కార్యక్రమంలో గ్రంథాలయ సంస్థ చైర్మన్ అన్నయ్య గౌడ్, ఆర్.డి.ఓ.గంగయ్య, గ్రామీణ అభివృద్ధి అధికారి కాళిందిని, తహసిల్దార్,ఎంపిడిఓ, సంబంధిత అధికారులు, ప్రజా ప్రతినిధులు, మహిళలు, నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## రైతన్న శ్రేయస్సు టిడిపి ప్రభుత్వ లక్ష్యం. టిడిపి మండల అధ్యక్షుడు ఎండి జమాల్ ఖాన్



చింతూరు డివిజన్(నేటి శుభోదయ)నంబరు 24 .: రైతన్న మీకోసం కార్యక్రమంలో భాగంగా సోమవారం చింతూరు మండలంలోని నిమ్మలగూడెం గ్రామంలో రైతుల ఇంటింటికి ప్రచార కార్యక్రమాన్ని నిర్వహించారు. గౌరవ ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు ఆదేశాల మేరకు ఇంటింటికి వెళ్లి ప్రభుత్వ నుండి రైతులకు చేస్తున్న సహాయం,వ్యవసాయ మెలుకువలు,సేంద్రియ ఎరువుల వాడకం పై అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో చింతూరు మండల తెలుగుదేశం అధ్యక్షులు మహమ్మద్ జమాల్ ఖాన్, మాజీ మండల అధ్యక్షులు ఎండి జహంగీర్, బిజెపి మండల అధ్యక్షులు బట్ట లక్ష్మయ్య రాజు, వ్యవసాయ మార్కెట్ కమిటీ మెంబర్ పసుపులేటి సాల్మన్ రాజు, నాయకులు ఎస్కే జానీ, మాజీ సర్పంచ్ సోడా శ్రీనివాసరావు,డి ఎల్ డి ఓ విజయకుమార్, పంచాయతీ కార్యదర్శి మోహన్, విఆర్ఓ రామచంద్రం వివిధ శాఖల అధికారులు పాల్గొన్నారు.

## హిందీ భాష ప్రత్యేకతను తెలిపే గురువుల కాంప్లెక్స్ మీటింగ్.

### గెజిటెడ్ ప్రధానోపాధ్యాయురాలు నిర్మల భాయ్.



ఇబ్రహీంపట్నం (నేటి శుభోదయ)ప్రతినిధి నవంబర్ 24:మంచాల మండలంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల రంగాపూర్ లో హిందీ ఉపాధ్యాయులకు స్కూల్ కాంప్లెక్స్ మీటింగ్ జరిగింది. పాఠశాల కోర్సు డైరెక్టర్ గెజిటెడ్ ప్రధానోపాధ్యాయులు నిర్మలా బాయి శిక్షణ విషయములో ఉపాధ్యాయులకు పలు సూచనలు చేసారు. ఉపాధ్యాయులు నిరంతర విద్యార్థి గా తమ జ్ఞానాన్ని పెంచుకొని విద్యార్థులకు విద్యబుద్దులు నేర్పించి చక్కని పౌరులుగా తీర్చి దిద్దాలన్నారు. పాఠశాల సముదాయ సమావేశములో పాల్గొన్న ఉపాధ్యాయులు ప్రధానోపాధ్యాయులు నిర్మలా బాయి ని శాలువాతో ఘనంగా సన్మానించారు. ఇట్టి కార్యక్రమం లో రిసోర్స్ పర్సన్స్ డాక్టర్ ఎమ్. డి. అజ్మత్ ఖాన్, శ్రీకాంత్, డాక్టర్ జగన్నాథ్ శర్మ, వెంకటస్వామి, గోపాల్ మరియు మహిళా టీచర్లు పాల్గొన్నారు.

## ఆరో విడత స్వచ్ఛభారత్ కార్యక్రమం





మాచర్ల ఆర్ సి ఇంచార్జ్ నవంబర్ 24(నేటి శుభోదయ): పల్నాడు జిల్లా మాచర్ల నియోజకవర్గం శ్రీ రామకృష్ణ సేవా సమితి మాచర్ల వారి ఆధ్వర్యంలో స్వచ్ఛభారత్ కార్యక్రమంలో భాగంగా స్వర్ణాంధ్ర ,స్వచ్ఛ్ ఆంధ్ర కార్యక్రమం మాచర్ల పోలీస్ స్టేషన్ ఎదురుగా ఉన్న పార్కింగ్ స్థలంలో నిర్వహించినట్లు శ్రీ రామకృష్ణ సేవాసమితి అధ్యక్షుడు మెట్టు గోవిందరెడ్డి తెలిపారు. 23. 11. 2025 ఆదివారం ఉదయం 7 గంటల నుండి 10 గంటల వరకు ఈ స్వర్ణాంధ్ర , స్వచ్ఛ్ ఆంధ్ర కార్యక్రమం నిర్వహించినట్లు గోవిందరెడ్డి తెలిపారు. మాచర్ల పోలీస్ స్టేషన్ ఎదురుగా ఉన్నటువంటి స్థలములో ఇంతకుముందు చాలా అసభ్యంగా ఉన్న విషయం గమనించిన మాచర్ల పట్టణ సి ఐ వెంకటరమణ, శ్రీ రామకృష్ణ సేవా సమితి అధ్యక్షులు మెట్టు గోవిందరెడ్డి ని పిలిపించి ఈ ఏరియా మొత్తం ఒక పార్కు లాగా తయారు చేయాలని చెప్పగా మెట్టు గోవింద్ రెడ్డి వెంటనే స్పందించి సుమారు లక్ష రూపాయలు ఖర్చు పెట్టి ఆ స్థలం లోని పిచ్చి మొక్కలను, ముళ్ళ చెట్లను తొలగించి పాత మట్టిని తీసివేసి కొత్తగా మొక్కల మట్టినీ తోలించి అంత శుభ్రం చేశారు. అనంతరం పర్యావరణ పరిరక్షణలో భాగంగా స్వచ్ఛ భారత లక్ష్యంగా, స్వర్ణాంధ్ర ధ్యేయంగా స్వచ్ఛందరే ధ్యేయంగా పార్కులో కొత్త మొక్కలు నాటి అనంతరం చుట్టూ ఫెన్సింగ్ వేసి పెయింట్ వేసి నీటుగా చేసినట్లు మెట్టు గోవింద రెడ్డి తెలిపారు .పచ్చని చెట్లు, పచ్చని పంట పొలాలు ,గలగల పారే సెలయేర్లు ఇవి ప్రకృతి మనకి ఇచ్చిన సంపదని వీటిని భాగితరాల వారికి మనం అందించాలని అప్పుడే మనం పర్యావరణాన్ని కాపాడిన వారు అవుతామాని ఈ సందర్భంగా గోవింద రెడ్డి తెలియజేశారు. ఈ కార్యక్రమంలో మహిళలు, చిన్నారులు, సీనియర్ సిటిజన్స్ స్వచ్ఛందంగా పాల్గొనుట చాలా ఆనందంగా ఉందని ప్రతి ఒక్కరు కూడా తమ ఇంటితోపాటు పరిసరాలను శుభ్రంగా ఉంచుకొని మంచి మొక్కలను నాటి సంరక్షించినప్పుడే ఆరోగ్యంగా జీవించినప్పుడే మహానుభావులు కన్న కలలు నిజమవుతాయని గోవిందరెడ్డి తెలిపారు. అంతేకాకుండా మానవసేవే, మాధవ సేవ అన్న స్వామి వివేకానంద స్ఫూర్తితో, పరిశుభ్రత లోని పరమాత్ముడు ఉన్నాడు మహాత్మా గాంధీ స్ఫూర్తితో ప్రధానమంత్రి నరేంద్ర మోడీ యొక్క స్ఫూర్తితో మరియు ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడు యొక్క స్ఫూర్తితో ప్రతి ఆదివారం ఉదయం ఏడు గంటల నుండి 10 గంటల వరకు స్వచ్ఛందంగా స్వచ్ఛభారత్ కార్యక్రమం నిర్వహిస్తున్నామని ఈ కార్యక్రమంలో ఎవరైనా స్వచ్ఛందంగా పాల్గొన్న తలచిన వారు 944 000 6813 మరియు 934616 2835 లను సంప్రదించగలరు. ఈ కార్యక్రమంలో పి హరిబాబు ఏ రాజేశ్వరి గుంటూరు ప్రభావతి మంగిరెడ్డి సాల్మన్ ఖాన్ మరియు చిన్నారులు పాల్గొన్నారు.

## కారంపూడి పల్నాటి ఉత్సవాలలో ఆపశ్రుతి

### విద్యుత్ షాక్ కు గురైన ఇద్దరు ఆచరవంతులు

### ఒకరు మృతి మరొకరి పరిస్థితి విషమం

### మృతుడు చిలకలూరిపేటకు చెందిన పల్లపు. జాలనరసింహం గా గుర్తింపు

### మరొకరి పరిస్థితి విషమం గుంటూరు తరలింపు



మాచర్ల ఆర్ సి ఇంచార్జ్ నవంబర్ 24(నేటి శుభోదయ): కారంపూడి పల్నాటి వీరుల ఉత్సవాల చివరిరోజు అయిన కల్లిపాడు రోజు ఆపశ్రుతి చోటు చేసుకోవటం దురదృష్టకరం అని దైవలు కడిగేందుకు ఆచరవంతులు నాగులేరులో దిగడంతో అదే సమయంలో విద్యుత్ వైర్ తగిలి నాగులేరులో పడటంతో ఇద్దరు ఆచరవంతులు విద్యుత్ షాక్ కు గురయ్యారు అని చిలకలూరిపేట కు చెందిన పల్లపు. జాలనరసింహం (45) మృతి చెందడంతో తీవ్ర దిగ్భ్రాంతికి గురయ్యానని, మరొకరు ప్రకాశం జిల్లా పుల్లలచెరువుకు చెందిన ఆచరవంతుడు అంకారావు కి తీవ్ర గాయాలు కావటం తనను కనిచివేసిందని పత్రికా విలేకరుల సమావేశంలో యాగంటి మల్లికార్జున్ రావు వెల్లడించారు.. అంకారావు పరిస్థితి విషమంగా ఉండటంతో మెరుగైన చికిత్స కోసం గుంటూరు తరలించారని మాచర్ల ఎమ్మెల్యే జూలకంటి బ్రహ్మానంద రెడ్డి ఇప్పటికే వైద్యులతో మాట్లాడి మెరుగైన చికిత్స అందించాలి అని కోరడం జరిగింది అని యాగంటి గారు వెల్లడించారు.. విద్యుత్ శాఖ అధికారులతో ఈరోజు యాగంటి గారు ఫోన్లో సంభాషించి విద్యుత్ శాఖ నుంచి చనిపోయిన నరసింహం కుటుంబానికి నష్టపరిహారం అందిస్తారా అని తెలుసుకోగా విద్యుత్ శాఖ వారు 5 లక్షలు అందించడం జరుగుతుందని మరియు తీవ్రంగా గాయపడిన అంకారావు గారి కూడా గాయాలు తీవ్రతలు బట్టి రెండు నుంచి మూడు లక్షలు ఇవ్వటం జరుగుతుందని విద్యుత్ శాఖ అధికారులు తెలియజేశారని అలాగే కూటమి ప్రభుత్వం ముఖ్యమంత్రి నారాకూటమి ప్రభుత్వం ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు గారు కూడా వారి కుటుంబానికి అండగా ఉండి న్యాయం చేస్తారని యాగంటి మల్లికార్జున రావు గారు పత్రికా విలేకరులకు తెలియజేశారు..

## అన్యక్రాంతం అయిపోతున్న ప్రభుత్వ భూములకు రక్షణ కల్పించాలి

### ప్రజావాణిలో ఫిర్యాదు చేసిన తెలంగాణ భూముల

### పరిరక్షణ సమితి కోశాధికారి మంద లింగం.

### ప్రభుత్వ భూములను కాపాడాలంటూ కలెక్టర్ కు వినతి పత్రం.

### ప్రభుత్వ భూములను కబ్జా చేస్తే అధికారులు ఎందుకు చర్యలు తీసుకోవడం లేదు.



ఇబ్రహీంపట్నం (నేటి శుభోదయ) ప్రతినిధి నవంబర్ 24: యాచారం మండలం,మాల్ గ్రామపంచాయతీ నల్లవెల్లి రెవెన్యూ సర్వేనెంబర్ 640,567,531 ప్రభుత్వ భూములలో జరిగిన కబ్జా విషయమై తెలంగాణ భూముల పరిరక్షణ సమితి కోశాధికారి మందలింగం సోమవారం రంగారెడ్డి జిల్లా కలెక్టర్ కార్యాలయంలో జరిగిన ప్రజావాణిలో కలెక్టర్ సి.నారాయణ రెడ్డి ని కలిసి ఫిర్యాదు చేశారు.మాల్ గ్రామపంచాయతీ ప్రభుత్వ భూమి సర్వే నెంబర్ 640 కబ్జాకు గురి కావడంతో గతంలో మాల్ గ్రామ ప్రజలు రెవెన్యూ అధికారులకు ఫిర్యాదు చేయడంతో అట్టి భూమిని సర్వే చేసి హద్దులు నిర్మించడంతో,పక్కనే ఆనుకొని ఉన్న ప్రైవేటు వెంచర్ నిర్వాహకులు తమ స్వార్థం కోసం అధికారులతో చేతులు కలిపి మరల సర్వే చేసి ప్రభుత్వ భూమిని కబ్జా చేయడం జరిగింది అని,ఇట్టి విషయం మీద గతంలో జరిగిన ప్రజావాణి కార్యక్రమంలో దాదాపు 8 సార్లు ఫిర్యాదు చేయడం జరిగింది అన్నారు.కానీ అధికారులు ఇప్పటివరకు ఎలాంటి చర్యలు తీసుకోలేదన్నారు.అలాగే సర్వేనెంబర్ 567,531లలో ప్రభుత్వ భూమిని కబ్జా చేసి సర్వే నెంబర్ వేయకుండా గ్రామపంచాయతీ నుండి అక్రమంగా ఇంటి నెంబర్లను సృష్టించి డాక్యుమెంట్లను తయారుచేసి రిజిస్ట్రేషన్ చేసుకుని దర్జాగా అమ్మకాలు,కొనుగోలు జరుపుతున్నారన్నారు.ఈ విషయంమై గతంలో జరిగిన ప్రజావాణి కార్యక్రమంలో ఫిర్యాదు ఇవ్వడం జరిగింది.కానీ అధికారులు ఎలాంటి చర్యలు తీసుకోలేదు అన్నారు.ప్రభుత్వ భూములను కబ్జా చేస్తే అధికారులు ఎందుకు చర్యలు తీసుకోవడం లేదు అని ఆయన ప్రశ్నించారు.ఈ అక్రమ భూ కబ్జాపై వెంటనే అధికారులు స్పందించాలని ఇందులో ఎవరి పాత్ర ఉన్న ప్రభుత్వ భూమిని కాపాడే వరకు మా ఉద్యమం కొనసాగుతుందని లింగం అన్నారు.కోట్లాది రూపాయల విలువ చేసే ప్రభుత్వ భూములను ప్రైవేటు వ్యక్తులు ఆక్రమించుకొని ఉంటే పట్టించుకోని స్థానిక నేతలు,అధికారులను చూస్తుంటే పలు అనుమానాలకు తావిస్తుందని ఆయన అన్నారు.మూడు రోజుల్లో అధికారులు భూమిని స్వాధీనం చేసుకోకపోతే పెద్ద ఎత్తున ఆందోళనలు చేపడతామని మంద లింగం ఈ సందర్భంగా హెచ్చరించారు.


ESTD: 2024 Regd No:705/2024
భూముల పరిరక్షణ సమితి తెలంగాణ
BHOOMULA PARIRAKSHANA SAMITHI TELANGANA

# మాట నిలబెట్టుకున్న రాష్ట్ర ఉపముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్

### ఐ.ఎస్. జగన్నాథపురం శ్రీ లక్ష్మీ నరసింహస్వామి ఆలయ అభివృద్ధి పనులకు శ్రీకారం

### రూ.8.7 కోట్ల విలువైన అభివృద్ధి పనులకు శంకుస్థాపనలు

### ఆలయ విస్తరణకు 30 ఎకరాల భూమి కేటాయింపు



ఏలూరు, నేటి శుభోదయ ::: ( మాధవరావు యెగినాటి, నేటి శుభోదయ, ఆంధ్రప్రదేశ్, తెలంగాణ రాష్ట్రాల కో ఆర్డినేటర్) ::: రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ ఇచ్చిన మాట నిలబెట్టుకున్నారు. గత పర్యటనలో ఏలూరు జిల్లా, ఐ.ఎస్. జగన్నాథపురం శ్రీ లక్ష్మీ నరసింహస్వామి వారి దర్శనానికి వచ్చిన సందర్భంలో ఆలయ అభివృద్ధికి కృషి చేస్తానని, ఆలయ ప్రదక్షిణ మండప నిర్మాణంతోపాటు గ్రామం నుంచి కొండ



పైకి వెళ్లేందుకు రోడ్డు నిర్మింపచేస్తానని హామీ ఇచ్చారు. ఆలయ అభివృద్ధి అంశాన్ని మంత్రివర్గం దృష్టికి తీసుకువెళ్లారు. ఆలయ అభివృద్ధికి ప్రత్యేక నిధుల కేటాయించాలని ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు ని, దేవాదాయ శాఖ మంత్రి ఆనం



రామనారాయణ రెడ్డి ని కోరారు. ఇందుకు అనుగుణంగా ఆలయ అభివృద్ధికి రూ. 8.7 కోట్ల నిధులు ప్రభుత్వం నుంచి మంజూరు చేయించారు. ఆలయానికి అనుబంధంగా అభివృద్ధి పనులు



చేపట్టేందుకు 30 ఎకరాల భూమిని ప్రభుత్వం నుంచి ఇప్పించారు. సోమవారం ఐ.ఎస్.జగన్నాథపురం పర్యటనలో భాగంగా జిల్లా ఇంఛార్జ్ మంత్రి నాదెండ్ల మనోహర్ తో కలసి శ్రీ లక్ష్మీ నరసింహస్వామి వారిని దర్శించుకున్న అనంతరం రూ. 3.5 కోట్ల దేవాదాయ శాఖ నిధులతో ఆలయ ప్రాంగణంలో నిర్మించనున్న ప్రదక్షణ మండపానికి, రూ. 3.7 కోట్ల పంచాయతీరాజ్ రోడ్ అసెట్స్ నిధులతో ఐ.ఎస్. జగన్నాథపురం గ్రామం నుంచి ఆలయానికి వెళ్లేందుకు నూతన రహదారి నిర్మాణానికి శంకుస్థాపన చేసి, శిలాఫలకాలు ఆవిష్కరించారు. దీంతో పాటు ఇప్పటికే ఆర్ అండ్ బి శాఖ సహాయంతో పొంగుటూరు, లక్కవరం మధ్య గోతుల మయంగా ఉన్న రహదారికి రూ.1.5 కోట్లతో మరమ్మతులు చేయించారు. ఏలూరు జిల్లా పర్యటనలో భాగంగా ఈ రహదారిని పరశీలించారు.

### 30 ఎకరాల భూమి పత్రాలు ఆలయ అధికారులకు అందజేత

శతాబ్దాల చరిత్ర కలిగిన శ్రీ లక్ష్మీ నరసింహస్వామి ఆలయాన్ని అభివృద్ధి చేసే దిశగా కూటమి ప్రభుత్వం అడుగులు వేస్తోంది. పవన్ కళ్యాణ్ గత పర్యటన సందర్భంగా ఆలయ పరిసరాల్లో అభివృద్ధి పనులు చేపట్టేందుకు ప్రభుత్వం నుంచి భూమి ఇప్పిస్తానని మాటిచ్చారు. ఇచ్చిన మాట ప్రకారం 30 ఎకరాల భూ కేటాయింపుకి సంబంధించిన పత్రాలు సోమవారం పవన్ కళ్యాణ్ ఆలయ







అధికారులకు అందజేశారు. ఇచ్చిన మాట నిలబెట్టుకున్న పవన్ కళ్యాణ్ కి చుట్టు పక్కల గ్రామాల ప్రజలు హర్షధ్వానాలతో ధన్యవాదాలు తెలియజేశారు.

### పూల వర్షం, హారతుల స్వాగతం

అంతకు ముందు పలు అభివృద్ధి కార్యక్రమాలకు శ్రీకారం చుట్టేందుకు ఐ.ఎస్. జగన్నాథపురం వచ్చిన పవన్ కళ్యాణ్ కి ప్రజలు దారి పొడవునా పూల వర్షంతో స్వాగతం పలికారు. రాజవరం, యర్రంపేట, గవరవరం, ఐ.ఎస్. జగన్నాథపురం గ్రామాల్లో ఆడపడుచులు పవన్ కళ్యాణ్ కి హారతులతో స్వాగతం పలికారు. ప్రతి ఒక్కరికీ అభివాదం చేస్తూ పవన్ కళ్యాణ్ ముందుకు సాగారు. పలువురు తమ సమస్యలను తెలియచేసేందుకు ముందుకు రాగా వారి వద్దకు వెళ్ళి వినతి పత్రాలు స్వీకరించి, వివరాలు తెలుసుకున్నారు. తిరుగు ప్రయాణంలో పొలాల్లో పని చేసుకుంటున్న కూలీలను ఆప్యాయంగా పలకరించి, వారితో ఫొటోలు దిగారు.

## మహారాష్ట్ర, మధ్యప్రదేశ్, చత్తీస్గఢ్ రాష్ట్రాల ముఖ్యమంత్రులకు మావోయిస్టుల లేఖ

# ఫిబ్రవరి 15 వరకు గడువు ఇవ్వండి

ఖమ్మం, చింతూరు, నేటి శుభోదయ ::: భద్రత దళాలు చేపడుతున్న చరమాంకానికి ఆపరేషన్ కగార్ చేరింది. ఓవైపు దండకారణ్యంలో వరుస ఎన్కౌంటర్లు, మరోవైపు అగ్ర నేతలలొంగబాట్లు జరుగుతున్న వేళ మహారాష్ట్ర, చత్తీస్గఢ్, మధ్యప్రదేశ్ రాష్ట్రాల మావోయిస్టు కమిటీ బాధ్యులు అనంత్ పేరుతో సంచలన లేఖ విడుదల చేసింది. ఆ లేఖలో మూడు రాష్ట్రాల ముఖ్యమంత్రులకు కీలక అభ్యర్థన చేసింది. ప్రపంచవ్యాప్తంగా మారుతున్న పరిస్థితుల దృష్ట్యా సాయుధ పోరాటాన్ని తాత్కాలికంగా నిలిపివేయాలని మావోయిస్టు పార్టీ కేంద్ర కమిటీ సభ్యుడు, పొలిట్ బ్యూరో సభ్యుడు సోను దాదాతో పాటు, మూడు రాష్ట్రాల ప్రతినిధి అయిన చంద్రన్న ఆయన నిర్ణయాన్ని బలపరిచారని పేర్కొన్నారు. అదేవిధంగా మహారాష్ట్ర మధ్యప్రదేశ్ చత్తీస్గఢ్ జోనల్ కమిటీ కూడా ఆయన ఆయుధాలు వదిలేసి జనజీవన స్రవంతిలోకి రావాలని కోరుకుంటున్నామని పేర్కొన్నారు. మహారాష్ట్ర మధ్యప్రదేశ్ చత్తీస్గఢ్ మూడు రాష్ట్రాల ప్రభుత్వాలు తమకు సమయం ఇవ్వాలని అభ్యర్థిస్తున్నామని పేర్కొన్నారు. ఆయుధాలు వదిలేసి అంశంలో సమిష్టిగా నిర్ణయం తీసుకోవడానికి కొంత సమయం పడుతుందని15 ఫిబ్రవరి 2026 వరకు సమయం ఇవ్వాలని కోరారు. తాము సమయం అడిగే విషయంలో ఎలాంటి ఉద్దేశం లేదన్నారు. కేంద్ర ప్రభుత్వం మావోయిస్టులా నుంచి వేతకు31 మార్చి2026 వరకు గడువు విధించిందని అప్పటివరకు మూడు రాష్ట్రాల ప్రభుత్వాలు


भारत की कम्युनिस्ट पार्टी (माओवादी)
COMMUNIST PARTY OF INDIA (MAOIST)

సంయమనం పాటించాలని లేఖలో ప్రస్తావించారు.

### ఖచ్చితమైన తేదీని త్వరలో ప్రకటిస్తాం

ఇక రాబోయే పీపుల్స్ లేబరేషన్ గేరెల్లా ఆర్మీ ( పి ఎల్ జి ఏ ) వార్షికోత్సవాల నేపథ్యంలో ఎలాంటి ఆపరేషన్ నిర్వహించకూడదని మూడు రాష్ట్రాల ప్రభుత్వాలకు ఎం ఎం సి కమిటీ విజ్ఞాపన చేసింది. అదేవిధంగా ఎంఎంసీ జోన్ పరిధిలోని దళ సభ్యులంతా కార్యక్రమాలను నిలిపి శ్రేయ బోతున్నట్లు తెలిపారు. ఈ లేఖలోని సందేశాన్ని వీలైనంత త్వరగా ప్రసారమాధ్యమాల ద్వారా ఆయా ప్రభుత్వాల ద్వారా అప్పుడు తమ సహచరులకు సమాచారం తెలుస్తుందని పేర్కొన్నారు. లొంగిపోయే ముందు మూడు రాష్ట్రాల కొంతమంది ప్రజాప్రతినిధులు, జర్నలిస్టులతో సమావేశం అయ్యే అవకాశాన్ని కల్పించాలని విజ్ఞప్తి చేశారు. తద్వారా తాము సామూహికంగా ఆయుధాలు వదిలి పునరావాస ప్రణాళికను అంగీకరించేందుకు ఒక నిర్దిష్టమైన తేదీని ప్రకటించగలమని ఆశాభావం వ్యక్తం చేశారు. ఈ ప్రక్రియ అంతా భద్రతాభారతాలు తాత్కాలికంగా కార్యకలాపాలను నిలిపివేస్తే సాధ్యమవుతుందని తెలిపారు. త్వరలోనే తాము ఆయుధాలు విడిచే తేదీని ప్రకటిస్తామని పేర్కొన్నారు. తమ వార్తలను జర్నలిస్టులు ఎప్పటికప్పుడు యూట్యూబ్ వివిధ ఛానల్లో మహారాష్ట్ర, మధ్యప్రదేశ్ రాష్ట్రాలలో లాగే ఎం ఎం సి జోన్లో తమ పాత్రలను పోషించాలని కోరారు.

# మహిళల అభ్యున్నతికి పెద్దపీట

### షాద్ నగర్ ఎమ్మెల్యే "వీర్లపల్లి శంకర్"

### నియోజకవర్గానికి 92 వేల ఇందిరమ్మ చీరలు

### మొదటి విడతలో 50 వేల ఇందిర చీరలు పంపిణీ

### మహిళల ఆత్మగౌరవానికే ప్రతికగా ఇందిరమ్మ చీరలు

### గత ప్రభుత్వం ఇచ్చిన చీరలు పంటచేలకు రక్షణగా నిలిచాయి

### షాద్ నగర్ లో ఇందిరమ్మ చీరల పంపిణీ కార్యక్రమంలో ఎమ్మెల్యే వ్యాఖ్యలు



షాద్నగర్ నియోజకవర్గం నేటి శుభోదయ ప్రతినిధి నవంబర్ 24 : మహిళల ఆత్మగౌరవాన్ని ఇనుమడింపజేసేలా రాష్ట్ర ప్రభుత్వం ఇందిరమ్మ చీరల పంపిణీ కార్యక్రమం నిర్వహిస్తోందని, రాష్ట్ర ప్రభుత్వ రంగ సంస్థల చైర్మన్, షాద్ నగర్ ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్ అన్నారు. గ్రామీణ ప్రాంత మహిళలకు ఇందిరమ్మ చీరల పంపిణీ కార్యక్రమాన్ని సోమవారం షాద్ నగర్ నియోజకవర్గం కేంద్రమైన మండల పరిషత్ కార్యాలయం సమావేశ మందిరంలో ఆయా మండలాల అధికారుల సమక్షంలో పంపిణీ చేపట్టారు. ఈ కార్యక్రమానికి పెద్ద ఎత్తున మహిళా సమాఖ్య సభ్యురాలు అదేవిధంగా మహిళలు పెద్ద ఎత్తున హాజరయ్యారు.

షాద్నగర్ నియోజకవర్గలో ప్రతి గ్రామంలో ఇందిరమ్మ చీరల పంపిణీ అట్టహాసంగా ప్రారంభించారు.

ఈ కార్యక్రమానికి అసిస్టెంట్ ప్రాజెక్ట్ డైరెక్టర్ జోజయ్య, మార్కెట్ కమిటీ చైర్పర్సన్ సులోచన కృష్ణారెడ్డి, మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ మహమ్మద్ అలీ ఖాన్ బాబర్, మాజీ జెడ్పిటిసిలు తాండ్ర విశాల శ్రావణ్ రెడ్డి, మండల పార్టీ అధ్యక్షులు శ్రీకాంత్ రెడ్డి, బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షుడు మదలాపురం బాలరాజు గౌడ్, షాద్ నగర్ మైనార్టీ నేతలు జమ్రుద్ ఖాన్, ఎండి సర్వర్ పాషా, మొహమ్మద్ ఇబ్రహీం, మహిళా సమాఖ్య నాయకురాలు అరుంధతి రెడ్డి, రఘునాయక్, వీరేశం, జగదీశ్వరప్ప, శ్రీధర్ రెడ్డి, హరీందర్ రెడ్డి, జంగా నరసింహా యాదవ్, హాజిపల్లి సుదర్శన్ స్థానిక ఎమ్మార్వో నాగయ్య, ఎంపీడీవో బన్సిలాల్ తదితరులతో పాటు ఏపీఎం భగవంతు తదితరులు హాజరయ్యారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే శంకర్ ఇందిరమ్మ చీరలను పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ మహిళల అభ్యున్నతికి తమ ప్రభుత్వం ఎనలేని ప్రాధాన్యత ఇస్తోందని అన్నారు. కోటి మంది మహిళలను కోటీశ్వరులను చేయాలనే సంకల్పంతో అనేక కార్యక్రమాలు అమలు చేస్తోందని గుర్తు చేశారు. ఎలాంటి విమర్శలకు ఆస్కారం లేకుండా, తప్పిదాలు, లోటుపాట్లకు తావులేకుండా అర్హులైన ప్రతీ మహిళకు ఇందిరమ్మ చీరలు పంపిణీ అయ్యేలా పారదర్శకంగా, ప్రణాళికాబద్ధంగా కృషి చేయాలని అధికారులకు సూచించారు. కుటుంబ అభ్యున్నతిలో మహిళలే కీలకమని, భవిష్యత్ తరాల బాగు కోసం పిల్లలను చక్కగా చదివించాలని హితువు పలికారు. ప్రతీ మహిళకు పార్టీలకు అతీతంగా ఇందిరమ్మ చీరలు అందించాలని ప్రభుత్వ ఆదేశాల మేరకు నియోజకవర్గంలో చీరల పంపిణీకి అవసరమైన చర్యలు తీసుకున్నామని తెలిపారు. నియోజకవర్గంలోని ఆరు మండలాలకు 92 వేల చీరలు ప్రభుత్వం పంపిణీ చేయబోతుందని, ఇందులో మొదటి విడుదల 50 వేల చీరలు ప్రస్తుతం గ్రామీణ ప్రాంత మహిళలకు తొలి విడతలో చీరలను పంపిణీ చేస్తున్నారని, ఆయన వివరించారు. గతంలో గతంలో ప్రభుత్వం ఇచ్చిన పంటచేలా రక్షణకు కట్టుకున్నారని అలా కాకుండా ఇప్పుడు ప్రభుత్వం ఎంతో జాగ్రత్తలు తీసుకుని సిరిసిల్ల చేనేత కార్మికుల ద్వారా చీరలను తయారు చేయించి ప్రత్యేకంగా ఇందిరమ్మ చీరలను మహిళలకు అందజేస్తున్నామని అన్నారు. నేత కార్మికులకు ఈ పనులు అప్పజెప్పినందుకు ఎంతో నాణ్యంగా చీరలు తయారు చేయడం జరిగిందని దీంతో ఆలస్యం జరిగినందుకు దసరాకు మహిళలకు చీరలు ఇవ్వలేదని ఇప్పుడు మంచి చీరలను పంపిణీ చేస్తున్నామని అన్నారు. ఇంకా ప్రభుత్వం రేషన్ కార్డులు, ఇందిరమ్మ ఇండ్లు తదితర వాటిని ప్రభుత్వం మహిళల పేరుతోనే మంజూరు చేస్తోందని, మహిళల అభ్యున్నతికి పెద్దపీట వేస్తోందని అన్నారు. అర్హులైన వారందరికీ చీరలు పంపిణీ జరిగేలా పక్కాగా పర్యవేక్షణ చేయాలని ఎమ్మెల్యే స్థానిక అధికారులకు సూచించారు..

Printed Published and owned by Gongura Srinivas Rao, Printed at M R Publications, # 6-3-1880, Vanasthalipuram, Ranga Reddy (Dist), Telangana 500070. at H.No 8-7-12/671, Sai Colony, Madhuban Colony, Rajendranagar, Ranga Reddy District, Telangana-500077, Editor: Gongura Srinivas Rao RNI Title Code :- RNI TELTEL/2024/89620

# నేనుమీరైతు బిడ్డనే!..

## రైతన్నా!మీకోసం కార్యక్రమంలో అధికారులు నాయకులు
## ఎం.పి.డి.వో!ఇమ్మానియల్...
## తెలుగుదేశం పార్టీ అధ్యక్షులు బొర్రా నరేష్ కుమార్...



వి.ఆర్.పురం,నవంబర్24(నేటి శుభోదయ ప్రతినిధి) రైతన్నా మీరు చంటోడ్ని పండించే ప్రతీగింజ రాష్ట్రానికి ఎంతో బలంఇస్తుందనిఇదిమామాటలుకాదని, స్వయంగా ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు, మాటలని,ఎం.పి.డి.వో, ఇమ్మానియల్, తెలుగుదేశం పార్టీ అధ్యక్షులు బొర్రా నరేష్ కుమార్, చెప్పారు.సోమవారం! రైతు సంబంధిత వారోత్సవాలు పురస్కరించుకుని వారు మాట్లాడుతూ,ప్రభుత్వ ఆదేశానుసారం రైతన్నామీ కోసం వారోత్సవాలు నిర్వహిస్తున్నామని,దీనిలో భాగంగా!నేటి నుండి అంటే నవంబర్ 24 నుండి 29 వరకు రైతులకు సంబంధించి వారోత్సవాలు జరుగుతున్నాయని వివరించారు.6 రోజుల పాటు నిర్వహించే ఈకార్యక్రమంలో మండలంలోని ప్రతీ రైతు కుటుంబం రానున్న ఐదేళ్ళ కాలంలో!రైతును రాజును చేసేందుకు రాష్ట్ర ప్రభుత్వం అమలుచేస్తున్న 5 విధానాలతో కూడిన వివిధ అంశాలపై రైతులకు వివరించవలసిఉంటుందని వారు సూచిస్తున్నారు.ఈ రైతును రాజును,చేసే అద్భుతమైన కార్యక్రమాలకి,మండల స్థాయి అధికారులు,సచివాలయ సిబ్బంది,రైతు సేవాకార్యక్రమాల వారిగా గ్రూప్ లుగా!ఏర్పడి రోజుకు సుమారు 90 మంది రైతు కుటుంబాలను సందర్శించడం జరుగుతుందన్నారు. రైతులకు అన్నీ సౌకర్యాలు కల్పించాలనే లక్ష్యంతో మహత్తరమైన కార్యక్రమానికి శ్రీకారం చుట్టిందన్నారు .(1:-ప్రతీ రైతు మొబైల్ నెంబర్ ఫార్మర్ ఆప్ ఇన్స్టాల్ చేయాలని అందుకు వ్యవసాయ అధికారులు చొరవ చూపుతారని చెప్పారు.(2:-రైతులకు అన్నదాత శు ఖీభవ,డబ్బులు జమ అయ్యాయా లేదా అధికారులు విచారణ చేస్తారనిఅన్నారు.(3:-ప్రకృతి వ్యవసాయ పద్ధతులపై అవగాహన కల్పిస్తారని,ఆ దిశగా రైతులకు



ప్రోత్సాహకాలు అంథ జేస్తామని సూచించారు.(4:-నీటి భద్రత/డిమాండ్ ఆధారిత పంటలు!అగ్రిటెక్,ఫుడ్ ప్రాసెసింగ్,ప్రభుత్వ మద్దతు,పాడి పంటలకు,రైతులకు,ప్రభుత్వం అండగా ఉంటుందని తెలిపారు.(5:-వ్యవసాయ పనులకు ఉపయోగించే,యంత్రాలు అవసరాన్ని బట్టి అందించేందుకు ప్రభుత్వం సిద్ధంగా ఉందన్నారు.ఈ కార్యక్రమంలో రైతులు,అధికారులు, నాయకులు పాల్గొన్నారు.

# ధాన్యం సేకరించిన 48 గంటల్లో రైతుల ఖాతాలోకి సొమ్మును జమ చేసిన ఘనత కూటమి ప్రభుత్వానిది...

## రాజవోలు గ్రామంలో రైతన్న మీకోసం కార్యక్రమంలో పాల్గొన్న ఎమ్మెల్యే 'గోరంట్ల'...



రాజమహేంద్రవరం, నేటి శుభోదయ ప్రతినిధి (ఏ.కె): రైతులు వద్దనుండి ధాన్యం సేకరించిన 48 గంటల్లో రైతుల ఖాతాలకు సొమ్మును జమ చేసిన ఘనత కూటమి ప్రభుత్వానిదని, రైతు సంక్షేమమే ధ్యేయంగా కార్యాచరణతో ముందుకు వెళుతున్నామని రాజమహేంద్రవరం రూరల్ శాసనసభ్యులు గోరంట్ల బుచ్చయ్య చౌదరి పేర్కొన్నారు. రైతన్న మీకోసం వారోత్సవాలు కార్యక్రమంలో భాగంగా రూరల్ మండలం రాజవోలు గ్రామంలో రైతులతో సమావేశం నిర్వహించారు. ఆ సందర్భంగా ఎమ్మెల్యే గోరంట్ల మాట్లాడుతూ వ్యవసాయ సంక్షోభాలకు శాశ్వత పరిష్కారం చూపిస్తూ, వ్యవసాయాన్ని లాభసాటిగా మార్చడానికి కూటమి ప్రభుత్వం నూతన విధానాలతో ముందుకు వెళుతుందని, డ్రిప్ ఇరిగేషన్



ఏర్పాటు చేసుకునేందుకు రైతులకు సబ్సిడీలో అందిస్తుందని, బిందు సేద్యంతో ఖర్చు తగ్గి దిగుబడి పెరుగుతుందని అన్నారు. రైతులందరూ ఒకే పంటను ఎంచుకోకుండా డిమాండ్ ఆధారిత పంటలను పెంచడం వలన రైతులకు లాభదాయకంగా ఉంటాయని, అధిక మోతాదులో





రసాయనాలు వాడకుండా పంటను సాగు చేయాలని, రసాయనాలు తగ్గించి ప్రకృతి సేద్యాన్ని ప్రోత్సహించడం వలన ఆరోగ్యకరమైన పంటలు పండుతాయని అన్నారు. డ్రోన్లు, యాంత్రికరణ వినియోగం భూసార పరీక్షలు వంటి అధునాతమైన విధానాలను రైతులు అవగాహన చేసుకోవాలని కోరారు. అనంతరం రైతుల ఇంటికి వెళ్లి ప్రభుత్వం చేస్తున్న సంక్షేమ పథకాలను వివరిస్తూ, ప్రభుత్వం ఏర్పాటు చేసిన యాప్ నందు వివరాలు నమోదు చేశారు. ఈ కార్యక్రమంలో మండల తెదేపా అధ్యక్షులు మత్స్యేటి ప్రసాద్, సొసైటీ చైర్మన్ వల్లూరి చెంచురాజు, నిమ్మలపూడి రామకృష్ణ, పిన్నమరెడ్డి ఈశ్వరుడు, ఎమ్మార్వో శ్రీనివాస్, ఎంపీడీవో సునీల్ ఆర్మ్ స్ట్రాంగ్, గాలి వెంకటేశ్వరరావు, వ్యవసాయక శాఖ అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# ఆర్థిక సహాయం అంద చేసిన..

## తెలంగాణ రాష్ట్ర కార్యదర్శి..
## కేటీఆర్ సేన రంగారెడ్డి జిల్లా ప్రెసిడెంట్.. జి విజయ్ కుమార్
## చెక్కలోని గూడలో అగ్నిప్రమాదం
## షార్ట్ సర్క్యూట్ తో బోయ ఆంజనేయులు ఇల్లు దగ్ధం
## 4 లక్షల మేర ఆస్తి నష్టం వాటిలిందని స్పష్టం



షాద్నగర్ నియోజకవర్గం నేటి శుభోదయ ప్రతినిధి నవంబర్ 24 : రంగారెడ్డి జిల్లా కొందుర్గు మండల చెక్కలోని గూడ గ్రామంలో నిరుపేద ఇంట్లో అగ్ని ప్రమాదం జరిగింది అ విషయం తెలిసిన వెంటనే గ్రామానికి వెళ్లి పరిశీలించి కుటుంబ సభ్యులను పరామశించి ధైర్యాన్ని ఇచ్చి ఆర్థిక సాయం చేసిన జి విజయ్ కుమార్ స్థానికులు తెలిపిన వివరాల ప్రకారం.... బోయ అంజయ్య ఇంటిలో ఆదివారం సాయంత్రం నాలుగు గంటల ప్రాంతంలో భారీ షార్ట్ సర్క్యూట్ లో అగ్నిప్రమాదం సంభవించింది. ఒక్కసారిగా మంటలు చెలరేగి ఇల్లంతా వేగంగా వ్యాపించాయి.అగ్నిప్రమాదం జరిగే సమయంలో ఆ కుటుంబ సభ్యులంతా పనిమీద బయటకు వెళ్లడంతో పెను ప్రమాదం తప్పింది. అయితే ఇంట్లో ఉన్న నిత్యవసర సామాగ్రి, దుస్తులు, నిత్యవసర సరుకులు, గృహోపకరణాలు పూర్తిగా అగ్నికి ఆహుతయ్యాయి. అదనంగా ఇంట్లో ఉన్న రూ.1 లక్ష నగదు, మూడు తులాలు బంగారం, సుమారు 20 తులాల వెండి ఆభరణాలు, విలువైన దస్త్రాలు మొత్తం కలిపి 4 లక్షల కంటే ఎక్కువ విలువైన ఆస్తి నష్టం జరిగినట్లు కుటుంబాలకు తెలిపారు.ఆంజనేయుల కుటుంబం కన్నీటి పర్యంతం అయ్యారు.రోజువారీ కూలిపనులకోసం వెళ్లాం.ఇంట్లో ఎవరూ లేకపోవడం వల్ల ప్రాణాలు తప్పాయి. కానీ ఇప్పుడు జీవనం మొత్తం రోడ్డుపాలైంది. ఎక్కడికి వెళ్లాలి ఏం చేయాలి అంటూ కుటుంబ సభ్యులు వేదన వ్యక్తం చేశారు.అగ్నిప్రమాదంతో నిమిషాల వ్యవధిలోనే సంవత్సరాలుగా సంపాదించిన ఆస్తి అంతా కుప్ప కూలిపోయిందని ప్రభుత్వ పారంగా సహాయ సహకారాలు అందించాలని, అదేవిధంగా స్థానిక ప్రజాప్రతినిధులు ప్రముఖులు ఆదరణ అత్యవసరమని వారు వేడుకుంటున్నారు %బీ% జంగయ్య జి. పెంటయ్య సి. నరేష్. యస్. అంజి గ్రామస్థులు పాల్గొన్నారు

# సిపిఐ పోరాటాలతోనే హక్కులు

## సిపిఐ జాతీయ సమితి సభ్యులు భాగం హేమంతరావు
## వరంగల్ క్రాస్ రోడ్డులో ప్రచార జాతకు ఘన స్వాగతం
## ఎర్రజెండాలతో ఎరుపెక్కిన దండి భాస్కర్ సర్కిల్



ఖమ్మం రూరల్, నేటి శుభోదయ ::: సిపిఐ పార్టీ చేసిన పోరాటాలతోనే హక్కులు సాధించుకోగలిగామని సిపిఐ జాతీయ సమితి సభ్యుడు భాగం హేమంతరావు అన్నారు. వందేళ్ల సుదీర్ఘ పోరాటంలో సామ్రాజ్యవాదానికి స్వాతంత్రం అనంతరం తెలంగాణ రాచరికానికి ప్రజల కోసం పోరాడిన ఘనత కమ్యూనిస్టు పార్టీకే ఉందన్నారు. సోమవారం ఎదులాపురం మున్సిపాలిటీ పరిధిలోని వరంగల్ క్రాస్ రోడ్ లో గల దండి భాస్కర్ సర్కిల్లో కార్నర్ మీటింగ్



నిర్వహించారు. తొలుత కూసుమంచి నుంచి ఖమ్మం రూరల్ లోకి ప్రవేశించిన జాతకు సిపిఐ శ్రేణులు ఘన స్వాగతం పలికారు. అక్కడి నుంచి బైక్ ర్యాలీగా కొనసాగింది. మద్దులపల్లి, వరంగల్ క్రాస్ రోడ్ లో ఏర్పాటుచేసిన అరుణ పతాకాలను సిపిఐ రాష్ట్ర కంట్రోల్ కమిషన్ చైర్మన్ మొహమ్మద్ మౌలానా ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఖమ్మంలో జరిగే ఈ సభ భవిష్యత్తు కమ్యూనిస్టు



ఉద్యమానికి స్ఫూర్తిగా నిలవన ఉందన్నారు. పాలకులు అనుసరిస్తున్న విధానాలు పెరుగుతున్న మతోన్మాదం ఆర్థిక అంతరాలు రాజ్య హింస వీటన్నిటికీ వ్యతిరేకంగా పోరాడాల్సిన అవసరం ఆసన్నమైందన్నారు. కేంద్రంలో బిజెపి ప్రజల మధ్య విభజన రేఖ తీసుకువచ్చి లబ్ధి పొందే ప్రయత్నం చేస్తుందని ధ్వజమెత్తారు ఇటువంటి దశలో కమ్యూనిస్టుల అవసరం మరింత పెరిగిందని అది ఇప్పటికే శ్రీలంక లాంటి దేశాల్లో నిరూపితమైందన్నారు. ఈ వందేళ్ల చరిత్ర నేటి తరానికి తెలియజేయడంతో పాటు భవిష్యత్తు పోరాటాలకు కార్మోన్ ముకులను చేసేందుకు దోహదపడుతుందన్నారు. ప్రచార జాత రాకతో దండి భాస్కర్ సర్కిల్ ఎర్రజెండాలతో ఎరుపెక్కింది. సిపిఐ శ్రేణులు ఉత్సాహం ఉరకలేసింది. దారి పొడుగునా ఏర్పాటుచేసిన ఎర్రజెండాలతో ఎర్ర రంగు పొలుముకున్నాయి. ఈ కార్యక్రమంలో సిపిఐ జాతీయ నాయకురాలు పశ్య పద్మ, ఏఐవైఎఫ్ రాష్ట్ర కార్యదర్శి వలీవుల్లా ఖాద్రి , తెలంగాణ రాష్ట్ర రైతు సంఘం కోశాధికారి డిజి నరేంద్ర ప్రసాద్, సిపిఐ జిల్లా కార్యదర్శి దండి సురేష్, సిపిఐ జిల్లా కార్యవర్గ సభ్యులు మిడకంటి చిన్న వెంకటరెడ్డి, అజ్మీరా రామ్మూర్తి, సిద్ధినేని కర్ణ కుమార్, సిపిఐ జిల్లా సమితి సభ్యులు ఉన్నం రంగారావు, చెరుకుపల్లి భాస్కర్, వెంపటి సురేందర్, మామిండ్ల శ్రీనాథ్ రెడ్డి, సిపిఐ మండల కార్యదర్శి పుచ్చకాయల సుధాకర్ తదితరులు పాల్గొన్నారు.

# శ్రీకృష్ణుడికి లేని కుల వివక్ష మీకెందుకు..!?

- ఎమ్మార్పీఎస్ అధినేత పద్మశ్రీ డాక్టర్ మందకృష్ణ మాదిగ సంచలన వ్యాఖ్యలు
- మా మాదిగ జాతికి చెందిన జాంబవంతుడి కూతురును శ్రీకృష్ణుడు వివాహమాడలేదా..?
- ఎల్లంపల్లిలో మాదిగ బిడ్డను హత్య చేసింది యాదవుడే కదా..!
- లోకంలో ఇదేం ధర్మమని ప్రశ్నించిన "మందకృష్ణ మాదిగ"
- అందరూ సమానమేనని హిందూ ధర్మ రక్షకులు ముందుకు రండి
- కుల మత వివక్షలేని రాజ్యాన్ని స్థాపిద్దాం
- కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు కుల వివక్ష రూపుమాపేందుకు చర్యలు తీసుకోవాలి
- కరోనా కంటే ప్రమాదకర కుల వ్యవస్థను నిర్మూలించాలి
- ఎర్ర రాజశేఖర్ బెయిల్ రాకూడదు.. జైల్లో ఉన్నప్పుడే పూర్తి విచారణ సాగాలి
- పోలీసు, రెవెన్యూ, ఎస్సీ కమిషన్ అధికారులు జాగ్రత్తగా వ్యవహరించాలి
- ఎల్లంపల్లి గ్రామాన్ని సందర్శించిన మందకృష్ణ మాదిగ
- ఎర్ర రాజశేఖర్ కుటుంబానికి పరామర్శ - స్థానిక అధికారులతో ఫోన్లో సంప్రదింపులు




షాద్నగర్ నియోజకవర్గం నేటి శుభోదయ ప్రతినిధి నవంబర్ 24 : హిందువుల ఆరాధ్య దైవం శ్రీకృష్ణ భగవానుడు సాక్షాత్తు వివాహమాడింది తమ మాదిగ జాతికి చెందిన జాంబవంతుడు కుమార్తె జాంబవతి అని ఆ దేవుడికి లేని వివక్ష యాదవుడికి ఎందుకని ? ఎమ్మార్పీఎస్ అధినేత పద్మశ్రీ డాక్టర్ మందకృష్ణ మాదిగ సంచలన వ్యాఖ్యలు చేశారు. రంగారెడ్డి జిల్లా షాద్ నగర్ నియోజకవర్గంలోని ఎల్లంపల్లి గ్రామంలో ఇటీవల దళితుడు ఎర్ర రాజశేఖర్ పరువు హత్యకు గురైన సందర్భంగా సోమవారం ఎర్ర రాజశేఖర్ దశదినకర్మ కార్యక్రమం సందర్భంగా ఎల్లంపల్లి గ్రామాన్ని సందర్శించారు. ఈ సందర్భంగా ఎర్ర రాజశేఖర్ సతీమణి ఎర్రవాణి, అతడి తండ్రి ఎర్ర మల్లేష్ తదితరు కుటుంబ సభ్యులను మందకృష్ణ మాదిగ పరామర్శించారు. ఈ సందర్భంగా ఎర్ర రాజశేఖర్ పరువు హత్యకు దారి తీసిన విషయాలను వారి నుండి స్వయంగా అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా అక్కడ స్థానిక మీడియాతో మందకృష్ణ మాదిగ మాట్లాడారు. హిందువులు పూజించే శ్రీకృష్ణుడు, యాదవులకు ఆరాధ్య దైవమైన శ్రీకృష్ణుడు ఆనాడు తమ జాతికి చెందిన జాంబవంతుడు కుమార్తె జాంబవతిని వివాహమాడారని ఆయనకు లేని కుల వివక్ష ఇక్కడ యాదవులకు ఎందుకని ? మందకృష్ణ మాదిగ అన్నారు. ఎల్లంపల్లి గ్రామంలో దళితుడు ఎర్ర రాజశేఖర్ సోదరుడు యాదవ యువతిని ప్రేమించిన కారణంగా ఆ యువతి తండ్రి వెంకటేష్ ఒక యాదవుడని అతనికి తమ దైవం శ్రీకృష్ణ భగవానుడు గురించి తీయలేదని ప్రశ్నించారు. భగవంతుడే కులాలను విశ్వసించకుండా వివాహమాడినప్పుడు అప్పుడు యాదవ వంశ పెద్దలకు లేని వివక్ష ఇక్కడ సమాజంలో కుల వివక్ష ఎందుకు వచ్చిందని ఘాటుగా ప్రశ్నించారు. సమాజంలో పెట్రేగిపోతున్న కుల వివక్షను రూపుమాపడానికి హిందూ ధర్మ రక్షకులు, సనాతన ధర్మాన్ని కాపాడే వారు ముందుకు రావలసిన అవసరం ఎంతైనా ఉందన్నారు. భగవంతుడు సమాజంలో కుల మతాలకు అతీతంగా అందరిని సమానంగా చూడమని బోధించాడని మరి హిందూమతంలోని ఇలాంటి వివక్షలు పెరిగి చంపేందుకు కారణం అవుతుంటే వీటిపై మాట్లాడడానికి హిందూ ధర్మ రక్షకులు ముందుకు రావలసిన సమయం ఆసన్నమైందని సూచించారు. కుల వివక్ష కరోనా కంటే ప్రమాదకరమైనదని, కరోనా ను రూపుమాపేందుకు కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు ప్రత్యేకంగా బడ్జెట్ కేటాయించి ఆ మహమ్మారిని పారద్రోలు ఎందుకు ఇలాంటి ప్రచార చర్యలు తీసుకున్నారు ప్రత్యేక నిధులు కేటాయించారు కుల వివక్షను కూడా రూపుమాపేందుకు అలాంటి చర్యలు తీసుకోవాల్సిన అవసరం ఉందన్నారు. కుల వివక్ష వెంటనే పోదని కాకపోతే రాబోయే భవిష్యత్తులో కచ్చితంగా ఇది మంచి ఫలితాన్ని ఇస్తుందని మందకృష్ణ మాదిగ అన్నారు. అతడు ఎర్ర రాజశేఖర్ కేసులో నిందితులను వెంటనే అరెస్టు చేసి జైలుకు పంపిన పోలీసులను తాను ప్రత్యేకంగా అభినందిస్తున్నానని తెలిపారు. అయితే వారికి తొందరగా బెయిల్ రాకుండా జాగ్రత్తలు పోలీసులు తీసుకోవాలని సూచించారు. నిందితులు జైల్లో ఉన్నప్పుడే ఫాస్ట్ ట్రాక్ కోర్టు ఏర్పాటు చేసి వారికి శిక్ష పడే విధంగా ప్రత్యేక చర్యలు



ప్రభుత్వం తీసుకోవాలని ఆయన సూచించారు. ఎస్సీ ఎస్టీ చట్టం ప్రకారం కమిషన్ వెంటనే స్పందించి రాజశేఖర్ కుటుంబానికి కుటుంబంలో ఒకరికి ఉద్యోగం ఇల్లు ఒక కోటి రూపాయల ఎక్స్గ్రేషియా అందజేయాలని సూచించారు. ఈ సందర్భంగా ఎస్సీ ఎస్టీ కమిషన్ చైర్మన్ బక్కి వెంకటయ్యతో ఆయన ఫోన్లో మాట్లాడారు. అదేవిధంగా పోలీసు శాఖ అధికారులతో పాటు స్థానిక ఆర్డిఓ, ఎమ్మార్వో సరితతో ఫోన్లో మాట్లాడి బాధితులకు ప్రభుత్వం ద్వారా అందాల్సిన సహకారాన్ని అందేలా చూడాలని ఆయన పేర్కొన్నారు. మిగతా హత్య కేసులతో పార్టీ ఈ కేసును ప్రభుత్వం చూడకూడదని పరోహత్యను ప్రత్యేకంగా చూసి ఇందులో కఠినతరమైన చట్టాలను అమలు చేసి బాధితులకు శిక్ష పడితేనే సమాజంలో మార్పు వస్తుందని మందకృష్ణ మాదిగ ఆకాంక్షించారు. దేశంలో జరుగుతున్న మతాల ఘర్షణలో చనిపోయే వారి సంఖ్య అదే విధంగా రాజకీయ హత్యలు వీటన్నింటి కంటే కుల వివక్షతో జరిగే హత్యలే ఎక్కువగా ఉన్నాయని అందుకే కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు వీటిపై ప్రత్యేక శ్రద్ధ చూపాలని మందకృష్ణ డిమాండ్ చేశారు. మందకృష్ణ వెంట రంగారెడ్డి జిల్లా ఎమ్మార్పీఎస్ అధ్యక్షుడు పెంటనోళ్ళ నరసింహ మాదిగ, కాంగ్రెస్ దళిత విభాగం నాయకులు జంగారు రవి, బీఎస్పీ నేత దొడ్డి శ్రీనివాస్ తదితరులు ఉన్నారు..

# ఫరూఖ్ నగర్ జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల ప్రహరీ గోడ నిర్మాణనికి భూమి పూజ చేసిన ఎమ్మెల్యే వీర్ల పల్లి శంకర్..

## హెచ్ఎండిఏ నిధులు 40 లక్షలు రూపాయలతో మంజూరైన స్కూల్ ప్రహరీ గోడ



షాద్నగర్ నియోజకవర్గం నేటి శుభోదయ ప్రతినిధి నవంబర్ 24: ప్రభుత్వం విద్యకు అధిక ప్రాధాన్యత ఇస్తుందని పేర్కొన్నా షాద్ నగర్ ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్, సోమవారం రంగారెడ్డి జిల్లా షాద్ నగర్ పట్టణంలో ఫరూఖ్ నగర్ జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో హెచ్ఎండిఏ 40 లక్షలు రూపాయలతో మంజూరైన స్కూల్ ప్రహరీ గోడ, స్కూల్ లో మరమ్మతులు పనులకు నిర్మాణనికి భూమి పూజ చేసిన ఎమ్మెల్యే వీర్ల పల్లి శంకర్ గారు, ఈ కార్యక్రమంలో మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ బాబర్ అలీ ఖాన్ పట్టణ అధ్యక్షుడు కొంకళ్ళ చెన్నయ్య, నేతలు అగ్గనూర్ బస్వం, రఘు నాయక్, మహ్మద్ ఇబ్రహీం, శ్రీకాంత్ రెడ్డి,అందే మోహన్, ముబారక్ ఆలీ ఖాన్, ఖదీర్, మాధవలు యాదవ్, మసూద్ ఖాన్,రాజేందర్ రెడ్డి, శ్రీనివాస్, బాల గంగ దర్ తిలక్, సాయి కుమార్, కొప్పునూరి ప్రవణ్,కరుణాకర్, దిలీప్, మురళీమోహన్(అప్పి) బీరప్ప, శంకర్,పాషా, శ్రీను నాయక్,గోపాల్ నాయక్, రాజేష్ గౌడ్,సుదర్శన్,మనీష్,జగదీశ్ , వాసు, పాల్గొన్నారు.

# స్మశాన వాటిక రహదారి బాగు చేయాలని ఎమ్మెల్యేకు వినతి పత్రం



ఏన్కూర్, నవంబర్ 24, (నేటి శుభోదయం)::: మండల కేంద్రమైన ఏన్కూరు స్మశాన వాటికకు రహదారికి సీసీ రోడ్డు నిర్మించాలని సోమవారం వైరా ఎమ్మెల్యే మాలోత్ రాందాస్ నాయక్ కు వింత పత్రం అందజేశారు. ఈ సందర్భంగా గ్రామస్తులు స్మశాన వాటికకు వెళ్లాలంటే చుట్టూ తిరిగి మెయిన్ రోడ్డు మీదుగా వెళ్లాల్సి వస్తుందని వాపోయారు. ఆధ్వానంగా ఉన్న రోడ్డు బాగు చేయించి సిసి రోడ్డు నిర్మాణం చేస్తే గ్రామస్తులకు ఎంతో ఉపయోగపడుతుందని అన్నారు. గ్రామస్తులు తెలిపిన వెంటనే స్పందించిన ఎమ్మెల్యే రాందాస్ నాయక్ సంబంధిత అధికారులతో మాట్లాడి వీలైనంత త్వరగా సీసీ రోడ్డు నిర్మాణం జరిగేలా చూడాలని అన్నారు. వినతిపత్రం ఇచ్చిన వారిలో గ్రామస్తులు మేడ ధర్మారావు, మాదినేని లెనిన్, కట్ట సత్యనారాయణ, దారా చక్రి, మాదినేని నరసింహారావు తదితరులు పాల్గొన్నారు.

## పాలకుడిలా కాకుండా సేవకుడిలా అభివృద్ధి చేస్తున్నా...

### పదేళ్లు కనీసం వసతులు కల్పించని నాయకులు ఇప్పుడు మాట్లాడటం సిగ్గుచేటు..

### అధికారం పోగానే ఇంట్లో పడుకుని సామజిక మధ్యమాల్లో ప్రశ్నించడం వలన జరిగేది ఏమి లేదు... -షాద్ నగర్ ఎమ్మెల్యే వీర్ల పల్లి శంకర్



షాద్నగర్ నియోజకవర్గం నేటి శుభోదయ ప్రతినిధి నవంబర్ 24 : అభివృద్ధి అనేది నిరంతర ప్రక్రియ అని సమయానుసారంగా ప్రతి కాలనీ అభివృద్ధి చేస్తానని షాద్ నగర్ ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్ అన్నారు. సోమవారం షాద్ నగర్ మున్సిపాలిటీ ఒకటవ వార్డ్ మిలినీయ టౌన్ షిప్ లో మున్సిపల్ సాధారణ రూ. 39.60 లక్షలు నిధులతో అండర్ గ్రౌండ్ పనులకు కొబ్బరికాయ కొట్టి పనులను ప్రారంభించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే శంకర్ మాట్లాడుతూ అభివృద్ధి నిరంతర ప్రక్రియని అది దశలవారీగా పనులు చేపడతామని అన్నారు. అధికారం చేజారి పోగానే ఇంట్లో కూర్చుని సోషల్ మీడియాలో ప్రశ్నిస్తూ కాలక్షేపం చేస్తున్న కొందరు ప్రతిపక్ష నాయకులను చూస్తూ ఉన్నానని ఆయన విమర్శలు గుర్తించారు. పదేళ్లు కనీస వసతులు కల్పించలేని నాయకులు ఈరోజు ప్రశ్నిస్తుండడం సిగ్గుచేటు అని పేర్కొన్నారు. ఇలాంటి అర్థం పడటం లేని వాటికి తానేమి సమాధానం చెప్పడానికి సిద్ధంగా లేనని అన్నారు. అభివృద్ధి అనేది నిరంతర ప్రక్రియని వాటిని చేసుకుంటూ పోతానని అన్నారు. గత పదివేలు అభివృద్ధిని గాలికి వదిలేసిన వారు ఇప్పుడు ప్రశ్నలు గుప్పిస్తుండడం సిగ్గుచేటని ఎమ్మెల్యే అన్నారు. మున్సిపల్ కమిషనర్ సునీత, మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ బాబర్ అలీ ఖాన్ పట్టణ అధ్యక్షుడు కొంకళ్ళ చెన్నయ్య, గౌస్ ఖాన్, నేతలు అగ్గనూర్ బస్వం, రఘు నాయక్, మహ్మద్ ఇబ్రహీం, శ్రీకాంత్ రెడ్డి,అందే మోహన్, ముబారక్ ఆలీ ఖాన్, ఖదీర్,మహబూబ్, అన్వర్, మాధవులు యాదవ్, మసూద్ ఖాన్,రాజేందర్ రెడ్డి, శ్రీనివాస్, బాల గంగ దర్ తిలక్, సాయి కుమార్, కొప్పునూరి ప్రవణ్,కరుణాకర్, దిలీప్, మురళీమోహన్ (అప్పి)బీరప్ప, శంకర్, పాషా, శ్రీను నాయక్, గోపాల్ నాయక్, రాజేష్ గౌడ్, సుదర్శన్, మనీష్,జగదీశ్, వాసు, తదితరులు పాల్గొన్నారు.

## యువత అన్ని రంగాల్లో ముందుండాలి..

### మాజీ ఎంపీపీ శివశంకర్ గౌడ్

### చాయ్ బిస్కట్ నీ ప్రారంభించిన నందిగామ మండలము మాజీ ఎంపీపీ శివశంకర్ గౌడ్




షాద్నగర్ నియోజకవర్గం నేటి శుభోదయ ప్రతినిధి నవంబర్ 24 : నందిగామ మండల పరిధిలోని వెంకమ్మగూడ గ్రామానికి మొగిలిగిద్ద రాజు గౌడ్ చేగూర్ గ్రామంలో నూతనంగా ఏర్పాటు చేసిన చాయ్ బిస్కెట్ నీ ప్రారంబించిన ఉమ్మడి మండలాల మాజీ ఎంపీపీ శివశంకర్ గౌడ్ మరియు వెంకమ్మగూడ మాజీ సర్పంచ్ వీరేందర్ గౌడ్ కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకుడు పసుల బుచ్చయ్య , మంకల శ్రీశైలం , ఆవుల శివ , గ్రామ కమిటీ అధ్యక్షుడు గుణుగుర్తి రాజశేఖర్ , మండల యూత్ కాంగ్రెస్ అధ్యక్షుడు వెంకట చారి , గుండాల వేణుగోపాల్ , గుండాల సమూలయ్య , డీలర్ శ్రీనివాస్ , బాగోళ్ళ యాదయ్య , మాజీ వార్డు సభ్యులు పబ్బే రవితేజ , భాస్కర్ గౌడ్ , గిరి గౌడ్ , యువకులు మహమ్మద్ ఖలీద్, బియ్యనీ సతీష్ , మొగిలిగిద్ద జగన్ , మంగలి గిరి , మంచన పల్లి శివ , కొత్తూరు రాజు , బియ్యని శ్రీకాంత్ , సాయి , మహేష్ గౌడ్ , రాఘువేందర్ గౌడ్ తదితరులు పాల్గొన్నారు..

## జాతీయ గేయం వందేమాతరం స్ఫూర్తితో ముందుకు సాగుదాం

### విద్యార్థులకు పాలమూరు విష్ణువర్ధన్ రెడ్డి పిలుపు

### ముట్పూరు ఉన్నత పాఠశాలలో 150 ఏళ్ళ వేడుకలు



షాద్నగర్ నియోజకవర్గం నేటి శుభోదయ ప్రతినిధి నవంబర్ 24 : వందేమాతరం గేయం 150 సంవత్సరాలు పూర్తి చేసుకున్న సందర్భంగా ఈరోజు కొందుర్గు మండలం, ముట్పూర్ ఉన్నత పాఠశాలలో నిర్వహించిన కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా హాజరైన బిజెపి రాష్ట్ర నాయకులు పాలమూరు విష్ణువర్ధన్ రెడ్డి మాట్లాడుతూ, వందేమాతరం భారత జాతీయ గేయంగా గుర్తింపు పొందిందని దీనిని బెంగాలీ కవి బంకించంద్ర చటర్జీ రచించారని వందేమాతర గీతం 1875 నవంబర్ 7న తొలిసారి ఆలపించబడి కార్యరూపం దాల్చిందని ఇందులో భారత్ దేశాన్ని తల్లి రూపంలో వర్ణించి ఆమెకు వందనం చేయడం ప్రధాన అంశం అని పేర్కొన్నారు. వందేమాతరం స్వాతంత్ర్య ఉద్యమ సమయంలో ఉద్యమకారులకు అధికంగా స్ఫూర్తినిచ్చిందని ప్రత్యేకంగా బెంగాల్ విభజన సమయంలో (1905) దీనిని పాటగా ఉపయోగించేవారని బెంగాల్ విభజన వ్యతిరేకంగా సాగిన ఉద్యమానికి వందేమాతరం నినాదంగా మారింది అన్నారు. విదేశీ వస్తువుల బహిష్కరణ, స్వదేశీ ఉత్పత్తుల ప్రోత్సాహం వంటి కార్యకలాపాల్లో దీనిని ప్రముఖంగా ఉపయోగించారు. వందేమాతరం యొక్క అర్థం వందేమాతరం అంటే “తల్లి నీకు వందనం”. ఇందులో అమ్మతనాన్ని, ప్రకృతి సౌందర్యాన్ని, దేశభక్తిని ప్రశంసిస్తూ వర్ణించబడిందని అన్నారు. వందేమాతరం భారతీయుల ఒక్కతత్వం, దేశభక్తిని పెంపొందించడంలో అంతరించని గుర్తింపు పొందిందని వందేమాతరం స్ఫూర్తితో ప్రతి ఒక్కరూ ముందుకు సాగాలని సూచించారు. ఈ కార్యక్రమంలో రిటైర్డ్ ప్రధానోపాధ్యాయులు జనార్దన్ రెడ్డి, బిజెపి కొందుర్గు మండల అధ్యక్షులు చిట్టెం లక్ష్మీకాంతరెడ్డి, సీనియర్ నాయకులు శివారెడ్డి, బలవంత్ రెడ్డి, బోయ అశోక్, గడ్డమీది రవి, శ్రీకాంత్, విజయ్ కుమార్, వీరేశ్, శివకుమార్, కృష్ణయ్య, సాయి, ఉపాధ్యాయులు గ్రామ యువకులు తదితరులు పాల్గొన్నారు.

## తారా స్థాయికి చేరిన మట్టి మాఫియా డాన్ ల ఘర్షణ



ఖమ్మం, నేటి శుభోదయ ::: ఖమ్మం జిల్లాలో తారా స్థాయికి చేరిన మట్టి మాఫియా డాన్ ల ఘర్షణ ఇప్పుడు హాట్ టాపిక్ గా మారుతోంది. తెలంగాణ రాష్ట్ర క్యాబినెట్ లో ఖమ్మం ఉమ్మడి జిల్లా నుంచి ముగ్గురు మంత్రులు ఉన్నారు. ఓ మంత్రి ఇలాకాలో మట్టి వ్యాపారస్తుల మధ్య ఆధిపత్య పోరు,ఇరువర్గాలకు కొమ్ము కాస్తున్న అధికార పార్టీ నేతలే ఉన్నట్లు ప్రచారం జరుగుతోంది. అది నిజమా కాదా అనేది ఆ నేతలే నిర్ధారణ చేసుకోవాలి. ఖమ్మం అర్బన్ మండలం బల్లేపల్లి రెవిన్యూ పరిధిలో ఇద్దరు మట్టి వ్యాపారస్తుల మధ్య ఘర్షణ తీవ్ర స్థాయికి చేరింది. ఇరు వర్గాల మధ్య జరిగిన సంఘటన పై పోలీసులు ఆరా తీస్తున్నారు. మెడికల్ కాలేజీ పక్కన భూమి లెవెల్ చేసే సాకుతో అక్రమ మట్టి తవ్వకాలు జరుపుతున్నారనే ఆరోపణలు ఎదుర్కొంటున్న విషయం తెలిసిందే. ఖమ్మం నియోజకవర్గంలోనీ కొంతమంది నాయకుల అండదండలతో గత ఎనిమిది నెలలుగా యథేచ్ఛగా మట్టి తవ్వకాలు జరుపుతున్నారనే ఆరోపణలు సర్వత వినిపిస్తున్నాయి. తవ్వకాలకు మైనింగ్, రెవెన్యూ అధికారుల అనుమతి ఉందంటూనే పర్మిట్ పేపర్లు చూపించనీ వైనం ఇప్పుడు హాట్ టాపిక్ మారింది. ఈ తవ్వకాల వెనుక పరోక్షంగా రెవెన్యూ, మైనింగ్ అధికారుల ప్రమేయం ఉందని అందుకే ఎన్ని పిర్యాదులు చేసినా అటువైపు అధికారులు కన్నెత్తి కూడా చూడరని ఆరోపణలు బలంగా వినిపిస్తోంది. ఈ అక్రమ మైనింగ్ వెనుక రెవిన్యూ,మైనింగ్ అధికారుల పాత్రపై పూర్తి ఆధారాలపై క్షేత్ర స్థాయిలో పరిశీలన చేస్తున్నారు.

# దీక్షా దివస్ ను విజయవంతం చేద్దాం

### బీఆర్ఎస్ శ్రేణులకు మాజీ ఎంపీ నామ పిలుపు

### జిల్లాలో పలు కార్యక్రమాల్లో పాల్గొన్న మాజీ ఎంపీ నామ

ఖమ్మం, నేటి శుభోదయ ::: బిఆర్ఎస్ పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్, మాజీ మంత్రి కేటీఆర్ పిలుపు మేరకు ఈ నెల 29వ తేదీన జరిగే దీక్షా దివస్ కార్యక్రమాన్ని ఘనంగా నిర్వహించాలని గులాబీ శ్రేణులకు బిఆర్ఎస్ మాజీ లోక్ సభ పక్ష నేత, ఖమ్మం మాజీ



పార్లమెంట్ సభ్యులు నామ నాగేశ్వరరావు పిలుపునిచ్చారు. సోమవారం నాడు ఖమ్మం జిల్లాలో పర్యటించిన ఆయన పలు చోట్ల పార్టీ శ్రేణులతో సమావేశమై దీక్షా దివస్ విజయవంతం చేయాలని దిశానిర్దేశం చేశారు అలానే ఖమ్మం నగరంలో పర్యటించిన ఆయన ముందుగా బిఆర్ఎస్ నాయకులు మోరంపూడి ప్రసాదరావు సోదరుడు మధుసూదన రావు కుమార్తె రేష్మా చౌదరి వివాహం పృథ్వీ కృష్ణ తో ఇటీవల జరగగా ఖమ్మం కార్పొరేషన్ లో వారి స్వగృహానికి వెళ్లి కుటుంబ సభ్యులకు శుభాకాంక్షలు తెలిపారు. అనంతరం మిక్కిలినేని



నరేంద్ర మాతృమూర్తి ప్రమీల రాణి ఇటీవల మృతి చెందగా నేడు దశదిన కర్మ ఖమ్మం లోని ఓ ప్రైవేట్ రిసార్ట్స్ నందు నిర్వహించారు ఈ కార్యక్రమంలో ఎంఎల్సీ తాతా మధుసూదన్, సత్తుపల్లి మాజీ ఎమ్మెల్యే సండ్ర వెంకట వీరయ్య తో కలసి నామ పాల్గొని ప్రమీల రాణి చిత్రపటానికి పూలు వేసి నివాళులర్పించి వారి కుమారులు నరేంద్ర, నాగరాజు కుటుంబ సభ్యులు నామ పరామర్శించారు. ఆ తర్వాత టిడిపి ఆవిర్భావ జిల్లా అధ్యక్షులు దివంగత నేత కుతుంబాక బసవనారాయణ సతీమణి సరస్వతి అధ్యాపకారాలుగా పదవి విరమణ చేసి ఇటీవల వయోభారంతో మృతి చెందిన విషయం తెలిసిందే ఈ సందర్భంగా ఒక రిసార్ట్స్ లో నిర్వహించిన ఆమె పెద్ద కర్మకు కార్యక్రమంలో పాల్గొని ఆమె చిత్రపటానికి పూలు వేసి ఘనంగా నివాళులర్పించారు. వారి కుమారులు పంచాయత్ రాజ్ డీ.ఈ శ్రీనివాస్, సాఫ్ట్ వేర్ ఇంజనీర్ శ్రీధర్, డాక్టర్ శ్రీరామ్ సహ కుటుంబ సభ్యులను నామ పరామర్శించారు. అనంతరం వైరా పట్టణం లో పర్యటించి శాంతి నగర్ లో మాజీ సర్పంచ్ ,పార్టీ మహిళా విభాగం నాయకులు సక్కుబాయి నివాసానికి వెళ్లి ఇటీవల కాలు ఫ్రాక్చర్ కాగా వివరాలు అడిగి తెలుసుకొని వారిని పరామర్శించారు అలానే వైరా పట్టణం లోని మధిర రోడ్డు నందు సుందరయ్య నగర్ లో నివాసం ఉంటున్న రిటైర్డ్ టీచర్ నాగబత్తిని భాస్కర్ రావు, నాగవేణి ల కుమారుడు సత్యర్థి వివాహం ఇటీవల జరగగా వారి నివాసానికి వెళ్లి



నూతన దంపతులను ఆశీర్వదించారు. ఈ కార్యక్రమంలో బిఆర్ఎస్ నాయకులు తాళ్లూరి జీవన్ కుమార్, కనకమేడల సత్యనారాయణ, బెల్లం వేణు, గొడ్డేటి మాధవరావు, మోరంపూడి ప్రసాద్ రావు, బాణాల



వెంకటేశ్వర్లు, మరికంటి రేణుబాబు, మాజీ ఎంపీపీ కృష్ణార్జున రావు, షేక్ లాల్ మహమ్మద్, జవ్వాజి పెద్ద భద్రయ్య, వెంకట అప్పారావు, కామినేని శ్రీనివాసరావు, మాదినేని ప్రసాద్, దొంతెబోయిన వెంకటేశ్వరరావు, దేవరాజు, ఏదునూరి శ్రీను, గోపి, గోపాలరావు, వాసు, సత్యం బాబు, చక్రవర్తి, సత్యానందం, యువనాయకులు కృష్ణ ప్రసాద్, రాంబాబు, భార్గవ్ తదితరులు పాల్గొన్నారు.

# కమ్యూనిస్టుల త్యాగాలు, పోరాటాలతోనే హక్కులు

### వందేళ్ల చరిత్ర త్యాగమయం

### సిపిఐ జాతీయ కార్యవర్గ సభ్యురాలు పశ్య పద్మ

### జిల్లా సరిహద్దుల వద్ద జాతాకు ఘన స్వాగతం

### సరిహద్దుల నుంచి ఖమ్మం ఇందిరా నగర్ వరకు భారీ మోటార్ సైకిల్ ర్యాలీ

ఖమ్మం, నేటి శుభోదయ ::: కమ్యూనిస్టుల త్యాగాలు, పోరాటాలతోనే ప్రజల హక్కులు సాధించబడ్డాయని సిపిఐ జాతీయ కార్యవర్గ సభ్యురాలు కమ్యూనిస్టు జాతాకు నేతృత్వంవహిస్తున్న పశ్య పద్మ తెలిపారు. కమ్యూనిస్టు పార్టీ వందేళ్ల చరిత్ర త్యాగాలమయమని





అనేక మంది పేదల అభ్యున్నతి కోసం, కార్మిక హక్కుల కోసం భూమి, భుక్తి, విముక్తి పోరాటాల్లో అశువులు బాశారని ఆమె తెలిపారు. సిపిఐ శతాబ్ది ఉత్సవాల్లో భాగంగా నిర్మల్ జిల్లా బాసరలో బయలు దేరిన సిపిఐ జాతా సోమవారం జిల్లా సరిహద్దు నాయకన్గూడెం వద్ద జిల్లాలోకి ప్రవేశించింది. జిల్లా సరిహద్దుల వద్ద సిపిఐ జాతీయ సమితి సభ్యులు బాగం హేమంతరావు, జిల్లా కార్యదర్శి దండి సురేష్, నాయకులు కొండపర్తి గోవిందరావు, దొండపాటి రమేష్, పుచ్చకాయల కమలాకర్ తదితరులు ఘన స్వాగతం పలికారు. వందలాది మోటార్ సైకిళ్లతో ప్రారంభమైన ర్యాలీ కూసుమంచి, పొన్నెకల్, వరంగల్ క్రాస్ రోడ్డు, పెద్దతండా, నాయుడుపేట, బైపాస్ రోడ్డు మీదుగా ఖమ్మంకు చేరుకుంది. ఖమ్మంలో ఏనుగు గాంధీ అధ్యక్షతన జరిగిన సభలో పశ్య పద్మ మాట్లాడుతూ స్వాతంత్ర్యానికి పూర్వమే దేశంలో కమ్యూనిస్టు పార్టీ ఆవిర్భవించిందని ఆమె తెలిపారు. సామ్రాజ్యవాదులకు వ్యతిరేకంగా దేశ స్వాతంత్ర్యం కోసం పోరాడిందని ఇప్పుడు దేశభక్తి గురించి నీతులు వల్లేవేస్తున్న ఏ ఒక్కరూ నాటి స్వాతంత్ర్య పోరాటంలో లేరని వారి పాత్ర శూన్యమన్నారు.

స్వాతంత్ర్య అనంతరం కమ్యూనిస్టు పార్టీపై నిర్భంధాన్ని విధించారని నిర్భంధాలను సైతం లెక్కచేయక ప్రజల హక్కుల కోసం పోరాడిందన్నారు. ప్రజాస్వామ్య భారతదేశంలో ఈరోజు ప్రజలు అనుభవిస్తున్న హక్కులు, సంక్షేమ పథకాల వెనక కమ్యూనిస్టు పార్టీ త్యాగాలు, పోరాటాలు ఉన్నాయని కమ్యూనిస్టులతోనే హక్కులు సాధించబడ్డాయని ఆమె తెలిపారు. భారతదేశ నడిబొడ్డున స్వాతంత్ర్య



రాజుగా ప్రకటించుకున్న నిజాం రాజు మీర్ ఉస్మాన్అలీఖాన్ పట్ల నాటి పాలకులు సానుకూలంగా ఉంటే నిజాం రాచరికానికి వ్యతిరేకంగా భూమి, భుక్తి, విముక్తి కోసం పోరాడిందన్నారు. నిర్భంధాలను సైతం లెక్కచేయక జరిగిన పోరాటంలో నాలుగున్నర వేల మంది అమరులయ్యారని ఆమె తెలిపారు. భారతదేశం ఒక సంక్లిష్ట రాజకీయ స్థితిని ఎదుర్కొంటుందని పాలక వర్గాలు సంపన్నులకు కొమ్ముకాస్తున్నాయని సంపన్న వర్గాల ప్రతినిధిగా మాత్రమే మోడీ పని చేస్తున్నారని పద్మ తెలిపారు. ఈ దేశానికి ప్రధానిగా కాకుండా కార్పొరేట్లకు ప్రతినిధిగా మోడీ పని చేస్తుండడంతో దేశంలో ఆర్థిక అంతరాలు పెరిగిపోతున్నాయన్నారు.



మతం ఎజెండాగా సాగుతున్న ఎన్డీఏ పాలనకు వ్యతిరేకంగా ప్రజలు ఉద్యమించాల్సిన సమయం ఆసన్నమైందన్నారు. వందేళ్ల కమ్యూనిస్టు పార్టీ ముగింపు ఉత్సవాలను డిసెంబర్ 26న ఖమ్మంలో నిర్వహిస్తున్నామని లక్షలాది మందితో నిర్వహించే ఈ సభభవిష్యత్తు



రాజకీయాలకు వేదిక కానుందన్నారు. ఈ సభలో సిపిఐ జాతీయ సమితి సభ్యులు బాగం హేమంతరావు, రాష్ట్ర కంట్రోల్ కమిషన్ చైర్మన్ మహ్మద్ మౌలానా, జిల్లా కార్యదర్శి దండి సురేష్, జాతాకు నేతృత్వం వహిస్తున్న వలీఉల్లా ఖాద్రి, ఉప్పలయ్య, నరేంద్ర, సిపిఐ రాష్ట్ర సమితి సభ్యులు యర్రాబాబు, ఎస్కె జానిమియా, కొండపర్తి గోవిందరావు, సిద్ధినేని కర్ణకుమార్, మహ్మద్ సలాం, బిజి క్లెమెంట్, వివిధ ప్రజా సంఘాల బాధ్యులు తదితరులు పాల్గొన్నారు.

## రైతు సంక్షేమం లక్ష్యంగా కాంగ్రెస్ ప్రభుత్వం కృషి.

### త్వరలో రైతులకు ఉచిత పనిముట్లు.

### వైరా ఎమ్మెల్యే మాలోత్ రాందాస్ నాయక్.



ఏన్కూర్, నవంబర్ 24 (నేటి శు భోదయం):: రైతులకు చేయూత నివ్వడం కాంగ్రెస్ ప్రభుత్వం తోనే సాధ్యమని వైరా ఎమ్మెల్యే మాలోత్ రాందాస్ నాయక్ అన్నారు. ఏన్కూర్ మండల కేంద్రంలోని వ్యవసాయ మార్కెట్లో వరి ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని సోమవారం ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ..... దేశంలోనే వరికి 500 రూపాయలు బోనస్ ను ఇచ్చిన ఏకైక రాష్ట్రం తెలంగాణ రాష్ట్రం మాత్రమే అని ఆయన స్పష్టం చేశారు. కెసిఆర్ మాయ గారడి మాటలు నమ్మి రైతులు మోసపోవద్దని, కాంగ్రెస్ ప్రభుత్వం ఉచితంగా కరెంటు బిల్లు సన్న బియ్యం ఇంద్ర



మిల్లు మహిళలకు ఉచిత బస్సు ప్రయాణ సౌకర్యం వాటితోపాటు అనేక సంక్షేమ పథకాలు అందిస్తుందని అన్నారు. ఇందిరమ్మ రాజ్యంలో త్వరలో రైతులకు ఉచిత పనిముట్లు అందజేస్తుంద ని పేర్కొన్నారు. అధిక వర్షాలతో రైతులు అనేక నష్టాలలో ఉన్నారని పత్తి, పెసర వంటి పంటలు నష్టపోయి ఉన్నారని దీంతో రైతులను ఆర్థికంగా ఆదుకోవడ మే కాంగ్రెస్ ప్రభుత్వ లక్ష్యమని ఆయన అన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం



అధికారంలోకి వచ్చిన తర్వాత రైతులకు ఆర్థికంగా తోడ్పాటును అందిస్తుంది ని తెలిపారు . సీతారామ ప్రాజెక్టుతో రైతులకు ఎంతో మేలు జరుగుతుందని దీంతో పాటు డిస్ట్రిబ్యూషన్ కాలువల ద్వారా రైతులకు మరింత మేలు జరుగుతుందని ఆయన అన్నారు. ముందుగా వరి కల్లం చుట్టూ తిరుగుతూ పరిశీలించారు. అనంతరం మహిళలకు ఇందిరమ్మ చీరల పంపిణీ చేశారు. మార్కెట్ గోదాముల ను పరిశీలించి కూల్చివేసి మార్కెట్ నుఅందంగా తీర్చిదిద్దాలని అధికారులకు సూచించారు.ఈ కార్యక్రమంలో ఏ డిఓ కరుణ శ్రీ, తాహసిల్దార్ సిహెచ్ శేషగిరిరావు, ఏవో నరసింహారావు ఎంపీ జిబిఎస్ నారాయణ, మార్కెట్ సెక్రటరీ బజార్, సొసైటీ చైర్మన్ శెట్టిపల్లి వెంకటేశ్వరరావు, కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు స్వర్ణ నరేందర్, మార్కెట్ కమిటీ



చైర్మన్ లచ్చిరాం నాయక్, కాంగ్రెస్ పార్టీ మండల యూత్ అధ్యక్షుడు నిమ్మల నాగేశ్వరరావు ,మేడ ధర్మారావు, భూక్య లాల్,కొప్పుల ప్రభావతి రెడ్డి, తాళ్లూరి నవీన్, ఎస్కె గాలి బ్, లెనిన్, స్వర్ణ ప్రహ్లాద రావు, పూర్ణ కంటి మైసరావు, శోభన్ నాయక్, మాలోతు నరసింహారావు, నిమ్మల నరేందర్, కట్ట సత్యనారాయణ, అజ్మీర్ సురేష్ నాయక్, సామేలు, కాంగ్రెస్ పార్టీ నాయకులు, రైతులు తదితరులు పాల్గొన్నారు.

## రిజర్వేషన్లలో బీసీలకు అన్యాయం

### బీసీ సంఘం మండల అధ్యక్షులు గుజ్జరి రాఘవేందర్



నేటిశుభోదయ తలకొండపల్లి : తలకొండపల్లి మండలం రాష్ట్రంలోని స్థానిక సంస్థల ఎన్నికలలో సర్పంచులకు కేటాయించిన బీసీ రిజర్వేషన్ల స్థానాలలో రాష్ట్ర ప్రభుత్వం బీసీలకు అన్యాయం చేసిందని బీసీ సంఘం మండల అధ్యక్షులు గుజ్జరి రాఘవేందర్ అన్నారు. సోమవారం రంగారెడ్డి జిల్లా తలకొండపల్లి మండల కేంద్రంలో నీ అంబేద్కర్ చౌరస్తాలో రాష్ట్ర ప్రభుత్వానికి వ్యతిరేకంగా బీసీ సంఘాల నాయకులతో నిరసన వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా గుజ్జరి రాఘవేందర్ మాట్లాడుతూ ప్రస్తుతం నిర్వహించే సర్పంచ్ ఎన్నికలలో బీసీ రిజర్వేషన్లలో అనేక గ్రామాలు మండలాలలో బీసీలకు సరైన న్యాయం చేయలేదని, కొన్ని మండలాల్లో బీసీలకు అసలు రిజర్వేషన్ కేటాయించలేదని మరికొన్ని మండలాల్లో వార్డులు సైతం కేటాయించలేదని ఆయన విమర్శించారు. రాష్ట్ర ప్రభుత్వం అసెంబ్లీ ఎన్నికల్లో కామారెడ్డి డిక్లరేషన్ ప్రకటించి బీసీలకు 42% రిజర్వేషన్ ఇస్తామని చెప్పి కాంగ్రెస్ పార్టీ మోసానికి గురిచేసిందని ఆయన అన్నారు. ఇటీవల బీసీలకు 42 శాతం రిజర్వేషన్ ఇస్తున్నట్లు ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి బీసీలను నమ్మించే ప్రయత్నం చేశాడని, వారికి చట్టబద్ధంగా రిజర్వేషన్ సాధించే వరకు కాంగ్రెస్ పార్టీ ఇచ్చిన హామీ మేరకు రిజర్వేషన్ కేటాయించాలని ఆయన డిమాండ్ చేశారు. అనంతరం అంబేద్కర్ విగ్రహం వద్ద ధర్నా నిరసన చేపట్టారు. ఈ కార్యక్రమంలో బీసీ సంఘం జిల్లా నాయకులు జోలం వెంకటయ్య, గుండ్రాతి లింగం గౌడ్, వెంకట్రావుపేట్ మాజీ సర్పంచ్ రమేష్ యాదవ్, గౌడ సంఘం మండల అధ్యక్షులు బాల కుమార్ గౌడ్, నాయకులు దేవేందర్ ,అంజయ్య, విష్ణు, రఘు పాల్గొన్నారు.

## కోరుకొండ శ్రీ లక్ష్మీ నరసింహ స్వామి వారి సన్నిధిలో భగవద్గీత శ్లోకాలు కంఠస్థ పోటీలు



కోరుకొండ, నేటి శుభోదయ ప్రతినిధి (ఏ.కె): తూర్పుగోదావరి జిల్లా కోరుకొండ శ్రీ లక్ష్మీ నరసింహ స్వామి వారి సన్నిధిలో భగవద్గీత శ్లోకాలు కంఠస్థ పోటీలు నిర్వహించారు. విశ్వహిందూ పరిషత్ ఆధ్వర్యంలో ఈ పోటీలు ఏర్పాటు చేశారు. ఈ శ్లోకాల పోటీల్లో సరస్వతి విద్యానికేతన్ శ్రీరంగపట్నం విద్యార్థులు సబ్ జూనియర్ నుంచి ఫస్ట్ ప్రైజ్ వల్లేపల్లి జశ్విత, సీనియర్ విభాగం నుండి ఫస్ట్ ప్రైజ్ ముక్కు వాసవి, సెకండ్ ప్రైజ్ సిహెచ్ గీత విజయం సాధించారు. ఈ విజేతలను కరస్పాండెంట్ పెనకటి శివాజీ, హెచ్ఎం జి రాజా, ఈ శ్లోకాలు తర్ఫీదునిచ్చిన టీచర్స్ కే రమ్యకృష్ణ. పి జగదా. ఏ లావణ్య. కె కుమారి. ఎం బ్రహ్మం. వరలక్ష్మి. హైమావతి. తేజస్విని. దయాన. సురేఖ. తరుణ్. తదితర ఉపాధ్యాయ బృందం అందరూ ఈ విజేతలను అభినందించడం జరిగింది.



## మత్స్యశాఖ సహకార సంఘాలకు చేప పిల్లల పంపిణీ



తిరుమలాయపాలెం, నేటి శుభోదయ ::: తిరుమలాయపాలెం మత్స్యశాఖ కార్మికుల బలోపేతం కోసం తెలంగాణ ప్రభుత్వం ప్రతిష్ఠాత్మకంగా చేపట్టిన చేప పిల్లల పంపిణీ కార్యక్రమం సోమవారం తిరుమలాయపాలెం మండలంలో నిర్వహించబడింది. మండల పరిషత్ అభివృద్ధి అధికారి షేక్ సిలార్ సాహెబ్ చేప పిల్లల పంపిణీ కార్యక్రమాన్ని ప్రారంభించారు. మండల మత్స్యశాఖ సభ్యులు ఓరా వెంకటేశ్వర్లు, తురక వేణు, కృష్ణల ఆధ్వర్యంలో జల్లేపల్లి మత్స్యశాఖ సంఘానికి చేప పిల్లలను పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో ఒరా వెంకటేశ్వర్లు తగడబోయిన కృష్ణ రామన బోయిన వెంకటేశ్వర్లు రామన బోయిన నరసయ్య జల్లేపల్లి మత్స్యశాఖ సభ్యులు చింతల వెంకన్న, దడిదల రమేష్, సంకరబోయిన యల్లయ్య, దడిదల అశోక్, పందిరి రమేష్, దువ్వ రాజబాబు, భద్రయ్య, మాల్సూర్ తదితరులు పాల్గొన్నారు. చేప పిల్లల పంపిణీతో జల్లేపల్లి గ్రామంలోని చెరువులలో చేపల ఉత్పత్తి మరింత పెరుగుతుందని అధికారులు విశ్వాసం వ్యక్తం చేశారు. లబ్ధిదారులు ఈ కార్యక్రమంపై సంతృప్తి వ్యక్తం చేస్తూ ప్రభుత్వానికి కృతజ్ఞతలు తెలిపారు. చేపల పెంపకాన్ని ఆధునిక విధానాలతో అభివృద్ధి చేయాలని ఎంపీడీవో సూచించారు. గ్రామంలోని మత్స్యకార కుటుంబాల ఆర్థిక పురోగతి కోసం ఇలాంటి కార్యక్రమాలు మరింతగా చేయాలని సభ్యులు కోరారు. కార్యక్రమం విజయవంతంగా నిర్వహణ కోసం సిబ్బంది శ్రమించారు. అధికారులు చేపట్టిన పనితీరుపై స్థానికులు ప్రశంసలు కురిపించారు.

## ఆన్లైన్ అప్పు వల్ల యువకుడు సూసైడ్ చేసుకున్న వైనం.

### ఇబ్రహీంపట్నం దండుమైలారం గ్రామంలో.

### అర్చన నవీన్ కుమార్ కురుమ బెడ్ రూములో చీరతో ఉరి.

### కన్నీరు మున్నీరైన తల్లిదండ్రులు.



ఇబ్రహీంపట్నం (నేటి శుభోదయ)నవంబర్ 24: ఇబ్రహీంపట్నం మండల కేంద్రంలోని దండుమైలారం గ్రామానికి చెందిన యువకుడు నవీన్ కురుమ తల్లిదండ్రులు అనిత, రామలింగం కుమారుడు అర్చన నవీన్ కురుమ మరణం, జీర్ణించుకోలేని బంధుమిత్రులు అనిత రామలింగానికి ఒక కొడుకు ఇద్దరు కుమార్తెలు ఉన్నారు. ఇంటి వారసుడు అర్చన నవీన్ చనిపోవడంతో బంధుమిత్రుల ఆవేదన అంతుపట్టలేనిది. ఆన్లైన్లో అప్పు తీసుకున్నందుకు ఆప్ ద్వారా వేధించడంతో చనిపోయాడని. యువకులు ఆన్లైన్ బెట్టింగ్ కు ఆన్లైన్ ఆప్ లోన్లకి దూరంగా ఉండాలని ఎస్సై చందర్ సింగ్ తెలిపారు. ఒక కుటుంబం ఆన్లైన్ బెట్టింగ్ ద్వారా ఆన్లైన్ అప్ లోన్ తీసుకున్నందుకు పదేపదే లోను కట్టాలని వేధించడం చే చనిపోవడం జరిగిందని.పోలీసుల ద్వారా తెలిసింది. ఆన్లైన్ కంపెనీలు ఈ పద్ధతిలో ఆప్ లోలోన్లు ఇవ్వడం చేత.ఆన్లైన్ ఆప్ ఆగడాలు పెరుగుతున్నాయని తల్లిదండ్రులు, యువకులు అందరూ కూడా వీటికి అడ్డుకట్ట వేయాలని కోరుతున్నారు. ఈ కేసును ప్రత్యేకంగా ఇబ్రహీంపట్నం పోలీసు అధికారి చంద్ర సింగ్ పంచనామ చేసి బాధ్యత కుటుంబానికి న్యాయం చేసే విధంగా అన్ని కార్యక్రమాలు నిర్వహించారు.



## తెలంగాణ రాష్ట్రంలో మహిళలకు విశిష్ట గౌరవం

### ఐకెపి అసిస్టెంట్ ప్రాజెక్టు మేనేజర్ కలకోట సంపత్ కుమార్



తిరుమలాయపాలెం, నేటి శుభోదయ ::: తెలంగాణ రాష్ట్రంలో స్వయం సహాయక మహిళలకు విశిష్ట గౌరవంతో పాటు వారు ఆర్థికంగా ఎదిగేందుకు ప్రభుత్వం ఎంతో కురిచేస్తుందని తిరుమలాయపాలెం ఐకెపి అసిస్టెంట్ ప్రాజెక్టు మేనేజర్ కలకోట సంపత్ కుమార్ అన్నారు. తిరుమలాయపాలెం మండలంలో పలు గ్రామాలతోపాటు పిండిప్రోలు గ్రామంలో ఇందిరమ్మ చీరలను పంపిణీలో స్వయంగా ఇంటింటికి వెళ్లి మహిళలకు చీరలు పంపిణీ చేసి ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రతి స్వయం సహాయక సంఘాల సభ్యులు ఆర్థికంగా ఎదగాలని ప్రభుత్వం వారిని ఎంతో ప్రోత్సహిస్తుందని పావలా వడ్డీ రుణాలు చిరు వ్యాపారులకు ఆర్థిక వెసులుబాటు కల్పిస్తుందని అన్నారు.. బ్యాంకు లింకేజీ ద్వారా ప్రతి సభ్యురాలికి రెండు లక్షల రుణం పొందే విధంగా ప్రోత్సహిస్తున్నామని రాష్ట్రవ్యాప్తంగా కోటి మంది మహిళలను కోటీశ్వరులు చేయడమే ధ్యేయంగా ప్రభుత్వం దృఢ సంకల్పంతో ఉందన్నారు. ప్రతి స్వయం సహాయక సభ్యురాలు బ్యాంకు ఎత్తుగత ఖాతా ఉన్నట్లయితే ఇన్సూరెన్స్ ఉండే విధంగా చూసుకోవాలని ప్రమాదవశాత్తు ఏమైనా జరిగితే వారి కుటుంబానికి ఆర్థికంగా అండగా ఉంటుందని తెలిపారు. ఇంటింటికి చీరలు పంపిణీ చేసిన వివో ఏ లను ఆయన ప్రత్యేకంగా అభినందించారు. ఈ కార్యక్రమాల్లో మద్దులపల్లి మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ వనవాసం నరేందర్ రెడ్డి ముద్దులపల్లి మార్కెట్ కమిటీ డైరెక్టర్లు ఉప్పునూతల నాగేశ్వరరావు నంద్యాల శ్యాంసుందర్ రెడ్డి నల్లమల్ల ప్రతాప్ జడల నగేష్ గౌడ్ పోట్ల కిరణ్ కుమార్ పిండిప్రోలు పంచాయతీ కార్యదర్శి టి.రాము ఇందిరమ్మ కమిటీ సభ్యులు గ్రామ పెద్దలు చామకూరి శ్రీనివాస్ దొడ్డ గురవయ్య రావూరి యాకుబ్రావ్, ఎస్ కే సలీం, మాజీ సర్పంచ్ అంగడి వీరస్వామి, ఆరెంపల కేతమ్మ, వివో ప్రెసిడెంట్ ఆర్ స్వాతి, వివోఏ మేకల కృష్ణవేణి,స్వయం సహాయక సభ్యులకు ఇంటింటికి తిరిగి సరే చీరల పంపిణీ కార్యక్రమాన్ని నిర్వహించారు.



## కోర్టుల ముందుకు కూడా బల నిరూపణకు దిగుతున్న ఆర్థిక ఉగ్రవాది,,,

### రప్ప రప్ప స్లోగన్ తో పెక్సీలు దేనికి సంకేతం!

### న్యాయ వ్యవస్థకే సవాలు విసిరేలా జగన్ వ్యవహరించారు,,,

### జగన్ కోర్టు కు వస్తున్నాడని వైసీపీ శ్రేణులు విస్తృత ప్రచారం,,,

### టిడిపి రాష్ట్ర అధికార ప్రతినిధి పాతర్ల రమేష్,,,



అమరావతి నవంబర్ 24(**నేటి శుభోదయ**): నేటి శుభోదయ భారతదేశ ప్రజాస్వామ్యంలో ప్రతి ఒక్కరికి ఒకే న్యాయం ఉంటుందని సంపన్నుడైనా, నిరుపేదైనా చట్టం ముందు అందరూ సమానమేనని తెలుగు దేశం పార్టీ రాష్ట్ర అధికార ప్రతినిధి పాతర్ల రమేష్ అన్నారు అమరావతి లో సోమవారం ఆయన విలేకరులతో మాట్లాడుతూ గతంలో భారత ప్రధానిగా పనిచేసిన పీవీ నరసింహారావు, అలాగే లాలూ ప్రసాద్ యాదవ్, జయలలిత, అరవింద్ కేజ్రివాల్ వంటి ప్రముఖ నాయకులు ఎటువంటి హడావుడి లేకుండా కోర్టులకు హాజరయ్యారని, కానీ ఈనెల 20 తేదీ న హైదరాబాద్ లో సిబిఐ కోర్టులో జగన్ రెడ్డి చట్టాలకు అతీతుడిలా వ్యవహరించాడని. 11 సీబీఐ ఛార్జిషీట్లు, 9 ఈడీ ఛార్జిషీట్లలో తీవ్రమైన ఆర్థిక నేరంలో ఎ1గా ఉండి, రూ.43 వేల కోట్లకు పైగా అవినీతి నిర్ధారించబడి 6 సంవత్సరాల తర్వాత కోర్టుకి హాజరవుతూ జగన్ రెడ్డి వ్యవహరించిన తీరు సభ్య సమాజం తలదించుకునేలా ఉందని ఆయన మండిపడ్డారు బేగంపేట విమానాశ్రయం నుంచి నాంపల్లి కోర్టు వరకు ట్రాఫిక్ ఇబ్బందులు కలిగిస్తూ భారీ ర్యాలీ నిర్వహించడం, రప్పా.. రప్పా స్లోగన్స్ తో ఫ్లెక్సీలు కట్టడం దేనికి సంకేతం? క్రిమినల్ కేసుల్లో ముద్దాయిగా ఉన్న వ్యక్తులు ఎవరైనా హోదాలతో సంబంధం లేకుండా న్యాయస్థానాల డైరెక్షన్ ప్రకారం విచారణకు హాజరవ్వాలి. కానీ జగన్ రెడ్డి అందుకు విరుద్ధంగా వ్యవహరిస్తున్నాడని ఆయన తీవ్రంగా విమర్శించారు ఆర్థిక నేరాల్లో ప్రధాన నిందితుడిగా ఉండి గత 6 సంవత్సరాలుగా ట్రయల్ కోర్టుకు కూడా హాజరు కాకుండా కేసుల విచారణను ఉద్దేశపూర్వకంగా జాప్యం చేస్తున్నారని. నేడు కోర్టుకు తప్పనిసరిగా హాజరవ్వాలని ఉత్తర్వులు ఇస్తే. పశ్చాత్తాపం లేకుండా న్యాయ వ్యవస్థకే సవాల్ విసిరేలా జగన్ రెడ్డి వ్యవహరించడం సిగ్గు చేటు అని ఆయన విమర్శించారు గతంలో కోర్టుకు హాజరవ్వమని ఆదేశాలు ఇస్తే తాము విజయవాడ నుంచి హైదరాబాద్ లోని నాంపల్లి కోర్టుకు రావడం ఖర్చుతో కూడుకున్న వ్యవహారమని చెప్పిన జగన్ రెడ్డి ఇప్పుడు బెంగళూరు నుంచి ప్రత్యేక చార్టెర్డ్ విమానంలో ఎలా వచ్చారని ఆయన ప్రశ్నించారు నాంపల్లి సీబిఐ కోర్టుకు జగన్ రెడ్డి వస్తున్నాడు. బల ప్రదర్శన చేయాలంటూ గత రెండు మూడు రోజులుగా సోషల్ మీడియాలో వైసీపీ శ్రేణులు పెద్ద ఎత్తున ప్రచారం ఇవ్వటం వెనుక తాడేపల్లి ప్యాలేస్ పెద్దల డైరెక్షన్ ఉందని ఆయన ఆరోపించారు పరోక్షకంగా చలో హైదరాబాద్ కు పిలుపునిచ్చి తాను కోర్టుకు వస్తే శాంతి భద్రతలు ఈ విధంగా ఉంటాయని హెచ్చరించేందుకు చేసిన బలప్రదర్శన ఇదని ఆయన విమర్శించారు 2004 - 2009 మధ్య తండ్రి అధికారాన్ని అడ్డుపెట్టుకుని క్విడ్ ప్రోకో 1 లో లక్ష కోట్ల అవినీతికి పాల్పడ్డారని ఆయన విమర్శించారు 2019 2024 మధ్య 3 లక్షల కోట్ల అవినీతికి పాల్పడ్డారని ఆయన ఆరోపించారు జగన్ అవినీతి సామ్రాజ్యం గురించి వాస్తవాలు బయటకు రాకూడదన్న ఉద్దేశంతో కేసుల విచారణను జాప్యం చేస్తున్నారని ఆయన మండిపడ్డారు తాడేపల్లిలో జగన్ రెడ్డి ఉంటున్న ఇంటిదగ్గర నుంచి లోటస్ పాండ్ బెంగళూరులోని ఎలహంక ప్యాలెస్,సాక్షి టీవీ , సాక్షి పేపరు, భారతీయ సిమెంట్, సరస్వతి పవర్, అన్నీ క్విడ్ ప్రోకోలో భాగంగా వచ్చినవేనని ఆయన ఆరోపించారు జగన్ సొంతంగా సంపాదించి పెట్టిన కంపెనీ కానీ, కొన్న ఆస్తి కానీ ఒక్కటైనా ఉందా? అని ఆయన ప్రశ్నించారు జగన్ కంపెనీలలో పెట్టిన పెట్టుబడులన్నీ మోసపూరితమే పారిశ్రామిక వేత్తలను బెదిరించి పెట్టుబడులు పెట్టించుకున్న జగన్ రెడ్డి ఇప్పుడు కూడా అదే బెదిరింపు ధోరణితో అహంకారపూరితంగా వ్యవహరిస్తున్నారని ఆయన విమర్శించారు కేసుల విచారణ ముందుకు సాగకూడదనే ఉద్దేశంతో వాయిదా పిటిషన్లు క్లాస్ పిటిషన్లు వేస్తూ జాప్యం చేస్తున్నారని ఆయన విమర్శించారు న్యాయ వ్యవస్థ పట్ల జగన్ వ్యవహరిస్తున్న తీరు ఆక్షేపనయమని 2019 2024 మధ్య న్యాయస్థానాలపై జడ్జీలను దూషించటము బెదిరిస్తూ అసభ్య పదజాలంతో పోస్టింగులు పెట్టించారని ఆయన విమర్శించారు ఇప్పుడు న్యాయవాదులను కోర్టులను సవాల్ చేసేలా భారీ ర్యాలీలతో జగన్ హాజరవడం జరుగుతుందని పాతర్ల రమేష్ విమర్శించారు

## శేరిలింగంపల్లి 200 కోట్లతో ఇంటిగ్రేటెడ్ స్కూల్ పాఠశాల నిర్మాణం ..

### స్థలం మంజూరు చేయాలని హెచ్ఎండిఏ కమిషనర్ సర్ఫరాజ్ అహ్మద్ ని కోరిన చైర్మన్ ఆరెకపూడి గాంధీ..



శేరిలింగంపల్లి నేటి శుభోదయ ప్రతినిధి..: శేరిలింగంపల్లి నియోజకవర్గం కు 200 కోట్లతో ఇంటిగ్రేటెడ్ స్కూల్ మంజూరు అయినది. పాఠశాల నిర్మాణం కొరకు హెచ్ఎండిఏ పరిధిలోస్థలం మంజూరు చేయాలని హెచ్ఎండిఏ కమిషనర్ సర్ఫరాజ్ అహ్మద్ ని కోరిన పి ఎ సి చైర్మన్ ఆరెకపూడి గాంధీ. అమీర్ పెట్ లోని హెచ్ఎండిఏ కార్యాలయంలో హెచ్ఎండిఏ కమిషనర్ సర్ఫరాజ్ అహ్మద్ ని మర్యాదపూర్వకంగా కలిసి శేరిలింగంపల్లి నియోజకవర్గం కు ?200 కోట్లతో ఇంటిగ్రేటెడ్ స్కూల్ మంజూరు అయినది. పాఠశాల నిర్మాణం కొరకు హెచ్ఎండి ఏ పరిధిలోస్థలం మంజూరు చేయాలని వినతిపత్రం సమర్పించిన పి ఏ సి చైర్మన్ ఆరెకపూడి గాంధీ . ఈ సందర్భంగా పి ఏ సి చైర్మన్ గాంధీ మాట్లాడుతూ.. ముఖ్యమంత్రి ఏ.రేవంత్ రెడ్డి మార్గదర్శకంలో రూ.200కోట్లతో అంతర్జాతీయ ప్రమాణాలతో పేద, మధ్య తరగతి విద్యార్థులకు అంతర్జాతీయ స్థాయి విద్యను అందించాలనే లక్ష్యంతో ముఖ్య మంత్రి రేవంత్‌రెడ్డి చేస్తున్న ఇండియా ఇంటిగ్రేటెడ్ రెసిడెన్షియల్ స్కూల్స్ ఏర్పాటులో భాగంగా మన శేరిలింగంపల్లి నియోజకవర్గనికి అవకాశం లభించింది. శేరిలింగంపల్లి నియోజకవర్గానికి అడగగానే రెసిడెన్షియల్ స్కూల్స్ ఏర్పాటుకొరకు బడ్జెట్ కేటాయించినందుకు గాను ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి కి నా తరపున నియోజకవర్గ ప్రజానీకం తరపున హృదయ పూర్వక ధన్యవాదాలు తెలియజేస్తున్నాను అని పి ఏ సి చైర్మన్ గాంధీ తెలియచేసారు శేరిలింగంపల్లి నియోజకవర్గానికి రూ. 200 కోట్ల నిధులతో ఆధునిక సదుపాయాలుతో కూడిన ఇంటిగ్రేటెడ్ స్కూల్‌ను రాష్ట్ర ప్రభుత్వం మంజూరు చేసింది. కావున నియోజకవర్గ పరిధిలోని హెచ్ఎండిఏ పరిధిలో ఉన్న స్థలం ను పాఠశాల నిర్మాణం కోసం కేటాయించాలని, హెచ్ఎండిఏ కమిషనర్ ని కోరడం జరిగినది అని, అన్ని హంగులతో సకల సౌకర్యాలతో పాఠశాల ను నిర్మించడం జరుగుతుంది అని, కావున సరిపడా స్థలం కేటా యించాలని కమిషనర్ ను పి ఏ సి చైర్మన్ గాంధీ కోరడం జరిగినది. దీనికి స్పందించిన హెచ్ఎండిఏ కమిషనర్ సర్ఫరాజ్ అహ్మద్ సానుకూలంగా స్పందించడం జరిగినది. శేరిలింగంపల్లి నియోజకవర్గం విద్యారంగ అభివృద్ధిలో ఇది ఒక కీలక మైలురాయి. పిల్లలు ఇక మెట్రో స్థాయి వసతులతో కూడిన పాఠశాలలో చదివే అవకాశాన్ని పొందనున్నారు.ఈ ప్రాజెక్టు రాష్ట్రానికి, ముఖ్యంగా మా నియోజకవర్గానికి రావడం గర్వంగా ఉంది.ఈ ఇంటిగ్రేటెడ్ స్కూల్ మంజూరులో కీలకపాత్ర పోషించిన ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి కి రాష్ట్ర ప్రభుత్వానికి మా శేరిలింగంపల్లి నియోజకవర్గ ప్రజలతరుపున, మా తరుపున హృదయపూర్వక కృతజ్ఞతలు తెలియజేస్తున్నాము,అని ఈ పాఠశాల ద్వారా పేద, మధ్యతరగతి విద్యార్థులు సైతం నాణ్యమైన విద్యను పొందుతారని,ఇది నియోజకవర్గ భవిష్యత్తు తరాల విద్యాభివృద్ధికి బలమైన పునాది కానుందని పి ఏ సి చైర్మన్ గాంధీ తెలియచేసారు.

## చీరల పంపిణీ చేసిన ఎమ్మెల్యే కసిరెడ్డి

### మహిళా ఉన్నతి తెలంగాణ ప్రగతి ఇందిరా మహిళ శక్తి చీరల పంపిణీ చేసిన ఎమ్మెల్యే కసి రెడ్డి



నేటిశుభోదయ తలకొండపల్లి : రంగారెడ్డి జిల్లా తలకొండపల్లి మండలంలోని దేవకి గార్డెన్ లో మహిళలకు ఇందిరా మహిళా శక్తి చీరలను అందజేసిన కల్వ కుర్తి శాసనసభ్యులు కసి రెడ్డి నారాయణరెడ్డి ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ రేవంత్ రెడ్డి నాయకత్వం లోని ప్రజా ప్రభుత్వం ప్రజలకు ఇచ్చిన ప్రతి హామీని అమలు చేస్తుంది అని చెప్పారు,తలకొండపల్లి మండలాన్ని ఆదర్శ మండలంగా తీర్చి దిద్దుతాను అని చెప్పారు,త్వరలోనే వెల్జాల గ్రామానికి తెలంగాణ పబ్లిక్ స్కూల్ మంజూరు చేస్తున్నామని చెప్పడం జరిగింది మరియు 11 సంవత్సరాలు దేశ ప్రధానిగా పేదలకు ఇందిరమ్మ ఇండ్లు,భూములు పంచడంతోపాటు అనేక సంస్కరణలు చేపట్టిన ఉక్కు మహిళ,మాజీ ప్రధాని,భారతరత్న ఇందిరా గాంధీ పేరుపైన తెలంగాణలోని 18 సంవత్సరాలు నిండిన ప్రతి మహిళకు ఇందిరా మహిళా శక్తి చీరలను తెలంగాణ ప్రజా ప్రభుత్వం అందజేస్తుంది అని తెలిపారు. తెలంగాణ ఆడపడుచులకు ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి కానుక అందజేసినందుకు వారికి ఈ సందర్భంగా ప్రత్యేక ధన్యవాదాలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో అమన్ గల్ మార్కెట్ కమిటీ చైర్మన్ యటా గీత నరసింహ ముదిరాజ్, పి.పి.సి సభ్యులు అయిల్ శ్రీనివాస్ గౌడ్,పిఎసిఎస్ చైర్మన్ గట్ల కేశవరెడ్డి , మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు డొకురి ప్రభాకర్ రెడ్డి, పి.సి.సి కిసాన్ సెల్ కార్యదర్శి డి .మోహన్ రెడ్డి,సీనియర్ నాయకులు కాసు శ్రీనివాస్ రెడ్డి, మార్కెట్ కమిటీ డైరెక్టర్లు, తాజా మాజీ ప్రజా ప్రతినిధులు, పార్టీ అనుబంధ సంఘల అధ్యక్షులు,అధికారులు,మహిళ సోదరీమణులు, కార్యకర్తలు,అభిమానులు,పాల్గొన్నారు.



## బాపట్ల జిల్లా ఎస్పి ఉమామహేశ్వరరావు గారి ఆదేశాల మేరకు బాపట్ల డిఎస్పి రామాంజనేయులు గారి నేతృత్వంలో బాపట్ల టౌన్ సిఐ రాంబాబు వాహన తనిఖీ నిర్వహించారు.




బాపట్ల ప్రతినిధి నవంబర్ 24 (నేటి శుభోదయ): ఈ రోజు బాపట్ల టౌన్ సీఐ రాంబాబు గారు మరియు వారి సిబ్బందితో బాపట్ల టౌన్ లోని చీల్ రోడ్ సెంటర్ నందు వెహికల్ చెకింగ్ చేయడం జరిగింది.. నిబంధనలు అతిక్రమించిన వాహనాలపై జరిమానా విధించడం జరిగింది.. ఎన్డిపిఎస్,గంజాయి , మాదకద్రవ్యాలు వంటి నియంత్రణకు సంబంధించి కూడా వెహికల్ చెకింగ్ చేయడం జరిగింది . ఈ కార్యక్రమంలో బాపట్ల టౌన్ సిఐ రాంబాబు మరియు ఏఎస్ఐ, వారి సిబ్బంది పాల్గొన్నారు.

## భద్ర తండాలో ఇందిరమ్మ చీరల పంపిణీ



ఏన్కూర్, నవంబర్ 24, (నేటి శుభోదయం)::: ఏన్కూర్ మండల పరిధిలోని భద్ర తండ గ్రామంలో సోమవారం ఇందిరమ్మ చీరల పంపిణీ కార్యక్రమం నిర్వహించారు.ఈ సందర్భంగా కాంగ్రెస్ పార్టీ నాయకులు మాట్లాడుతూ.... ఆడపడుచులకు సారే పెట్టే సంప్రదాయం ఉన్నదని దీంతో కాంగ్రెస్ ప్రభుత్వం మహిళలకు ఎంతో ప్రతిష్టాత్మకంగా తీసుకొని ఇందిరమ్మ చీరలు పంపిణీ చేస్తుందని, ఈనాడు మహిళలకు అనేక సంక్షేమ పథకాలు కాంగ్రెస్ ప్రభుత్వం అందిస్తుందని, మహిళలకు చీరలు పంపిణీ చేయడం తోబుట్టువు కు చీర ఇవ్వటం ఎంతో సంతోషంగా ఉందని అన్నారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు ఎస్కే గాలిబ్, అంజిబాబు, బానోతు లక్ష్మ, బానోతు వీరన్న, తేజవత్ పార్వతి, మహిళలు, తదితరులు పాల్గొన్నారు.

## ప్రజావాణిలో (40 ) ఫిర్యాదులు.

### రంగారెడ్డి జిల్లా కలెక్టర్ సి నారాయణరెడ్డి.



ఇబ్రహీంపట్నం (నేటి శుభోదయ)ప్రతినిధి నవంబర్ 24: సోమవారం జిల్లా కార్యాలయాల సముదాయ సమావేశ మందిరంలో నిర్వహించిన ప్రజావాణి కార్యక్రమానికి (40) ఫిర్యాదులు అందాయి. జిల్లాలోని వివిధ ప్రాంతాల నుండి వచ్చిన ఫిర్యాదుదారులు తమ సమస్యలను జిల్లా కలెక్టర్ సి,నారాయణ రెడ్డికి విన్నవిస్తూ అర్జీలు సమర్పించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ ప్రజా సమస్యల సత్వర పరిష్కారం కోసం నిర్వహిస్తున్న ప్రజావాణి కార్యక్రమంలో ప్రజలు అందించే వినతులను సంబంధిత శాఖల జిల్లా అధికారులు తక్షణమే పరిష్కరించాలని ఆదేశించారు. అర్జీలను పెండింగ్ లో పెట్టకుండా ఎప్పటికప్పుడు పరిశీలన జరుపుతూపరిష్కరించాలని అధికారులను ఆదేశించారు. రెవెన్యూ శాఖ- 08, ఇతర శాఖలు - 32, మొత్తం 40 దరఖస్తులు అందాయి. ఈ కార్యక్రమంలో జిల్లా అదనపు కలెక్టర్ చంద్రా రెడ్డి, జిల్లా రెవెన్యూ అధికారి సంగీత, వివిధ శాఖల జిల్లా అధికారులు, మున్సిపల్ అధికారులు, మండల తహశీల్దారులు, కలెక్టరేట్ సూపరింటెండెంట్లు, సంబంధిత అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

నేటి శుభోదయ తెలుగు దినపత్రిక
మంగళవారం - 25 - నవంబర్ - 2025

## వల్లి సుబ్రహ్మణ్యం స్వామి రెండో రోజు పూజలు

ఉరవకొండ నవంబర్ 24 మండల రిపోర్టర్ సీతామాలక్ష్మి ( నేటి శుభోదయ తెలుగు దినపత్రిక ):




మండలం లోని వల్లి సుబ్రహ్మణ్యం స్వామి దేవాలయంలో ఐదు రోజులు పూజలు ఘనంగా జరుగుతున్నాయి. దానిలో భాగంగా రెండో రోజు పూజలో వల్లిసుబ్రహ్మణ్యం స్వామి ని కొబ్బరి బొండాలుతో అభిషేకం చేసి స్వామి వారిని పూలతో అందంగా ముస్తాబు చేయడం జరిగింది. అలాగే కుంకుమ అర్చన చేయడం జరిగింది. భక్తులు వారి వారి దోషనివారణ కోసం హెూమ గుండములో పరిహారములు చేయించు కోవడం జరిగింది. పూజారి స్వామి వారి పూజలు గురించి చెప్పడం జరిగింది.

## 19 వేల 670 ఎస్.హెచ్.జి. లకు 19 కోట్ల 27 లక్షల రూపాయల వడ్డీ లేని రుణాలు పంపిణీ

**– ఖమ్మం జిల్లా కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి**

**నేడు ప్రతి నియోజకవర్గంలో వడ్డీ లేని రుణాలు పంపిణీ**

**వడ్డీ లేని రుణాలు పంపిణీ కార్యక్రమంపై పత్రిక ప్రకటన విడుదల చేసిన జిల్లా కలెక్టర్**




ఖమ్మం, నేటి శుభోదయ ::: ఖమ్మం జిల్లాలో ఉన్న 19 వేల 670 మహిళా స్వయం సహాయక సంఘాలకు 19 కోట్ల 27 లక్షల రూపాయల వడ్డీ లేని రుణాలు నేడు (నవంబర్ 25న) మంగళవారం నాడు పంపిణీ చేయడం జరుగుతుందని జిల్లా కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి సోమవారం ఒక ప్రకటనలో తెలిపారు. ప్రజా ప్రభుత్వం మహిళా సంక్షేమానికి అధిక ప్రాధాన్యత కల్పించి వడ్డీ లేని రుణం పథకాన్ని పునః రుద్దరించిందని అన్నారు. ఖమ్మం జిల్లాలో డిసెంబర్ 2023 నుంచి సెప్టెంబర్ 2024 వరకు రెండు విడతల్లో ఇప్పటి వరకు 16 వేల 48 స్వయం సహాయక మహిళా సంఘాలకు 37 కోట్ల 87 లక్షల రూపాయల వడ్డీ లేని రుణాలు పంపిణీ చేయడం జరిగిందని అన్నారు. అక్టోబర్ 2024 నుంచి ఫిబ్రవరి 2025 వరకు మహిళా సంఘాలు తీసుకున్న రుణాలకు గాను మరో 19 కోట్ల 27 లక్షల రూపాయలు 19 వేల 670 స్వయం సహాయక మహిళా సంఘాలకు ప్రభుత్వం నేడు విడుదల చేసిందని, వీటిని నవంబర్ 25న అసెంబ్లీ నియోజక వర్గాల వారీగా పంపిణీ చేయడం జరుగుతుందని అన్నారు. వడ్డీ లేని రుణాల పంపిణీ కార్యక్రమం ఖమ్మం నియోజకవర్గం పరిధిలో రఘునాథపాలెం రైతు వేదికలో 996 స్వయం సహాయక సంఘాలకు 99 లక్షల 95 వేల రూపాయలు, మధిర నియోజక వర్గం పరిధిలో శ్రీరస్తు ఫంక్షన్ హాల్లో 4782 మహిళా సంఘాలకు 4 కోట్ల 99 లక్షల రూపాయలు, పాలేరు నియోజకవర్గం పరిధిలో కూసుమంచి ఎస్.ఆర్. ఫంక్షన్ హాల్ లో 4750 మహిళా సంఘాలకు 4 కోట్ల 75 లక్షల రూపాయలు, సత్తుపల్లి నియోజకవర్గ పరిధిలో ఎంఆర్ గార్డెన్స్, సత్తుపల్లి నందు 5039 మహిళా సంఘాలకు 4 కోట్ల 67 లక్షల రూపాయలు, వైరా అసెంబ్లీ నియోజకవర్గం పరిధిలో వైరా గిరిజన భవన్ లో 3323 మహిళా సంఘాలకు 3 కోట్ల 13 లక్షల రూపాయలు, ఇల్లెందు నియోజకవర్గం పరిధిలోని కామేపల్లి మండలంలో 780 మహిళా సంఘాలకు 71 లక్షల 41 వేల రూపాయల వడ్డీ లేని రుణాలు నవంబర్ 25న పంపిణీ చేస్తామని కలెక్టర్ అన్నారు. వడ్డీ లేని రుణాలు పంపిణీ కార్యక్రమంలో ప్రజా ప్రతినిధులు, జిల్లా ఉన్నతాధికారులు పాల్గొంటారని, మహిళా సంఘాల సభ్యులు, ప్రజలు పెద్ద ఎత్తున పాల్గొని ఈ కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని జిల్లా కలెక్టర్ ఆ ప్రకటనలో పిలుపునిచ్చారు.

## ఆరుట్ల గౌడ సంఘం స్మశాన వాటికను ఏర్పాటు చేయాలి

**కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు మాదరగొని జంగయ్య గౌడ్.**

**స్థానాల గదుల చుట్టూ ప్రహరీ గోడ నిర్మాణానికి నిధులను ఇవ్వాలి.**

**ఇబ్రహీంపట్నం ఎమ్మెల్యే మల్ రెడ్డి రంగారెడ్డికి వినతి పత్రం చేసిన ఆరుట్ల గౌడ సంఘం సభ్యులు**



ఇబ్రహీంపట్నం (నేటి శుభోదయ)ప్రతినిధి నవంబర్ 24: మంచాల మండలం ఆరుట్ల గ్రామం లోని గౌడ సంఘానికి సంబంధించిన స్మశాన వాటిక స్థానాలగదులకు రక్షణ లేకపోవడంతో ఆరుట్ల గౌడ సంఘం సభ్యులు అందరూ కలిసి ఇబ్రహీంపట్నం ఎమ్మెల్యే మల్ రెడ్డి రంగారెడ్డి తొర్రూర్ క్యాంప్ కార్యాలయం వద్దకు వెళ్లి గౌడ సంఘం స్మశాన వాటిక స్థానాల గదుల రక్షణ కోసం ప్రహరీ గోడ నిర్మాణం కోసం నిధులు మంజూరు చేయాలని కోరుతూ ఎమ్మెల్యేమల్ రెడ్డి రంగారెడ్డికి గౌడ సంఘం సభ్యులు వినతిపత్రం అంద జేశారు వెంటనే స్పందించిన ఎమ్మెల్యే మల్ రెడ్డి రంగారెడ్డి గౌడసంఘం స్మశాన వాటిక గదుల రక్షణ కోసం వారి గూడ నిర్మాణానికి నిధులు మంజూరు చేయిస్తా అని హామీ ఇచ్చి వెంటనే డి ఈ అధికారికి చెప్పడం జరిగింది ఈ సందర్భంగామావిన్న పాన్ని విని వెంటనే స్పందించిన ఎ మ్మెల్యే మల్ రెడ్డి రంగారెడ్డికి గౌడ సంఘం సభ్యులు ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు ఈ కార్యక్రమంలో ఆరుట్ల మాజీ సర్పంచ్ సుంకరి పాండరీనాథ్ గౌడ్ కొంగర విష్ణువర్ధన్ రెడ్డి గౌడ సంఘం సభ్యులు మారగోని సత్యనారాయణ గౌడ్ మద్దెల గోపాల్ గౌడ్ పాండాల యాదయ్య గౌడ్ చెరుకు నరసింహగౌడ్ అంతటి రాజుగౌడ్ మాధగోని జంగయ్యగౌడ్ మారగోని మాసయ్య గౌడ్ మద్దెల రాజుగౌడ్ సుంకరి దానయ్యగౌడ్ మారగోని జంగయ్యగౌడ్ పాండాల శ్రీనివాస్ గౌడ్ ముద్దం జంగయ్యగౌడ్ బత్తుల రాజుగౌడ్ మారగోనిశ్రీ కాంత్ గౌడ్ నాయకులు చీమల జంగయ్య యాదవ్ ముచ్చర్ల వెంకటేష్ యాదవ్ వెదిరె సికిందర్ రెడ్డి తదిత రులు పాల్గొన్నారు.

## మధిర లో ఏసీబీ కి పట్టుబడ్డ అసిస్టెంట్ లేబర్ ఆఫీసర్ కె చందర్

**ఏసీబీ డీఎస్పీ - వై.రమేష ప్రెస్ మీట్ లో వెల్లడి**




ఖమ్మం, మధిర, నేటి శుభోదయ ::: ఖమ్మం జిల్లా, మధిర ఓ భవన కార్మికుడు చనిపోతే అతని పేరు మీద వచ్చే ఇన్సూరెన్స్ డబ్బులు లక్ష 30 వేల రూపాయల బిల్లు పాస్ చేసేందుకు అసిస్టెంట్ లేబర్ ఆఫీసర్ చందర్ రూ 15 వేల లంచం డిమాండ్ చేశాడు. మృతుడి భార్య నుండి సోమవారం రూ 15 వేల లంచం ఖమ్మం రోడ్ లో మధిర చెందిన అసిస్టెంట్ లేబర్ ఆఫీసర్ కె చందర్ తీసుకుంటుండగా ఏసిబి డిఎస్పి వై.రమేష్ రెడ్ హ్యాండెడ్ పట్టుకున్నట్లు విలేకరుల సమావేశంలో తెలియజేశారు. ఏ అధికరణ తను చేయవలసిన పని చేయక ఇబ్బంది పెడుతూ ఏ విధమైన లంచం అడిగిన వెంటనే బాధితులు ఏసీబీని ఆశ్రయించాలని వారు కోరారు. చాలామంది అపోహలతో ఏసిబి ను సంప్రదించకుండా లంచాలను అధికారులకు ఇస్తున్నారని ఎటువంటి అపోహలకు పోకుండా ఏసీబీ అధికారులకు తెలియజేయాలని ఖమ్మం ఏసిబి డి.ఎస్.పి వై రమేష్ తెలిపారు.

## రైతు సంక్షేమమే లక్ష్యంగా పనిచేస్తున్నాం : ఏలూరు ఎంపీ పుట్టా మహేష్ కుమార్

- రైతు సమస్యల పరిష్కారానికే తొలి ప్రాధాన్యం
- అన్నదాత సుఖీభవ పీఎం కిసాన్ పథకంతో రైతుల కుటుంబాల్లో సంతోషం
- ప్రకృతి వైపరీత్యాలతో పంట నష్టపోయిన రైతులకు 20,000
- ఏలూరు జిల్లాలో ఫుడ్ ప్రాసెసింగ్ పరిశ్రమలు ఏర్పాటు
- "రైతన్నా..మీకోసం" కార్యక్రమం సందర్భంగా ఎంపీ ప్రకటన



ఏలూరు, నేటి శుభోదయ ::: రైతు సంక్షేమమే లక్ష్యంగా కూటమి ప్రభుత్వం పనిచేస్తోందన్నారు ఏలూరు ఎంపీ పుట్టా మహేష్ కుమార్. అన్నదాతల్లో అవగాహన కోసం "రైతన్నా మీకోసం" పేరుతో సోమవారం నుంచి డిసెంబర్ 2 వరకూ వ్యవసాయ శాఖ ఆధ్వర్యంలో ప్రత్యేక కార్యక్రమం చేపట్టిన సందర్భంగా ఒక ప్రకటన విడుదల చేసిన ఏలూరు ఎంపీ రాష్ట్రంలో ప్రతి ఎకరాకు నీళ్లివ్వాలనే లక్ష్యంతో పోలవరం సహా అన్ని ప్రాజెక్టులను పూర్తి చేసేందుకు ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు నేతృత్వంలో కూటమి ప్రభుత్వం కృషి చేస్తోందన్నారు. కూటమి ప్రభుత్వం వచ్చిన తర్వాత మాత్రమే అన్ని ప్రాజెక్టులకు సకాలంలో నీరు విడుదల చేస్తున్నామని చెప్పారు. చిన్న, పెద్ద నీటిపారుదల ప్రాజెక్టుల నిర్మాణ పనులన్నీ వేగంగా చేపట్టడంతోపాటు, డ్రిప్, స్ప్రింక్లర్ సేద్యాన్ని ప్రోత్సహిస్తున్నామని, బిందు సేద్యంపై 100 శాతం రాయితీ పథకాన్ని పునరుద్ధరించామని, తాజాగా రైతన్నల కోసం కిసాన్ డ్రోన్ సేవలు కూడా తీసుకొచ్చామని ఎంపీ చెప్పారు. రైతులకు పెట్టుబడి సాయంగా అన్నదాత సుఖీభవ- పిఎం కిసాన్ పథకం కింద ప్రతి రైతుకు ఏడాదికి 20,000 ఇస్తున్నామని, ఇందులో భాగంగా ఇప్పటికే రెండు విడతల్లో రాష్ట్రంలోని 46,86,838 మంది రైతు కుటుంబాలకు ఒక్కొక్కరికీ రూ. 14 వేలు చొప్పున వారి బ్యాంకు ఖాతాలో జమ చేయడం జరిగిందన్నారు. ఇది దేశంలోనే రికార్డు అని, మరే రాష్ట్రంలోనూ ఈ స్థాయి సహాయం రైతులకు అందించిన ప్రభుత్వం లేదన్నారు ఎంపీ పుట్టా మహేష్ కుమార్. వరి, పెసర, మినుము వంటి పంటలతో పాటు తొలిసారిగా పొగాకును కూడా రాష్ట్ర ప్రభుత్వం కొనుగోలు చేయడం జరిగిందన్నారు. ఏలూరు జిల్లాలో పొగాకు రైతులు అదనంగా పండించిన వర్జీనియా పొగాకు కొనుగోలుకు తాను కేంద్రాన్ని ఒప్పించడం ద్వారా పొగాకు రైతులకు దాదాపు 150 కోట్ల లబ్ది చేకూరిన విషయాన్ని ఎంపీ పుట్టా మహేష్ కుమార్ ఈ సందర్భంగా గుర్తు చేశారు. ప్రకృతి వైపరీత్యాలతో నష్టపోయిన రైతులకు గతంలో హెక్టారుకు 17 వేల రూపాయలు మాత్రమే ఇస్తుండగా, కూటమి ప్రభుత్వం వచ్చిన తర్వాత దాన్ని 8000 పెంచి మొత్తం 25000 ఇస్తున్నామని చెప్పారు. రైతులకు అదనపు ఆదాయంగా ఉంటున్న పశుసంవర్ధక రంగాన్ని కూడా ప్రోత్సహిస్తూ పాలు, మాంసం ఉత్పత్తి పెంపుదలకు చర్యలు చేపట్టామని, మెరుగైన పౌల్ట్రీ పాలసీని తీసుకువచ్చేందుకు ప్రయత్నిస్తున్నామని ఎంపీ పుట్టా మహేష్ కుమార్ వివరించారు. కూటమి ప్రభుత్వం వచ్చిన 17 నెలల్లోనే సూపర్ సిక్స్ సహా హామీలన్నీ అమలు చేసి రికార్డు సృష్టించమన్నారు. ఈ ఏడాది ఖరీఫ్ లో 7.92 లక్షల మంది రైతులకు 141.25 కోట్ల రాయితీతో 4.22 లక్షల క్వింటాళ్ల విత్తనాలు పంపిణీ చేసామని, రబీలో 11. 77 కోట్లతో 57,500 క్వింటాళ్ల విత్తనాలు ఇచ్చామని ఎంపీ చెప్పారు. ఆక్వా రైతులకు యూనిట్ కు రూ.1.50 తో విద్యుత్ సరఫరా చేస్తున్న ఘనత కూటమి ప్రభుత్వానిదే అన్నారు. వీటితోపాటు రాష్ట్రంలో ఆహార శుద్ధి (ఫుడ్ ప్రాసెసింగ్) పరిశ్రమలు ఏర్పాటు అయ్యేలా 13 వేల కోట్ల పెట్టుబడులు వచ్చే విధంగా ఇటీవల జరిగిన విశాఖ సదస్సులో రాష్ట్ర ప్రభుత్వం ఒప్పందాలు కుదుర్చుకుందన్నారు. ఏలూరు జిల్లా వ్యాప్తంగా వరి, గోధుమ, మొక్కజొన్న, చెరకు, మామిడి, కోకో, పామాయిల్, కొబ్బరి, నిమ్మ, కూరగాయలు వంటి పంటలు ఎక్కువగా సాగు చేస్తున్నారని, ఈ ప్రాంతంలో ఫుడ్ ప్రాసెసింగ్ పరిశ్రమలు, ఎంఎస్ఎంఈ పార్కులు ఏర్పాటు చేయటం రైతులకు ప్రయోజనం చేకూరుస్తుందన్నారు. వీటి వలన రైతులు తమ ఉత్పత్తులను స్థానికంగానే విక్రయించుకునే వెసులుబాటు లభించడంతో పాటు గిట్టుబాటు ధర పొందడానికి వీలుందన్నారు ఎంపీ పుట్టా మహేష్ కుమార్. అంతేగాకుండా గ్రామీణ ప్రాంతాల్లోని స్థానికులకు ప్రత్యక్షంగా, పరోక్షంగా ఉపాధి పెరుగుతుందని ఎంపీ పుట్టా మహేష్ కుమార్ తెలిపారు. ఈ విధంగా రైతుల సంక్షేమం కోసం నిరంతరం కృషి చేస్తున్న కూటమి ప్రభుత్వానికి ప్రజలంతా మద్దతుగా నిలవాలని కోరిన ఎంపీ పుట్టా మహేష్ కుమార్ జిల్లాలో రైతులకు ఏ సమస్య వచ్చినా పరిష్కరించేందుకు తాను అండగా ఉంటానని హామీ ఇచ్చారు. కూటమి ప్రభుత్వం రైతు సంక్షేమానికి చేస్తున్న కృషిని వివరించే "రైతన్నా.. మీకోసం" కార్యక్రమాన్ని విజయవంతం చేయవలసిందిగా ఈ సందర్భంగా వ్యవసాయ శాఖ అధికారులను, రైతు సంఘాల నేతలను ఎంపీ పుట్టా మహేష్ కుమార్ కోరారు.

## పక్వానికి రాకుండా కోతలు కోయ్యొద్దు

**గుడివాడ ఎమ్మెల్యే వెనిగండ్ల రాము**

**శేరికల్వపూడి గ్రామంలో రైతాంగంతో సమావేశమైన ఎమ్మెల్యే రాము**

**రైతులు కూడా అవగాహన కలిగి ఉంటూ అధికారుల సూచనలు పాటించాలి.**

**ఆరుగాలం కష్టించి పంట పండించిన రైతాంగానికి సహాయంగా ఉంటాను..**



గుడ్లవల్లేరు, నవంబర్ 24 ( అజయ్ నారగాని - నేటి శుభోదయ ) వరి పంట పక్వానికి రాకుండా రైతన్నలు కోతలు కొయ్యవద్దని గుడివాడ ఎమ్మెల్యే వెనిగండ్ల రాము సూచించారు. రైతాంగానికి ప్రభుత్వం, ప్రజా ప్రతినిధులందరం సహాయంగా ఉంటామన్నారు. గుడ్లవల్లేరు మండలం శెరికల్వపూడి గ్రామంలో సోమవారం ఉదయం ఎమ్మెల్యే వెనిగండ్ల రాము పర్యటించారు. గ్రామ రైతు సురక్ష కేంద్రంలో రైతాంగంతో ఎమ్మెల్యే రాము సమావేశమై సమస్యలు అడిగి తెలుసుకున్నారు. శెరికల్వపూడి గ్రామంతో పాటుగా సమావేశంలో పాల్గొన్న పరిసర గ్రామాల రైతులు ఎమ్మెల్యే రాముకు సమస్యలు తెలియచేశారు. సంబంధిత శాఖల అధికారులతో ఫోన్లో మాట్లాడిన ఎమ్మెల్యే రాము సమస్యల పరిష్కారానికి చర్యలు తీసుకున్నారు. అనంతరం త్రాగునీటి సమస్యను గ్రామస్తులు ఎమ్మెల్యే



రాము తీసుకురావడంతో గ్రామంలోని హెడ్ వాటర్ వర్క్స్ ను అధికారులతో కలిసి ఆయన పరిశీలించారు. త్రాగునీరు సరఫరా చేసే మోటార్ పనిచేయకపోవడానికి గుర్తించిన ఎమ్మెల్యే 24 గంటల్లోపు మోటార్ రిపేర్ పూర్తి చేసి గ్రామస్తులకు త్రాగునీటి సరఫరా చేయాలని అధికారులకు చెప్పారు. అనంతరం శెరికల్వపూడి, పరిసర గ్రామాల్లో రోడ్లపై ఆరపెట్టిన ధాన్యపు రాశు లను పరిశీలించిన ఎమ్మెల్యే రాము మీడియాతో మాట్లాడారు. ఆరుగాలం కష్టపడి పంట పండించిన రైతాంగానికి తాను అన్ని విధాలుగా సహాయంగా ఉంటానని భరోసా ఇచ్చారు. రైతు సంక్షేమమే లక్ష్యంగా కూటమి ప్రభుత్వం అనేక చర్యలు తీసుకుంటుందన్నారు. చరిత్రలో ఎన్నడూ లేని విధంగా ధాన్యం విక్రయించిన గంటల వ్యవధిలోని రైతుల ఖాతాలో నగదు జమ అవుతుందని ఎమ్మెల్యే రాము పేర్కొన్నారు. సంక్షేమానికి ప్రభుత్వం ఎంతో కృషి చేస్తుందని... రైతులకు సమస్యలు వచ్చినప్పుడు అలసత్వం లేకుండా ఉద్యోగులు పనిచేయాలని ఎమ్మెల్యే రాము సూచించారు. ఎమ్మెల్యే పర్యటనలో ఎంపీడీఓ ఇమ్రాన్, ఎమ్మార్వో లోకరాజ్, ఏ ఓ అగ్రికల్చర్ లోయ సునీల్,ఆర్. ఐ. హనుమ టిడిపి నాయకులు చేకూరు జగన్మోహన్రావు, కొండలమ్మ గుడి చైర్మన్ ఈడే మోహన్, బ్యాంక్ చైర్మన్ అట్లూరి శ్రీరామచంద్ర ప్రసాద్, టిడిపి నాయకులు చలసాని శ్రీధర్, కొడాలి రామరాజు, అట్లూరి స్వరూప్, కాటూరి కిషోర్, అట్లూరి మురళి, దత్తు, కలపల వెంకటేశ్వరరావు, జగ్గయ్య, చంటి, రాజారావు సత్యసాయి , నారాయణ,తదితరులు పాల్గొన్నారు.

## డీలిమిటేషన్ కు రోడ్ మ్యాప్

**తెలంగాణలో 153 కు చేరుకోనున్న అసెంబ్లీ సెగ్మెంట్లు**

**లోక్ సభ స్థానాలు కూడా పెరిగే అవకాశం**

**మహిళలకు 33 శాతం సీట్ల కేటాయింపు కూడా**

**గతంలో 19 లక్షల జనాభాకు ఒక లోక్ సభ సీటు**

**అదే రేషియో కంటిన్యూ చేసే దిశగా కేంద్రం**

**ఈ క్రమంలోనే లోక్ సభ, అసెంబ్లీ సీట్ల సంఖ్య పెంపు**

**పలు రాష్ట్రాల ప్రతిపాదనలు పరిశీలిస్తున్న కేంద్రం**




న్యూఢిల్లీ, నేటి శుభోదయ ::: దేశ వ్యాప్త జనగణన లెక్కల ఆధారంగా నియోజకవర్గాల పునర్విభజనకు కేంద్రం సిద్ధమవుతోంది. 2028లో జరిగే అసెంబ్లీ ఎన్నికల నాటికి ఇప్పుడున్న నియోజకవర్గాల సంఖ్య పెరుగుతుంది. నియోజకవర్గాల స్వభావం కూడా పూర్తిగా మారిపోయే అవకాశం ఉంది. గతంలో పార్లమెంటరీ నియోజకవర్గం పరిధిలో ఏడు అసెంబ్లీ సెగ్మెంట్లు ఉండేవి. జిల్లాల పునర్విభజన తర్వాత ఒక్కో పార్లమెంటు నియోజకవర్గం నాలుగైదు జిల్లాలకు కూడా విస్తరించింది అదే విధంగా అసెంబ్లీ నియోజకర్గాలు కూడా రెండు మూడు జిల్లాలకు విస్తరించాయి. జనాభా ఆధారంగా వాటిని ఎలా సెట్ చేయాలనే అంశంపై కేంద్ర ప్రభుత్వం రోడ్ మ్యాప్ రూపకల్పనను ప్రారంభించింది. జాతీయ స్థాయిలో రోడ్ మ్యాప్ ను సిద్ధం చేస్తోంది. దేశంలోని వివిధ ప్రాంతాల నుంచి వచ్చిన ప్రతిపాదనలను పరిశీలిస్తోంది. ప్రస్తుతం తెలంగాణలో 119 అసెంబ్లీ, 17 లోక్ సభ నియోజకవర్గాలున్నాయి. పెరిగిన జనాభా ఆధారంగా రాష్ట్రంలో 153 సెగ్మెంట్లు అవుతాయి. ఎంత మంది జనాభా, ఎన్ని ఓట్లు అనేది పరిగణనలోకి తీసుకొని నియోజకవర్గాల పునర్విభజన ఉంటుంది. కేంద్ర దేశ వ్యాప్తంగా అమలు చేసే పద్ధతినే ఇక్కడా అమలు చేసే అవకాశం ఉంది. ఆంధ్రప్రదేశ్ పునర్విభజన చట్టం-2014 ప్రకారం.. 34 సీట్లను పెంచి 153 సెగ్మెంట్లు చేయాలని పేర్కొన్నారు. అయితే ప్రభుత్వం సిద్ధం చేసే రోడ్ మ్యాప్ లో అంతకన్నా ఎక్కువ స్థానాలు వచ్చినా చేసే అవకాశం ఉంది. అయితే తగ్గించే చాన్స్ లేదని సమాచారం. దీని ప్రకారం 34 కొత్త అసెంబ్లీ సెగ్మెంట్లు రావడం పక్కాగానే కనిపిస్తోంది. 2027 జనాభా లెక్కల ప్రకారం దేశ వ్యాప్తంగా నియోజకవర్గాల పునర్విభజన జరగనుంది. అయితే ఇక్కడ ఇంకో నిబంధన ఉంది. ఎన్ని లోక్ సభ స్థానాలు ఉన్నా, అన్నింటిలో అసెంబ్లీ నియోజకవర్గాల సంఖ్య సమానంగా ఉండాలి. అంటే ఒక్కో లోక్ సభకు 7 నుంచి 9 అసెంబ్లీ స్థానాలు ఉండొచ్చు. దేశవ్యాప్తంగా డీ లిమిటేషన్ తర్వాత రాష్ట్రంలో పార్లమెంట్ స్థానాల సంఖ్య 23కు పెరిగితే ఏడు చొప్పున వేసుకుంటే ఆ సంఖ్య 161కి చేరుకుంటుంది. అదే 25కు పెరిగితే అసెంబ్లీ సెగ్మెంట్ల సంఖ్య 175కు పెంచాల్సి ఉంటుంది. ఒక్కో లోక్ సభ నియోజకవర్గంలో 8 నుంచి 9 అసెంబ్లీ స్థానాలను ఉంచాలని నిర్ణయిస్తే ఆ సంఖ్య మరింత పెరిగే అవకాశముంటుంది. దీంతో రాష్ట్ర పునర్విభజన చట్టంలో పేర్కొన్న 153 అసెంబ్లీ స్థానాల సంఖ్యను మార్చాల్సి ఉంటుంది. అందుకు అనుగుణంగా పునర్విజన చట్టంలో మార్పు చేయాల్సి ఉంటుంది.

### మహిళలకు 33 శాతం రిజర్వేషన్లు

వచ్చే అసెంబ్లీ, పార్లమెంటు ఎన్నికల నాటికి మహిళలకు 33 శాతం సీట్లు కేటాయించాల్సి ఉంటుంది. ఈ క్రమంలో రాష్ట్రంలో 153 అసెంబ్లీ స్థానాలు ఏర్పాటయితే మహిళలకు 51 స్థానాలను రిజర్వ్ చేయాల్సి ఉంటుంది. అందులోనూ ఎస్సీ, ఎస్టీ రిజర్వేషన్లు కూడా అమలవుతాయి. గతంలో 2001 జనాభా లెక్కల ప్రకారం డీలిమిటేషన్ జరిగింది. అప్పుడు భారత జనాభా 102.87 కోట్లు. అనధికారిక అంచనాల ప్రకారం దేశ జనాభా146 కోట్లుగా ఉంది. 2001 జనాభా లెక్కల ప్రకారం చూస్తే సుమారు 19 లక్షల జనాభాకు ఒక లోక్ సభ స్థానం ఉంది. ఇప్పుడు ఎంత మంది జనాభాకు ఒక లోక్ సభ సీటు ఉండబోతోందనేది ఈ రోడ్ మ్యాప్ లో డిసైడ్ చేయనున్నారు. గతంలో ఏడు అసెంబ్లీ నియోజకవర్గాలకు ఒక పార్లమెంటు స్థానం ఉంది. దానికి పెంచి 8, 9 అసెంబ్లీ స్థానాలకు చేస్తారా..? లేదా లోక్ సభ స్థానానికి జనాభాను తగ్గించి అదే ఏడు అసెంబ్లీ నియోజకవర్గాల పరిమితిని కొనసాగిస్తారా..? అన్నది తేలాల్సి ఉంది.

### దక్షిణాది ఆందోళనను పరిగణనలోకి తీసుకొనే

రాష్ట్రాల్లో అసెంబ్లీల సీట్లు లోక్ సభ సీట్లు ఏ రకంగా ఉండాలనే దానిపై పలు ప్రతిపాదనలను కేంద్ర పరిశీలిస్తోంది. జనాభా నియంత్రణతో తమకు నియోజకవర్గాల పునర్విభజనలో అన్యాయం జరుగుతుందని దక్షిణాది రాష్ట్రాలు ఆందోళన వ్యక్తం చేస్తూ వస్తున్నాయి. దక్షిణాదికి అన్యాయం జరగకుండా ఉండేందుకు ప్రస్తుతం ఉన్న రేషియోనే కొనసాగించే ఆలోచనలో ఉన్నట్టు తెలుస్తోంది. అదే జరిగితే పార్లమెంటు, అసెంబ్లీ సీట్లు పెరుగుతాయి. జనాభా లెక్కల సేకరణ పూర్తయిన తర్వాత దాని ఆధారంగానూ పలు ప్రతిపాదనలు పరిశీలించాలని కేంద్రం భావిస్తోంది. రిజర్వేషన్ ఆధారంగా నియోజకవర్గాల పునర్విభజన చేపట్టేందుకు నేషనల్ డీలిమిటేషన్ కమిషన్ సిద్ధమవుతోంది. 2027 లో జనాభా లెక్కల సేకరణ పూర్తయిన తర్వాత డీలిమిటేషన్ ప్రక్రియ ప్రారంభం కానుంది.

Printed Published and owned by Gongura Srinivas Rao, Printed at M R Publications, # 6-3-1880, Vanasthalipuram, Ranga Reddy (Dist), Telangana 500070. at H.No 8-7-12/671, Sai Colony, Madhuban Colony, Rajendranagar, Ranga Reddy District, Telangana-500077, Editor: Gongura Srinivas Rao RNI Title Code :- RNI TELTEL/2024/89620